olume XVIII

o. 2

21st August, 1958

(Thursday)

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

Official Report

PART II—Proceedings other than Questions and Answers

CONTENTS.

		PAGES
Half an Hour Debate re		
Pataskar Report	— Not admitted ..	69
Messages from the Council re		
— Osmania University Revised Charter. (Andhra Pradesh Amendment) Bill, 1958 ..	..	70
— Madras Survey and Boundaries (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 ..	..	
Madras Revenue Summonses (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958		
The Andhra Pradesh Court Fees and Suits Valuation (Andhra Pradesh Second Amendment) Bill, 1958		
— The Andhra Pradesh Extension of Laws Bill, 1958	..	
— The Andhra Pradesh Extension and Amendment of Laws Bill, 1958	...	
Adjournment Motion re		
Hunger Strike by Sri M. Venkataswamy, Vice President of the Tirupathi Tirumalai Devasthanam Transport Workers' Union	—Not admitted ..	71
Half-hour discussion Re. Collection of Sales tax on Jaggery	..	
Point of information re Retrenchment of labourers by Messrs. Deccan Engineering Company	..	72
GOVERNMENT BILLS.		
The Andhra Pradesh Ceiling on Agricultural Holdings Bill, 1958	—referred to Joint Select Committee ..	73-135

TE : * at the commencement of the speech denotes confirmation not received in time from the member.

Printed By [illegible] Press, Hyderabad.
For the Director, Government Press, Hyderabad. (A. P.)

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

(Part II - Proceedings other than Questions and Answers)

OFFICIAL REPORT

Eighth Day of the Seventh Session of the Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 21st August, 1958.

The House met at Half past Eight of the Clock

(Mr Speaker in the Chair)

QUESTIONS AND ANSWERS

(See Part I)

Half-an-Hour Debate Re Pataskar Report

శ్రీ ఎస్ పి చంగల్రాయనాయుడు (వేపంజేరి) పటాస్కార్ నివేదిక గురించి అరగంట చర్చించటానికి అవకాశం కలుగజేయాలని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ • మీరు వ్రాసివ్వండి. ఆలోచిస్తాను

శ్రీ కె. గోపాలురెడ్డి (తిరుత్తని-జనరల్). అధ్యక్షా, నేను పటాస్కార్ రిపోర్టు గురించి ఒక షార్టు నోటీసు క్వశ్చన్ ఇచ్చాను. దాని విషయం ఏమి అయిందండి ?

మిస్టర్ స్పీకర్ అది నా దగ్గరకు వచ్చింది అది షార్టునోటీసు క్వశ్చన్‌గా నేను ఎడ్మిట్ చేశాను. అది మంత్రిగారికి పంపించాము. రేపో, ఎల్లుండో వస్తుంది.

Messages from the Council

Mr Speaker I have received the following messages from the Honourable Chairman of the Andhra Pradesh Legislative Council —

—Osmania University Revised Charter (Andhra Pradesh Amendment) Bill, 1958.

1 In accordance with Rule 111 of the Andhra Pradesh Legislative Council Rules as adopted under clause (2) of Article 208 of the Constitution of India, I transmit a copy of the Osmania University Revised Charter (Andhra Pradesh Amendment) Bill, 1958 (L A Bill No 24 of 1958) as passed and agreed to by the Council on the 18th August, 1958 without any amendment and signed by me "

—Madras Survey and Boundaries (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958.

2 In accordance with Rule 111 of the Andhra Pradesh Legislative Council Rules as adopted under Clause (2) of Article 208 of the Constitution of India, I transmit a copy of the Madras Survey and Boundaries (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 (L A Bill No 18 of 1958) as passed and agreed to by the Council on the 18th August, 1958 without any amendment and signed by me "

—Madras Revenue Summonses (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958.

"3 In accordance with Rule 111 of the Andhra Pradesh Legislative Council Rules as adopted under Clause (2) of Article 208 of the Constitution of India, I transmit a copy of the Madras Revenue Summonses (Andhra Pradesh Extension and Amendment) Bill 1958 (L A Bill No 17 of 1958) as passed and agreed to by the Council on the 18th August 1958 without any amendment and signed by me "

—The Andhra Court Fees and Suits Valuation (Andhra Pradesh Second Amendment) Bill, 1958

"4 In accordance with Rule 111 of the Andhra Pradesh Legislative Council Rules as adopted under Clause (2) of Article 208

of the Constitution of India, I return the Andhra Court Fees and Suits Valuation (Andhra Pradesh Second Amendment) Bill, 1958 (L A Bill No 23 of 1958) as passed by the Council on the 18th August, 1958 without any recommendation and signed by me "

What is meant by 'recommendation'?

Sri P Sundarayya For all money Bills there cannot be any amendment in the Council, but they can only make a recommendation

Mr Speaker Then, the fifth message

—*The Andhra Pradesh Extension of Laws Bill, 1958*

"5 In accordance with Rule 111 of the Andhra Pradesh Legislative Council Rules as adopted under Clause (2) of Article 208 of the Constitution of India, I transmit a copy of the Andhra Pradesh Extension of Laws Bill, 1958 (L A Bill No 22 of 1958) as passed and agreed to by the Council on the 18th August, 1958 without any amendment and signed by me "

—*The Andhra Pradesh Extension and Amendment of Laws Bill, 1958*

"6 In accordance with Rule 111 of the Andhra Pradesh Legislative Council Rules as adopted under Clause (2) of Article 208 of the Constitution of India, I transmit a copy of the Andhra Pradesh Extension and Amendment of Laws Bill, 1958 (L A Bill No 19 of 1958) as passed and agreed to by the Council on the 18th August, 1958 without any amendment and signed by me "

Adjournment Motion Re: Hunger Strike by Sri M. Venkataswamy, Vice-President of the Tirupathi Tirumalai Devasthanam, Tirupathi

మిస్టర్ స్పీకర్ శ్రీ వి. రామసుబ్బారెడ్డిగారు ఒక Adjournment motionను యిచ్చారు.

" Sri M Venkata Swami, Vice-President of the Tirupathi Devasthanam Transport Workers' Union has started hunger strike on 15th August 1958 "

Hunger strikeను గురించిన Adjournment Motionsను ఇస్తే వాటిని నేను admit చేయనని నేను ఇదివరకే చెప్పాను ఈలాంటి Adjournment Motionsను గురించి ఇదివరకు మూడు, నాలుగు రూలింగ్సు ఇచ్చాను So I have ruled this also as out of order

శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కనిగిరి) అధ్యక్షా .

మిస్టర్ స్పీకర్ దీనినిగురించి మీరు మాట్లాడితే, నేను ఒప్పుకోను. అది అంతా అయిపోయింది. కూర్చోండి.

శ్రీ జి ఎల్లమందారెడ్డి . అధ్యక్షా, నేను ఈ Adjournment Motionను గురించి మాట్లాడడములేదు ఈవిషయములో ముఖ్యమంత్రి statement ఇస్తారని మీరుఅన్నారు కాబట్టి ఆస్టేటు మెంటు ఏమిటో తెలియజేయడము మంచిది

మిస్టర్ స్పీకర్ . మీరు Hunger Strikeను గురించి Adjournment Motion ఇచ్చారు. దానిని నేను త్రోసివేశాను. ఇకదానిపైన statement ఇవ్వమనిముఖ్యమంత్రిగారినికూడ పిలవదలుచుకోలేదు, పిలవను.

Half-hour discussion re Collection of Sales-tax on Jaggery.

శ్రీ ఎ. ఎరుకునాయుడు (సాలూరు—జనరల్) చెరుకు బెల్లంపై అమ్మకం పన్ను విధించేవిషయమై చర్చించడానికి నోటీసుఇచ్చాను. దానినిగురించి తెలియజేయగోరుతాను.

మిస్టర్ స్పీకర్ దానిని disallow చేస్తున్నాను

Point of information re. Retrenchment of labourers by Messrs. Deccan Engineering Co.

శ్రీ యం. నాగిరెడ్డి (మాచెర్ల). On a point of information, Sir నాగార్జున సాగర్ ప్రాజెక్టు విషయములో Deccan Engineering Company వారుఒకలక్ష రూపాయలకుపైగా over-draw చేశారు. అదిగాక సుమారు రెండుమూడు

వందలమందిని retrench చేశారు ఇంకను నాలుగుఅయిదు వందలమందిని retrench చేయబోతున్నారు ఈరెంటి విషయములలోను ప్రభుత్వంయొక్క attentionను drawచేస్తూ notice of adjournment motion ఇచ్చాను. అదిరేపయినా వస్తుందా?

మిస్టర్ స్పీకర్ అది రేపో మొల్లుండో వస్తుంది ఇంకామనను ఇక్కడ రెండుగోజులు ఉంటున్నాము కదా?

GOVERNMENT BILLS

The Andhra Pradesh Ceiling on Agricultural Holdings Bill, 1958

శ్రీ వి కోదండ రామిరెడ్డి (సర్వేపల్లి) – అధ్యక్షా ఈ సీలింగు బిల్లును నేను సమర్థిస్తున్నాను ఈ బిల్లును ప్రవేశపెట్టిన కారణములు మన రెవిన్యూ మంత్రి కళా వెంకటరావుగారు వివరముగ చెప్పారు అందులో increase of production గురించి, తరువాత social justice అనే దానినిగురించిన్ని చెబుతూ, యీ బిల్లును ఆ కారణములచేత ప్రవేశ పెట్టవలసివచ్చిందని చెప్పారు. అంతవరకు మాత్రము నేను వారితో ఏకీభవించటానికి అవకాశము లేదు Increase of prcduction ను గురించి యీ బిల్లులో నమూదు చేయబడిన క్లాజునుబట్టి అధికోత్పత్తికి ఏమాత్రము అవకాశము లేదని మనము వింటూ ఉన్నాము ప్రజలలో ఆందోళన జరుగుతున్నట్లున్నూ, ఈ భూసంస్కరణల బిల్లువల్ల అధికాహారోత్పత్తి జరుగుతుందన్నట్లు కన్పించడంలేదని ప్రజలు అనుకుంటున్నట్లు పత్రికల ద్వారా తెలియజేయబడింది ఆ విషయము మనకుకూడ పూర్తిగా తెలుస్తున్నది అయితే ప్లానింగు కమిషనువారు, ఇంకను ఢిల్లీలో ఉన్న ఇతర నాయకులు భూసంస్కరణల ద్వారా అధికోత్పత్తి జరుగగలదని చెబుతున్నారు కాని వ్యవసాయ రంగములో అనుభవము ఉన్నవారిని ఎవరినైనా విచారించినట్లైతే భూసంస్కరణల ద్వారా యిప్పుడు ఉన్నటువంటి agricultural structure ను చీల్చినట్లైతే, వ్యవసాయ రంగము చిందరవందర అయి అభివృద్ధి నిరోధక మవుతుందని చెప్పగలను కాబట్టి ఈ విషయమును నేను ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను

తరువాత social justice ను గురించి చెప్పారు Social justice అంటే అర్థమేమిటి? దీనికి సరియైన అర్థము "అందరికి సమానత్వము చూపించాలి" అని, కాంగ్రెసు సామ్యవాద సిద్ధాంతముతో మన హిందూదేశమును స్థాపించుకోవాలని మనము అందరము ఒప్పుకున్నటువంటి విషయమే. ఈ సిద్ధాంతము ఒక్క వ్యవసాయ

రంగముననే వుంటుందా? లేక ఇతర రంగములకు కూడ వుంటుందా అని నేను ప్రశ్నిస్తున్నాను. దానికి జవాబు మన వెంకటరావు గారు చెప్పవచ్చు. ఏమని అంటే వ్యవసాయ రంగమునకు కాకుండా ఇతర రంగములకు కూడ వర్తింపచేటట్టుగా బిల్లును తీసుకొని రావాలంటే దానికి యీ ప్రభుత్వానికి అధికారము లేదు. అది కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే వుంటుందని వారు చెప్పవచ్చు. ఈ విషయములో ఇటీవల మన ముఖ్య మంత్రిగారు కూడ కౌన్సిలులో మాట్లాడుతూ అది అన్ని రంగములలో కూడ వర్తింపచేటట్లు బిల్లును తీసుకొని రావడము అవసరమే నని అన్నారు. అయితే ఆ విధముగా బిల్లు అవసరమైనప్పుడు ఒక్క వ్యవసాయ రంగమునకు సంబంధించి యీ ప్రభుత్వం ప్రజలను ఆందోళన పరిచేటటువంటి బిల్లును ఎందువల్ల తీసుకొని వచ్చిందని నేను ప్రశ్నిస్తున్నాను. మన భారత దేశములో ఎన్నో రాష్ట్రాలు వున్నవి. అందులో ఏ రాష్ట్రములోనూ ఇలాంటి బిల్లును తీసుకొని రానప్పుడు యీ ఒక్క రాష్ట్రములో ఎందువల్ల తెస్తున్నారు? జమ్ము - కాశ్మీర్‌లో యిలాంటి బిల్లును పెట్టారని అంటున్నారు. అలాగైతే అక్కడ ఎంత భూమి వున్నదో మొన్నటి దినమున తెలియజేశారు. మనకు సన్నిహితముగా మద్రాసు, బొంబాయి, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు వున్నవి. ఈ రాష్ట్రములలో ఎక్కడను present land holdings మీద సీలింగు పెట్టుతూ బిల్లులు రాలేదు. Future holdings మీదనే తెచ్చారు. మనకు కూడ అలాంటి బిల్లునే future holdings మీద తీసుకొని రాకుండా present holdings మీద ఎందువల్ల తెచ్చారు? భూసంస్కరణలను గురించిన బిల్లు అవసరమే నని అందరము ఒప్పుకుంటున్నాము. కాని, అది future holdings కు వర్తించేటట్లుగా బిల్లు తేవలసి వుంటుంది. అలాంటిది ఎందువల్ల తీసుకొని రాకూడదు? ప్రజలలో ఆందోళన కూడ వుండదు కదా? పూర్వపు హైదరాబాదు ప్రభుత్వం భూసంస్కరణల బిల్లు ఒక విధముగ యేర్పాటు చేసెంగి తెలంగాణా యున్నది, ఆంధ్ర ప్రాంతము యిప్పుడు కలిపివేసినప్పుడు తెలంగాణాలో ఆ గివరకే బిల్లు వున్నది, గనుక ఆ బిల్లునే సమన్వయపరచి ఆంధ్ర ప్రాంతానికి వర్తింప చేయటానికి అవకాశము ప్రభుత్వానికి వున్నది. దానికి నేను ఒప్పుకుంటున్నాను. నిన్నటి దినమున మన వెంకటరావు గారు చెప్పిన దానినిబట్టి తెలంగాణా బిల్లులో వెయ్యి ఎకరాల వరకు నికరము అని యేర్పాటు చేశారు. దానినే మన ఆంధ్ర ప్రాంతానికి కూడ వర్తింప జేస్తూ, రెండు ప్రాంతాలకు ఒకే బిల్లును సమన్వయ పరుస్తూ, అవసరమైన చోట్లలో exemption ఇస్తూ బిల్లును తెచ్చివుంటే అందరు ఒప్పుకునేవారే. సంతోషించే వారుకూడ. ఎవ్వరుకూడ వ్యతిరేకించేవారు కారు. ఈ రోజున ఇలాంటి బిల్లును తెచ్చి ప్రజలలో ఎందువల్ల ఆందోళనను కలుగజేయ్యాలి? ప్రస్తుతము తెలంగాణాలో అమలులో వున్న హైదరాబాదు యాక్టుయొక్క వుద్దేశ్యము ఆంధ్రలో కూడ ఎందువల్ల నెరవేర్చకూడదు? అని నేను ప్రశ్నిస్తున్నాను. మంత్రిగారు చెప్పినే

ప్రకారము అయితే ఈ బిల్లుద్వారా ఒక లక్ష ఎకరాల వరకు మిగులుతుందని అంటున్నారు భూసంస్కరణల ద్వారా భూమిని సేకరించి పేద ప్రజలకు పంచుతామని ప్రభుత్వం చెప్పింది అలాగైతే మంత్రిగారు చెబుతున్న ఈ లక్ష ఎకరాలు ఎంతమందికని, ఎవరెవరికి అని పంచుతారు? కాబట్టి ఇలాంటి అసంతృప్తిని కలిగించే బిల్లును ప్రారంభములోనే సరైన విధానములో సవరించవలసిన అవసరము వున్నది కాబట్టి ఈ బిల్లువల్ల లాభములేదు కనుక, దీనిని ప్రస్తుతము ఆపివేసి, వేరే సమగ్రమైన బిల్లును అన్ని రంగములకు వర్తించేటట్లుగా తేవటానికి ఎప్పుడు వీలు అవుతుందో, అప్పుడే పెట్టండి ఒక్క వ్యవసాయరంగము కొరకే ఈ బిల్లును తేవలసిన అవసరము యేమివచ్చింది? లేదా ఈ బిల్లును ప్రవేశపెట్ట దలచుకుంటే, దీనిలో present holdings మీద సీలింగు మార్చివేసి future holdings కు వర్తించే టట్లుగా మార్చి ప్రవేశపెట్టండి ఎట్లాగు మనము ఈ బిల్లును ఆమోదించక తప్పదు కాని దీనిలో present holdings అనే వాటికి బదులు future holdings అని మార్చండి అప్పుడు ప్రజలలో చెలరేగిన ఆందోళన కూడ తగ్గిపోతుంది రైతు ఇప్పుడు చెస్తున్న వ్యవసాయాభివృద్ధికికూడ కొంతవరకు తోడ్పడగలదు గనుక, మంత్రిగారు ఈ విషయమును గురించి ఆలోచిస్తారని ఆశిస్తున్నామ

తరువాత సీలింగును నిర్ణయించడములో గత పది సంవత్సరముల average ధరలున్నూ గత మూడు సంవత్సరముల average ఫలితమున్నూ లెక్కకట్టి నిర్ణయించేటట్లుగా బిల్లులో ఒక క్లాజును పెట్టారు ఏ విధానము అవలంబించ దలచుకున్నను, ప్రభుత్వానికి ఒక పద్ధతి అనేది అవసరము 30 సంవత్సరాల కొకపర్యాయము ప్రభుత్వం re-settlement జరుపుతున్నది ఈవిధముగ చేయడములో ప్రభుత్వం యొక్క వుద్దేశ్యమేమిటి? భూమి యొక్క సారవంతము తగ్గిందా, హెచ్చిందా అని కనుక్కోటానికి re-settlement జరుపుతారు సారవంతము తగ్గితే, తరము శిస్తు తగ్గిస్తారు హెచ్చితే ఎక్కువ చేస్తారు కాబట్టి యేదో ఒక సిద్ధాంతము అని నిర్ణయించి మార్పు చేస్తారు బిల్లు ప్రకారము పది సంవత్సరాలు అనేది కాకుండా 20 సంవత్సరాలుగా ఆ భూమిలో యే పంటలు పండుతున్నవో వాటియొక్క ధరలు లెక్క తీసుకుంటే, కొంతవరకు రైతాంగానికి వుపయోగ పడుతుందని నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఇంతకు పూర్వము మూడు సంవత్సరముల ఫలసాయమును కూడా ఇదేమాదిరిగా average లెక్క కట్టవలె నని మంత్రిగారు అంటున్నారు కాని గత మూడు సంవత్సరములుగా ధరలు కొంతవరకు హెచ్చు కావడమువల్ల వ్యవసాయదార్లకు ఒకవిధమైన వుత్సాహము కలిగించినది Chemical manures, వగైరాలు వేసి హెచ్చుగా పంట పండిస్తూ వస్తున్నారు ఇప్పుడు వాళ్లు ఆవిధముగ పండిస్తున్నారని శిక్షించటానికే మూడు సంవత్సరముల ఫలసాయము యొక్క average కట్టమని అంటున్నారా? ఈవిధముగ చేయడము ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యమా?

లేక పోతే ఇంకా ఎక్కువ పండించట కాదా ఇందులో ఏది అని ప్రశ్నిస్తున్నాను. ఒక్కొక్క సంవత్సరము, పంట బాగా పండుతుంది ఒక్కొక్క సంవత్సరములో సరిగా పండదు అందువల్లనే ఇవి అన్ని సమన్వయము చెయటానికి కనీసము పది సంవత్సరముల పంటను అయినా లెక్కలోనికి తీసుకోవలసిందిగా కోరుతున్నాను

తరువాత grazing lands విషయము చెప్పారు అసలు grazing lands అంటే. అసలు మంత్రిగారికే తెలియదేమో ననుకుంటున్నాను Grazing lands అంటే, ఇవి ముఖ్యముగా ఒక్క నెల్లూరు జిల్లాలోనే తప్ప మరేయితర జిల్లాలలోను ఒక సెంటుకూడ లేదు

శ్రీ ఎ. వెంకటరావు - గౌరవ సభ్యులు అసలు ఈ బిల్లే అక్కరలేదని చెబుతున్నప్పుడు ఇంక ఈ బిల్లులో మిగిలిన details లోకి వెళ్ళరుగదా అని అనుకొంటున్నాను.

శ్రీ వి కోదండ రామిరెడ్డి - ఈ బిల్లును ఎట్లాగు ఆమోదించవలసి ఉంటుందని నాకు తెలుసు అందువల్ల ఇతర విషయములను గురించికూడ మాట్లాడుతున్నాను ముఖ్యముగా రైతాంగములో ఏర్పడిన ఆందోళన తగ్గించటానికే ఈలాంటి బిల్లును తెచ్చారు గనుక నేను మంత్రిగారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను ఈ బిల్లు రాకముందు, ప్రభుత్వం భూసంస్కరణలు ప్రవేశ పెట్టుతామని అంటున్నారు అవి వస్తే రైతులకు ఏమి యిబ్బంది కలుగుతుందో, ఏమి జరుగుతుందో అని భయపడుతూ ఉన్నాము. కాని ఈ బిల్లువల్ల రైతులకు మరింత స్థిరత్వము ఏర్పడిందని అనుకొంటున్నారు అంటే ప్రతిపక్షమువారు చెప్పినట్లుగా వెంకట్రావు గారు రైతాంగానికి లోబడి ఈలాంటి బిల్లు తెచ్చారని నేను చెప్పడము లేదు రైతాంగానికి వెంకటరావుగారు న్యాయమే కలుగజేస్తారు ఏవిధముగాను అన్యాయము కలుగజేయరు అనే భావం యీ బిల్లువల్ల ఏర్పడింది ప్రతిపక్ష నాయకులు సుందరయ్యగారు ఈ బిల్లునుగురించి విమర్శిస్తూ చాలా విషయములు చెప్పారు.

శ్రీ పి. సుందరయ్య [గన్నవరం] - కోదండ రామిరెడ్డిగారు కాంగ్రెసు పక్షమున ఉన్న బెంచీలలో కూర్చున్నప్పుడు ఆవిధముగ మాట్లాడక మరేవిధముగ మాట్లాడగలరు?

శ్రీ వి కోదండ రామిరెడ్డి - సుందరయ్యగారి మీద నాకు ఎంతటి గౌరవము ఉన్నదో నాకు తెలుసును అది వారికికూడ తెలుసు కాని వారు వ్యవసాయమును గురించి చెప్పిన విషయాలు వ్యవసాయములో అనుభవము వున్నవారు చెబుతారా అని ప్రశ్నిస్తున్నాను

శ్రీ పి. సుందరయ్య — నేను నాలుగు సంవత్సరముల పాటు స్వయముగా వ్యవసాయము చేసిన అనుభవముతో చెప్పాను. నేను వ్యవసాయము నాలుగు సంవత్సరములు చేశాను. కోదండ రామిరెడ్డిగారు సంవత్సరములో ఒక నెల అయినా వ్యవసాయము చెయలేదు.

శ్రీ కె. కోదండ రామిరెడ్డి — సుందరయ్య గారు వ్యవసాయములోని అనుభవముతోనే కాబోలు, వారు ఎక్కడో 250 మణుగులు ధాన్యం పండించానని అంటున్నారు. అయితే అది ఏ జిల్లాలో ఏ తాలూకాలో ఎక్కడండీ?

శ్రీ పి. సుందరయ్య — నెల్లూరు జిల్లా, నెల్లూరు తాలూకా, కోటపల్లి గూడూరు గ్రామములో.

శ్రీ కె. కోదండ రామిరెడ్డి — అలాగైతే ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న 5,400 రూపాయలు నికరాదాయము అక్కరలేదు. 2,400 రూపాయలు చేసినా పరవాలేదు సంతోషమే. కాని, ఒక్క విషయము మాత్రము మంత్రిగారికి చెప్పదలచుకున్నాను. Average ఫలితము లెక్క కట్టేటప్పుడు రైతుల కష్టములుకూడ కొంత వరకు దృష్టిలో పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను. ఇది ప్రతిపక్ష నాయకులుకూడ గమనిస్తారని ఆశిస్తున్నాను.

తరువాత లేబరు విషయములో రైతాంగములో పెద్ద ఆందోళన ఏర్పడింది. గతములో కూలీలకు ఒక్కొక్కరికి రోజుకు ఒక రూపాయి చొప్పున కూలి ఇస్తే, ఈ రోజులలో మూడు రూపాయలు ఇవ్వమని అడుగుతున్నారు. ఒక్క ఎకరములో నారు నాటటానికి గాని, వరికోత కోయడానికి గాని, నూర్పిళ్ళకు గాని ఇదివరకటి కంటే కూలీ రేటు ఈనా రోజులలో అయిదు రెట్లు పెరిగింది. ఈ విషయముకూడ దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుంది.

నెల్లూరు జిల్లాలో పశు సంపద ఎక్కువగా ఉన్నది. నిన్న వెంకట్రావుగారు చెపుతూ machanised cultivation లో వారికి నమ్మకం లేదన్నారు. చాలా సంతోషం. Mechanised cultivation లేనప్పుడు grazing lands అవసరం. పశువులను ఉత్పత్తి చేసుకోవాలి పశువులను పోషించుకోవాలి పశువులకు కావలసిన బీళ్లు ఉంటేనే పశువులను పోషించుకోడానికి వీలవుతుంది. ఆ బీళ్ళనుకూడ ఈ ceiling లో పెట్టి మళ్ళీ దానికి కూడ 3rd అని పెడితే కొదమ పశువులు ఏమి కావాలి? హిందూదేశం సౌభాగ్యవంతం కావాలంటే మనుష్యులతోపాటు పశు సంపద కూడ ఉండాలి. నెల్లూరు జిల్లాకు సంబంధించి దీనిని అమలు జరిపినట్లయితే పశుసంపద అంతా నాశనం అవుతుంది. అందుచేత grazing lands ను ఈ బిల్లు నుంచి exempt చేయవలసిందని వారిని కోరుతున్నాను. (*interruption*) 3rd చేశారు

3rd చాంగు కొందరుంది lawyers దీంలో ఉండే legal aspects గురించి కూడా చెలుపుతున్నారు దాని గురించి మాకు ఎక్కువ అవసరం లేదు కాని, దానిని కూడా ప్రభుత్వ యోచించవలసినదని కోరుతున్నాను

Section 6 లో explanation లో "For the purpose of this Section, orchards include lands on which coconut, mango, citrus, grape vine or the like are raised" అన్నారు. దీనిలో Casuarina ను కూడ include చేస్తే బాగుంటుంది నెల్లూరు జిల్లాలో Casuarina ఎక్కువ వేస్తూ ఉంటారు దానిని కూడా include చేయవలసిందని కోరుతున్నాను అయితే వారు ఒకటి చెప్పవచ్చు "or the like" are raised అన్నారు గదా అని Definite గా Casuarina ను కూడా include చేయవలసిందని నేను కోరుతున్నాను సోదర సభ్యులుమూడు రోజులనుంచి సమగ్రంగా చర్చించారు ప్రతివాళ్ళు ఈ బిల్లును సమర్థించినవారే గాని వ్యవసాయరంగంలోనే ఈ బిల్లు ఎందుకు రావలసివచ్చిందనే ఆందోళన ఉంటున్నది. Central Government లో National Development Council ఒకటి ఉన్నది. ముఖ్యమంత్రులంతా దానిలో members గా ఉంటున్నారు Industries లో కోట్లు సంపాదించేవారు ఉన్నారు వారిందరిని కూడా దృష్టిక తీసుకురావలసిందని మన అసెంబ్లీయొక్క అభిప్రాయంగా National Development Council వారికి తెలియ జేయాలని నేను వారిని ప్రార్థిస్తున్నాను ఈ బిల్లు ప్రవేశపెట్టి ఆందోళనను తగ్గించినందుకు వెంకటరావు గారిని నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

శ్రీ ఎక్.పి వెంకట్రామానాయుడు (వేపంజేరి): అధ్యక్షా, శ్రీ కళా వెంకటరావుగారు ప్రవేశపెట్టిన లాండు సీలింగ్ బిల్లును నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. ఎన్నోరోజులనుంచి లాండ్ సీలింగ్ పెడతాము పెడతాము అని చెపుతూ ఉండేదానికంటె ఎప్పుడో ఒకప్పుడు ఈ లాండ్ సీలింగ్ వచ్చి ఒక స్థిరత్వం ఏర్పడినందుకు చాలసంతోషం. కొందరు మిత్రులు "తెలంగాణాలో రు.3,600 లు ఉండినది; ఇప్పుడు రు. 5,400లు పెట్టడం ఎక్కువే" అని చెపుతున్నారు కాని తెలంగాణాలో తోటలను మినహాయింపు చేసినారు. ఆంధ్రలో తోటలను మినహాయించకుండా ఆ భూమిని కూడ ఈ బిల్లుక్రిందకు తెచ్చినారు. ఆ విషయాన్ని అందరు కూడ మరచిపోతున్నారు. ముఖ్యంగా శ్రీ కళా వెంకటరావుగారు రైతుల విషయంలో చాల శ్రద్ధ వహిస్తున్నారు. జమీందారీలు రద్దుకావాలని మద్రాసు రాష్ట్రంలో వారు రెవిన్యూ మంత్రి అయిన తరువాత చాల శ్రద్ధ తీసుకొని జమీందార్లందరిని కూడ రద్దు చేశారు. వారు మరల ఆంధ్రరాష్ట్రంలో రెవెన్యూ మంత్రి అయిన తరువాత ఈనాందార్లందరిని రద్దు చేశారు. ఇవన్ని కూడ వారు రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని చేస్తూ వచ్చినారు. వారు చేసిన మంచిపనులను కూడ మనం తలచుకుంటూ ఉండాలి. వెంకట

రావుగారిని అనేక విధాలుగా అనుకుంటారు ఆ దినం జమీందారులను రద్దుచేసిననాడు, ఈనాందారులను రద్దుచేసిననాడు రైతులకు రక్షకులైనట్లు, ఈ దినం వారే రైతు భక్షకులైనట్లు చెప్పుకుంటారు ఎప్పుడో ఈ బిల్లు వస్తుందని కొన్ని జిల్లాలలో చాలా మంది బిడ్డలపేరున, భార్యలపేరన వ్రాసుకున్నారు వారికి ఈబిల్లు ఎలాంటి యిబ్బంది పెట్టదు రాబోయే కాలంలో రు 5,400 లు వరమానం వచ్చె భూమి కూడా చిన్న చిన్న ఖండాలుగా అయిపోతూ వస్తుంది ఆలా చిన్న చిన్న ఖండాలుగా అయిపోతూ వస్తే వచ్చేతరంవారు వారి బిడ్డలను చదివించు కొనేందుకు వీలు పడదు వారు మిగతా ఉద్యోగస్తులతో పాటు మంచి స్థితిలో ఉండేదానికి వీలు పడదు. అందువలన రైతులు వారిని ఒకవైపున అభినందించినా మరొకవైపు వారిపైన కష్టంగానే ఉన్నారు ఒక్క రైతులకే ఈ సీలింగు తేవలెనా ? మిగతా అన్ని రంగాలలో ఎందుకు తేకూడదు అని రైతులు ఆందోళన పడుతున్నారు ప్రతిరైతు కష్టపడుతున్నమాట నిజమే అయినా నూటికి 80 మంది ఉన్న రైతుల దగ్గరనే ముందు ఈ సీలింగు ప్రవేశపెడితే, రైతులు మార్గ దర్శకంగా ఉండి మిగతా అన్ని రంగాలలో సీలింగు ప్రవేశపెట్టేందుకు అట్టే యిబ్బంది ఉండదని ఆలోచనతోనే ముందు భూమికి సీలింగ్ ఏర్పాటు చేసి ఉండ వచ్చు. ప్రభుత్వమువారు ఎంత న్యాయంగా ఆలోచించి చేసినా 'ఇది మంచిదికాద'ని చెప్తూఉండడం ప్రతిపక్షంవారికి ఎప్పుడు మామూలే రు 5,400 లు కాదుకదా, రెండు వేలు పెట్టినా కూడా ప్రభుత్వాన్ని సమర్థించి ఉండేవారు కాదు వారికి అది మామూలై పోయింది "పచ్చకామెర్ల వానికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు" ప్రభుత్వం ఏ పని చేసినా అది వారికి మంచిగా కన్పించకపోవచ్చు అది వారి దృష్టి లోపమో ఏమో గాని మనకు ఎంతమాత్రం సంబంధంలేదు రు 5,400 లు గరిష్ఠ పరి మితిగా ఏర్పాటు చేసినారు. కొన్ని కుటుంబాలలో అయిదుమంది కన్న ఎక్కువ ఉండేటప్పుడు ప్రతి ఒక్కరికి కూడా రు 1,200 లుపెట్టి ఉంటే బాగుండేది ఆ విషయంకూడా సెలక్టు కమిటీలో ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

ఇక gross income, net income విషయం ఉన్నది Gross income లో net income సగం ఉంటేచాలు అన్నారు. ఒకవేళ అది డెల్టా ప్రాంతాలలో సరి పోతే సరిపోవచ్చు గాని రాయలసీమ, తెలంగాణా, శ్రీకాకుళం జిల్లా ఇటువంటి ప్రాంతాలలో వ్యవసాయం చేసేవారికి సరిపోదు. అక్కడ ఏదో నీటి తీరువ గవర్న మెంటుకు చెల్లించుకుంటే సరిపోతుంది మిగతా ఎలాంటి ఖర్చులు అధికంగా ఉండవు. ఈ ప్రాంతాలలో పైరు పండించాలంటే మొట్టమొదటనుంచి కూడ బావులలోనుంచి మెషిన్లద్వారా నీరుపైకి తేవలసి ఉంటుంది. ఇంజన్ల వెల, క్రూడాయిల్ వెల జాస్తి

అయినంగ అందువల్ల అధికంగా ఖర్చు అవుతుంది అందువల్ల ఇటువంటి ప్రాంతాలలో నైనా gross income కు net income కు difference ఉంచాలని నేను మనవి చేస్తున్నాను

ఇక వ్యవసాయం గురించి ఖర్చులు ఎంత అధికం అయినాయో అందరికీ తెలుసు ధరలు ఎక్కువ అయినాయి పంటపండించిన తరువాత రైతు అమ్ముకోవాలంటే. ఎక్కడ చూసినా ఆందోళనే "ధర అధికమై పోయింది ధాన్యం కొనుక్కో లేకుండా ఉన్నాము" అని ఆందోళన చేసేవారు ఉన్నారు అట్టివారికి డియర్ నెస్ అలవెన్సులు వచ్చాయి వారిమాత్రం యీ డబ్బు అధికంగా ఇవ్వలేకుండా ఉన్నారు కాని, ఆ దినం 100 రూపాయలు ఖరీదు చేసే ఎడ్లజత యీ నాడు వేయి రూపాయలు అయినది ఇది ఎవరూ ఆలోచించుటలేదు ఆ రోజులలో 2 రూపాయలు ఉండే క్రూడ్ ఆయిల్ యీ దినం 6 రూపాయలవరకూ వచ్చింది ఆ నాడు కొన్ని వందలరూపాయలలో ఆయిల్ ఇంజనులు దొరికేవి కాని యీనాడు వాటి ఖరీదు వేలవరకూ పోచ్చింది ఈ విషయాలను మాత్రం ఎవరూ సరిగా ఆలోచించుటలేదు ఎంతసేపూ ధరలు అధికంగా ఉన్నాయి, తగ్గించాలనే అంటూ ఉంటారు. కాని రైతులు ఎంతో కష్టపడి పని చేస్తున్నారు కదా, వారికి గిట్టుబాటు ఉన్నదా అని ఆలోచించేవారు లేకుండా పోతున్నారు రైతులకంటే ఎక్కువ కష్టపడేవారున్నారు అంటారు వారు రోజుకు 8 గంటలు మాత్రం కష్టపడలారు రైతులు అట్లాకాదు. రాత్రింబగళ్ళు కష్టపడి పని చేయవలసి వుంటుంది. రోజుకు 16 గంటలైనా పని చేస్తేనేకాని వారికి లాభంలేదు ఇట్లా కష్టపడి పని చేస్తే రైతులపైన కొందరు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడతారు. చేనేత నాయకులు 'ధాన్యం ధరలు చాలా అధికంగా ఉన్నాయి. వెంటనే తగ్గించాలి. లేకపోతే అన్యాయం' అంటూ మాట్లాడుతారు. నాకు చాలా ఆశ్చర్యం కలుగుతున్నది. రోజుకు 8 గంటలు పని చేసేవారి తరఫున మాట్లాడేవారు 16 గంటలు కష్టపడి పనిచేసే వారిని గురించి ఇష్టంవచ్చినట్లుగా మాట్లాడవద్దని మనవి చేస్తున్నాను ఈ దినం చేనేత బట్టలను ఎవరు కడుతున్నారు? రైతులే కడుతున్నారు తప్ప ఉద్యోగస్తులుగాని, పట్టణాలలో నివసించేవారు గాని చేనేత బట్టలను కట్టుటలేదు వీరంతా మిల్లుబట్టలను కడుతున్నారు చేనేత బట్టలు కట్టుకునే రైతులపైన హేళనగా మాట్లాడితే, వారు చేనేత బట్టలను కట్టుటమాని, మిల్లుబట్టలనే కట్టుట ప్రారంభిస్తే చేనేత బట్టలు తయారుచేసే వారి పరిస్థితి ఏమౌతుందని ప్రశ్నిస్తున్నాను అన్యాయంగా ఇటువంటి నిందలను రైతుల పైన వేయవద్దని కోరుతున్నాను

కూలివారున్నారు, వారందరికీ భూములు కావాలి అని కూర్మయ్యగారివంటి వారు అంటారు వారికి భూములు వద్దు అని ఎవ్వరూ అనరు వారు భూమిఉన్నవారి కంటె కూడా సక్రమంగా, న్యాయంగా బ్రతుకుతున్నారు ఉదయం 9 గంటలకు పొలంలోకి పోతే, సాయంత్రం 5 గంటలకు ఇంటికి వెడతారు మధ్యాహ్నం 2 గం

టులు విడిది కావాలి 3 రూపాయలు, 4 రూపాయలు కావాలని వారు టరమ్స్ డిక్టేట్ చేస్తారు ధరలు పెరిగేటప్పటికి రైతులకు ఇంత ధర ఎందుకు ఉండాలి అంటారు. రైతుకు భూమి ఎందుకు ఉండాలి అంటారు రైతులు ఉన్నారు కాబట్టే యీ నాడు 3 లేక 4 రూపాయల కూలి తీసుకొంటున్నారు అందరకూ కూడా భూమి పంచి ఇచ్చేస్తే ఇక ఒక్క రూపాయి కూలి ఇచ్చేవారు కూడా ఎవ్వరూ ఉండరు ఇంకా అధ్వాన్నమైన స్థితిలోనికి పోతారని మరువవద్దని మనవిచేస్తూ ఇంతటితో నేను విరమిస్తున్నాను

మిస్టర్ స్పీకర్, కాన్‌స్టిట్యూషనల్ కన్‌వెన్షన్ ఏమంటే—ఒక లీడరు మాట్లాడినప్పుడు తక్కినవారంతా మేము మాట్లాడుతాము అని లేవడం, మాట్లాడ డానికి ప్రయత్నించడం, గందరగోళం చేయడం మంచిదికాదు అట్లాగే ప్రతిపక్ష నాయకులు మాట్లాడినప్పుడు వారి పక్షంవారంతా విడివిడిగా మాట్లాడతామని అడ గడం మంచిదికాదు అవకాశం ఉన్నంతవరకూ మాట్లాడవచ్చును అంతేకాని అం దరూ మాట్లాడాలంటే సాధ్యం అయ్యేపనికాదు ఇప్పుడు చాలామంది మాట్లాడతా మని పేరులు ఇచ్చారు మూడురోజులనుంచీ కనిపెట్టుకొని కూర్చున్నారు అనుకోండి అయినా ఇప్పుడు అట్టే టైములేదు. టైమును మా ఇంటికిగాని, మంత్రిగారి ఇంటికి గాని పంపించలేదు. అన్ని పార్టీల వారికి వీలున్నంతవరకూ అవకాశం యీయబడింది అయా పార్టీల సోదరులకూ, సోదరీమణులకూ కూడా అవకాశం ఇవ్వబడినది ఇంకా మాట్లాడాలని చాలామందికి కుతూహలంగా ఉన్నది అందులో ఏమీ సందేహం లేదు కాని టైముమాత్రం చాలా తక్కువ ఉన్నది ఈనాటి బిల్లుకు సంబంధించినవారు శ్రీ కళా వెంకటరావుగారు. అందుచేత నేను వారికి ఎక్కువ అవకాశం ఇస్తున్నాను వారు అందరి తరఫున మాట్లాడుతున్నారు. ఇంచుమించు 214 మంది తరఫున వారు మాట్లాడుతున్నారన్నమాట సుందరయ్యగారు మాట్లాడితే కమ్యూనిస్టులు, సోష లిస్టులు, ఇండిపెండెంటులు—యీ మూడు పక్షాల తరఫునా మాట్లాడతారన్నమాట వారు ఇంతమంది తరఫున మాట్లాడుతున్నారు కనుక గంటన్నర టైము ఇచ్చాము తరువాత అవకాశం ఉంటే ఇండివిడ్యుయల్స్ మాట్లాడతారు, లేకపోతే లేదు ఈ విషయాన్ని మీరందరూ గ్రహించకపోతే మనం మంచి కన్‌వెన్షను అలవాటు చేసుకోలేము శ్రీ కళా వెంకటరావుగారు 1 గంట 15 నిమిషాలసేపు మాట్లాడతారు.

(శ్రీ రాజా వి వి. కృష్ణంరాజ బహద్దూర్ లేచి మాట్లాడబోయిరి.)

మిస్టర్ స్పీకర్: నేను నాకాళ్లమీదున్నాను మీరు మాట్లాడకూడదు. మంత్రి గారు 1 గంట 15 నిమిషాలు మాట్లాడతారు. దానికి మీరంతా ఒప్పుకోవాలి. అట్లాకాదు మాతోపాటు 15 నిమిషాలు మాత్రమే మాట్లాడమనండి అనడానికి వీలులేదు. అది తప్పు. ప్రతిపక్షం వారు 20 నిమిషాలు కావాలంటున్నారు. కాబట్టి నేను ఇండివిడ్యు

యటల్లను యీ సదర్భంలో ప్రోసీడ్ చేయక తప్పడం లేదు "మూడు రోజులనుంచి అడుగుతున్నాము కాగితాలు పంపించాము" అంటు వానిక ఇప్పుడు నేనేమీ చేయలేను టైము కొద్దిగానే ఉన్నది అటూ, ఇటూ కొంత మందిని పిలుస్తాను దానితో విరమింపబాలని కోరుతున్నాను. అంతకంటే నేనేమీ చేయలేను

శ్రీ రాజా పి వి. కృష్ణంరాజ బహాదూర్ (బి.సి.) అధ్యక్షా, కాంగ్రెసుపార్టీ తరఫున కళా వెంకటరావుగారు మాట్లాడతారని మీరు చెబుతున్నారు. భూములు, కమలేట్లు పోయి మునిగిపోయి మేము బాధపడుతున్నాము అటువంటప్పుడు మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి కాని, మిగిలినవారికి అవకాశం ఇవ్వడం ఏమి న్యాయం? న్యాయంగా మాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చి, మా కష్టసుఖాలు వినవలసిన అవసరం ఉన్నది కదా

మిస్టర్ స్పీకర్ : శ్రీ కళా వెంకటరావుగారి బిల్లుకు, వ్యతిరేకంగా ఉన్నవారెవరో చేతులు ఎత్తితే వారిని మాట్లాడనిస్తాను

(శ్రీ రాజా పి వి కృష్ణంరాజ బహదూర్ చేయిపైకి ఎత్తెను)

మీరు ఒక్కరే చేయి ఎత్తినారు మాట్లాడనిస్తాను (నవ్వులు) కాని నేను ఒక విషయం గుర్తు చేయవలసియున్నది 'నేను మంత్రిగారికి వ్యతిరేకంగా మాట్లాడతాను' అని మీరు సిద్ధం అవుతున్నారు. కాంగ్రెసుపార్టీ మీ మీద డిసిప్లినరీ ఏక్షన్ తీసుకుంటే నేను బాధ్యుడను కాను

మీరు పార్టీలో ఉన్నప్పుడు వ్యతిరేకంగా మాట్లాడుకోవచ్చును కదా. శ్రీ రాజ గోపాలాచారిగారి టైములో నేను చీఫ్ విప్‌గా ఉండేవాడను. మీ అందరికంటే ఎక్కువ అనుభవము గలవాడను I want you to note one thing Let the Congress party take note of this indiscipline

Sri Pragada Kotaiah : On a point of order, Sir. ...

Mr Speaker : I know you have no point of order నేను యీ పాయింట్ ఆఫ్ ఆర్డరును ఎలౌ చేయడం లేదు కావాలంటే తరువాత కంప్లయింట్ చేసుకోండి

నేను చీఫ్ విప్‌గా ఉన్నప్పుడు జరిగిన ఒక విషయమై శ్రీ కోటిరెడ్డిగారే ఉదాహరణ. అట్లా మాట్లాడవద్దు అని నేను వెంటపడ్డాను. నన్ను చీఫ్ విప్‌గారు మాట్లాడనివ్వలేదని వారు అన్నారు. ఏది ఏమైనా, మీరు పార్టీలో పోట్లాడుకోండి, గట్టిగా చెప్పాలండి రు. 5,400 నుంచి రు 7,800 చేసుకోండి, లేకపోతే రు. 2,400 మాత్రమే ఉంచాలని కొందరిదగ్గర సాధించుకోవచ్చును. మధ్యన నా మూల్లె ఏమిపోయింది? ఈ

విషయాన్ని గ్రహించకుండా, మీరంతా ఉపన్యాసములు చెద్దామని ప్రయత్నిస్తే ఇది సాధ్యంకాని విషయం ఇది జనరల్‌గా మీరంతా అర్థం చేసుకోవలసిన విషయం

శ్రీ పి శ్రీరాములు (మగ్గిరాల) On a point of clarification, Sir, మా ఆరదరి తరఫున రెవిన్యూమంత్రిగారు మాట్లాడతారని చెబుతున్నారు అట్లా మాట్లాడేముందు మా భావాలు కూడా వారు తెలుసుకోవలసిన అవసరం, ధర్మం ఉన్నది కదా.

మిస్టర్ స్పీకర్ అదంతా మీ పార్టీలో మీ పార్టీలో మీరంతా గట్టిగా చర్చించుకొని, మీ భావాన్ని మంత్రిగారికి తెలియచెప్పవచ్చును మంత్రిగారి భావాలను మీరు మెజారిటీతో కొట్టేస్తే వారు రిజైన్ చేస్తారు కూడాను మీరు పార్టీలో చెప్పకోకుండా ఇక్కడకు వచ్చి చెప్పకుంటామంటే ఇది ఇంగ్లీషు కన్వెన్షన్ కాదు. ఇది రష్యన్ కన్వెన్షనో, లేకపోతే అమెరికన్ కన్వెన్షనో నాకు అర్థం కావడం లేదు జనరల్‌గా, ఎక్కడైనా లీడర్సు మాట్లాడుతారు మిగిలినవారికి అవకాశం వచ్చేందుకు చీఫ్ విప్ అరేంజి చేస్తారు

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు (నరసాపురం - జనరల్): అధ్యక్షా, మరి అసెంబ్లీలో మాకు పని ఏమి ఉన్నది?

మిస్టర్ స్పీకర్ : ఓటు ఇవ్వడానికి, మీరు లేకపోతే సుందరయ్యగారూ - రత్నసభాపతిగారూ నెగ్గుతారు (నవ్వులు)

శ్రీ రాజా సాగిసూర్యనారాయణ రాజు : ఓటు ఇవ్వవలసివచ్చినప్పుడు మీరు పిలిస్తే వచ్చి ఓటు చేస్తాము, అందాకా పైకిపోయి ఆడుకుంటాము.

మిస్టర్ స్పీకర్ అది మీ ఇష్టం మీరు వెళ్ళి లాబీలలో కూర్చుంటామంటే నేను ఏమిచేస్తాను? కోరమ్ ఉన్నన్నాళ్ళు మీటింగు సాగిపోతుంది. మీరు ఇక్కడ ఉండకుండా పోతామంటే మధ్యన నా మూల్లె ఏమిపోయింది?

శ్రీ ఇ అయ్యపురెడ్డి (నందికొట్కూరు - జనరల్) : ప్రతి మెంబరుకు 2, 3 నిమిషాల టైము అయినా ఇస్తే బ్రీఫ్‌గా కొన్ని పాయింట్స్ చెప్పి ముగిస్తారు.

మిస్టర్ స్పీకర్ : లేదు.

శ్రీ . . . రెడ్డి (నందికొట్కూరు) . అధ్యక్షా, ప్రతిపక్షం తరఫున శ్రీ సుందరయ్యగారు మాట్లాడతారని మీరు చెప్పినారు. అయితే, మా పార్టీ తరఫున వారు మాట్లాడడానికి అవకాశం లేక నేను సోషలిస్టు పార్టీకి చెందినవాడను.

మిస్టర్ స్పీకర్ . ప్రతిపక్ష పార్టీలకు పార్టీవారీగా పంచి టైము ఇస్తాను. వ్యక్తులకు టైము వస్తుందో, రాదో చెప్పలేను వస్తేవస్తుంది, లేకపోతే లేదు ఒక్కొక్కరు ఒక్కొక్క పార్టీగా ఉన్నారు కొంతమంది, వారికి అందరికీ అవకాశం ఇవ్వాలంటే సాధ్యంకాదు దానికి నేనేమి చేయను ?

శ్రీ జి సూర్యనారాయణ (గజపతినగరం – రిజర్వ్డ్) మేము 4 రోజులనుంచి కాచుకొని కూర్చున్నా టైము ఇవ్వకపోవడమనేది న్యాయం కాదు.

శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం – జనరల్) , మాట్లాడేవారికి ఇంకా గంటన్నర టైము ఉన్నది. ఇప్పుడు మాట్లాడే వీరందరినీ మాట్లాడనివ్వకపోతే కనీసం ముగ్గురైనా మాట్లాడడానికి అవకాశం వస్తుంది

శ్రీ పి హెచ్ రాజేశ్వరరావు [చొప్పదండి],– అధ్యక్షా భూసంస్కరణలు గురించి రెండు, మూడు రోజులుగా యీ సభలో చర్చ జరుగుచున్నది శ్రీ సుందరయ్యగారు యీ సంస్కరణలకు సంబంధించిన ముఖ్య విషయములను అంకెలతో సహా వివరించిచెప్పియే యున్నారు కాబట్టి నేను వివరములు చెప్పదలచుకోలేదు. ముఖ్యమయిన Points రెండు మూడు చెప్పి నా ఉపన్యాసమును ముగిస్తాను పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, తదితర కాంగ్రెసు నాయకులు, యితర రాజకీయ పక్షములు అన్నియు దేశము స్వతంత్రము పొందిన తరువాత పేద ప్రజానీకానికి మధ్యతరగతి ప్రజలకు జీవనోపాధి కల్పించి, స్వాతంత్ర్యము వారి యొక్క దైనందిన జీవితములో ఒక భాగముగా చేయాలనే ఉద్దేశ్యముతో ఆర్థిక రంగములో అభివృద్ధిని సాధించుటకు యీ భూ సంస్కరణలు అధిక ప్రాముఖ్యత వహించుచున్నవని, సూత్రప్రాయముగా అంగీకరించడము జరిగెను దేశములో పారిశ్రామిక రంగము తదితర రంగములన్నింటిలో భూ సంస్కరణలు ముఖ్యమైనవి కాబట్టి యీ సంస్కరణలు యే ఒక్క పార్టీకి చెందిన ఆశయము కాదని, యీ సమస్యను అన్ని పార్టీలవారు ఒకే దృష్టితో చూడవలసి వుంటుందని నేను మనవి చేస్తున్నాను మొత్తము భారతదేశములో నూటికి 70 మంది గల వ్యవసాయ కూలీలున్నూ, రైతాంగము పేద ప్రజానీకము యొక్క ఆర్థికాభివృద్ధికి భూ సంస్కరణలు అమిత దోహదము చేయగలవని చెప్పటంలో అతిశయోక్తి లేదు. ఇటువంటి జాతీయసమస్యను జాతి శ్రేయస్సుకొరకు వినియోగించకుండా, భూస్వాములు స్వార్థపరత్వముతో, సంకుచిత దృష్టిలో నిరర్థకము చేయాలని విశ్వప్రయ

త్నములు చేయుచున్నారు వీరు గ్రామాలలో ఉండే అసంఖ్యాక పేద ప్రజానీకాన్ని యే విధముగా కొల్లగొట్టుచున్నారో మనము యీనాడు చూస్తూనే వున్నాము ఎక్కడ సమయము దొరికితే అక్కడ, ఎప్పుడు అవకాశము లభించితే అప్పుడు యీ భూస్వాములు యీ సంస్కరణలను ఆచరణలోనికి రాకుండా చేయాలని ప్రయత్నములు చేయుచున్నారు అందుచేత ఇటువంటి జాతీయప్రాముఖ్యతగల సమస్యను విఫలము చేయడానికి ప్రయత్నిస్తున్న భూస్వాముల సంకుచిత భావాలకు తగిన విధముగా బుద్ధి చెప్పడానికి పూనుకోవలసిన అగత్యము యేర్పడినదని పూర్తిగా భావిస్తున్నాము అంతే కాదు నేడు దేశములో అన్నిరంగములలో అభివృద్ధిని సాధించుట కొరకు యీ భూ సంస్కరణలతో పాటు అనేకమైన యితర సంస్కరణలు రాబోతున్నవి రైతాంగము యొక్క అభివృద్ధికొరకు ప్రయత్నములు జరుగుతున్నవి వారిపై క్రొత్తగా పన్నులు కూడ యిందునిమిత్తము వేయడము జరుగుతున్నది Development works యేమైనా జరుగవలెనంటే రైతులు ముందుకువచ్చి ధనరూపములోను, శ్రమదాన రూపములోను contribute చేయాలని మంత్రులు తమ పర్యటనలలో పదే పదే చెప్పుతున్నారు. అప్పుడే యీ నిర్మాణ కార్యక్రమాలు విజయవంతమవుతవనే వారి ఉపన్యాసాలలో వింటున్నాము అటువంటి పరిస్థితులలో గ్రామాలలో నివసించే అశేష ప్రజానీకము ముందుకు వచ్చి యీ నిర్మాణ కార్యక్రమాలలో ఉత్సాహముతో పాల్గొనవలెనంటే వారియొక్క ముఖ్యమైన సమస్యలు పరిష్కారము కావలసి వుంటుందని నేను మనవి చేస్తున్నాను ఆ సమస్యలు యేమంటే వందలు వేలాది సంవత్సరములు అట్టడుగున పడి ఉండునట్లుగా యే సంకెళ్ళు వారిని తలఎత్తుకోకుండా చేసినవో ఆ సంకెళ్లను త్రుంచి, వారిని ఆ దాస్యమునుండి విముక్తి చేయవలసిన అవసరమున్నది దీనికి భూ సంస్కరణలు నాంది ఈ ముఖ్య సమస్యను పరిష్కరించేసిననాడే రైతాంగము, ప్రజానీకము దేశ నిర్మాణకార్యక్రమాలలో పాల్గొనగలరు Planning Commission వారు అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రచురించిన ప్రశ్నావళిని నేను చదివియున్నాను రైతులు తదితర ప్రజానీకము ఉత్సాహముతో యీ community development కార్యక్రమాలలో పాల్గొనక పోవుటవలన యీ కార్యక్రమాలు వెనుకబడిపోయి అభివృద్ధి నిరోధకముగా వుంటున్నవని మంత్రులు తదితర ప్రముఖరాజకీయ నాయకులు వేదికలపైనుండి చెప్పగా మనము వింటున్నాము అందుచే ప్రజలలో యీ చైతన్యము రావలెనంటే యీ భూ సంస్కరణలను వారికి అనుకూలముగా వుండేటట్లు పరిష్కరించిననాడే వస్తుంది. ఎంతవరకు వారి సహకారము రాదో అంతవరకు యీనిర్మాణకార్యక్రమాలన్ని స్థంభించిపోయి ఆచరణలో నిరుపయోగమైపో గలవని చెప్పుతున్నాను. కాబట్టి భూ సంస్కరణలు దేశముయొక్క పునర్నిర్మాణానికి పునాది కాబట్టి యీ సంస్కరణలు పరిష్కారము కావాలి అప్పుడే రైతులు సుభిక్షముగా వుండడానికి అవకాశముచిక్కి వారిలో నూతనోత్సాహము కలిగి దేశాన్ని మరింత ముందుకు తీసుకొనిపోవడానికి అవ

కాశము యేర్పడగలదు అయితే యీ సంస్కరణల సందర్భములో భూస్వాములు కొన్నికొన్ని వివాదాలు తీసుకువస్తున్నారు అవి మనకు క్రొత్తకాదు దురదృష్టవశాత్తు మంత్రులు యీ వివాదానికి గురి అయి వారికి లొంగిపోతున్నారు ఎంత భూమి ఉన్నా సరే రైతుల క్రిందనే పరిగణించమంటున్నారు ప్రతిభూస్వామి నేడు ఉముసగేయున్న వందలాదిఎకరముల ఆస్తిని కాపాడుకొనడానికి భూమిని అనేక విధములుగా పంపిణీ చేసి, మిగతా భూమిని యితరరంగాలలో commodity రూపముగా invest చేసి యీసంస్కరణల పరిధినుంచి తప్పించుకొనడానికి ప్రయత్నిస్తున్నారు ఇటువంటి ఆస్తిని స్వంత ఆస్తిగా పరిగణించుకుంటున్నారు తామందరు రైతులమనే చెప్పుకుంటున్నారు. రైతు అంటే పొలములో కష్టపడి పండించినవాడే రైతుగాని భూమిని ఆస్తిగా పెట్టుకొని పెత్తందారీ చలాయించి ప్రజానీకమును పీడించేవాడు రైతుకాడు అటువంటి భూస్వాములు యీనాడు తాముకూడ రైతులమని చెప్పుకుంటూ పారిశ్రామికరంగములోను, పెట్టుబడిదారులపైకూడ ceiling కావాలనే క్రొత్తవివాదము తెచ్చిపెట్టుతున్నారు. నిజముగా యిదికాదు రైతులు యిచ్చేవివాదము వ్యవసాయములో పెట్టుబడి విధానమును ఆచరణలో పెట్టిన యీభూస్వాములు పట్టణాలలో వేల రూపాయలు గడిస్తున్న పెద్దపెద్ద పెట్టుబడిదారుల మధ్యపోటీయేగాని వేరొకటికాదు గాని రమణారెడ్డిగారు యీ భూదానమును ఒక slogan గా వర్ణించినారు అయితే వారు తీసుకొచ్చిన యీభూసంస్కరణలను ఒకరాజకీయ slogan గా వర్ణించవలసి ఉంటుంది భూస్వాములు తమయొక్క ఆస్తులను కాపాడుకొనడానిక తామే రైతులమని చెప్పుకుంటూ రైతులకుఅన్యాయము జరిగిపోతున్నదని, పంటలు పండించలేకుండాపోతున్నారని చేసేవివాదము స్వార్థరహితమైన వివాదముకాదని తెలుస్తుంది. రైతులమనేవారు నిజమయిన సంస్కరణలు కోరుతున్నారు. మార్పులురావాలని కోరుతున్నారు గ్రామాలలో నివసించే అసంఖ్యాక పేదప్రజానీకమయినటువంటి వ్యవసాయకూలీలు, సన్నరైతులు తమగ్రామాల అభివృద్ధిని, తమఆర్థికాభివృద్ధిని కాంక్షించుచున్నారు కాబట్టి యీసమస్య ఆదృష్టితో పరిశీలించవలసిన అవసరమున్నది. భారతదేశము మొత్తముపైని నిర్దుష్టమైన ప్రాతిపదికపై భూసంస్కరణలురావాలని Planning Commission కొన్నిసూచనలను రాష్ట్రప్రభుత్వములకు చేసినది. Planning Commission ఒకరాజకీయపార్టీకాదని నేను సభవారికి ముఖ్యంగా కాంగ్రెసుపార్టీ ప్రతినిధులకు చెప్పుతున్నాను. వ్యవసాయ సంస్కరణలలో వున్నటువంటి సాధకబాధకాలను బాగుగా ఆలోచించియే, 3,600 రూపాయల నికరఆదాయమును భూమిపై గరిష్టపరిమితిగా నిర్ణయించినదిగాని మంత్రిగారు యిచ్చిన statement లో "Planning Commission వారుచేసినది సూచనమాత్రమేగాని binding కాదని" చెప్పినారు. అందుచేత తమ యిష్టమువచ్చినట్లు చేసుకొనడానికి ఆస్కారము ఉన్నదనికూడ వారుచెప్పినారు అంతమాత్రపు రాజకీయ విజ్ఞత వారికిఉండడము చాలాసంతోషింపదగ్గవిషయము Plann-

ing Commission వారు యిచ్చిన సూచనను త్రోసిరాజని, యీనాడు తమయిష్టము వచ్చినట్లు గరిష్టపరిమితిని పెంచినారు దీనికికారణముగా భూమియొక్క సారమును బట్టి, వాటి వనరులను బట్టి తదితర, కారణములను బట్టి నికరాదాయము నిర్ణయించబడిన దని చెప్పుచున్నారు రెండవ పంచవర్ష ప్రణాళిక భారతదేశములో పారిశ్రామికాభివృద్ధిని సాధించడానికి నిర్దేశింపబడినది గాని ప్రభుత్వ రంగములోను, పబ్లిక్ రంగములోను గుత్తి పెట్టుబడిదారులు, వ్యాపారస్తులు, తమ స్వార్థపూరితమైన లాభార్జననే దృష్టిలో పెట్టుకొని యీ పంచవర్ష ప్రణాళికను నిష్ఫలము చెయాలని అనేక పన్నుగడలు పన్ని అభివృద్ధి నిరోధకులుగా తయారైనారు ఆ విధముగానే వ్యవసాయ రంగములోకూడ నిర్మాణకార్యక్రమములను భగ్నపరచి, ఆ సంస్కరణలు అమలుకు రాకుండా చెస్తున్నారు ఇది మొత్తము జాతి శ్రేయస్సుకే ముప్పుగా తయారైనది అందుచేత రాజకీయ భేదాభిప్రాయములను విడిచి దేశ శ్రేయస్సుకొరకు ఐక్యముగా పోరాడవలసి వున్నది 'కుటుంబము' అన్న పదమును నిర్వచించడములో ఒక కుటుంబములో 5 గురు కంటె ఎక్కువ వుండరాదని నిర్వచించినారు గాని ఆ కుటుంబములో వున్నవారి పేర ఎంతెంత భూమి ఉన్నప్పటికి మితాక్షర ధర్మశాస్త్రము ప్రకారము ఒక్కొక్కరిని వేరు వేరు కుటుంబములుగా పరిగణించి యీ నాడు యీ సీలింగును 5, 400 రూపాయలనుండి 7,200 రూపాయలకు పెంచడము జరిగినది ఈ భూసంస్కరణలును ప్రవేశపెట్టుటకు ప్రభుత్వము నిశ్చయించినదని 3, 4 సంవత్సరములుగా ప్రకటిస్తూనే వున్నారు అప్పటినుండి పెద్దపెద్ద భూస్వాములు తమ భూములను భార్య, బిడ్డల పేరను పంపిణీ చెయడము జరిగినది Planning Commission వారు దీనిని పరిగణనలోనికి తీసుకొనియే రెండవ ప్రణాళికలో Chapter IX లో 38, 39 Paragraphs క్రింద యిటువంటి పంపిణీలను రద్దుచేయవలసి వుంటుందని స్పష్టముగా తెలియజేసి యున్నారు కాని, వాటినికూడ మన ప్రభుత్వము త్రోసిపుచ్చినది అయినప్పటికి యీ బిల్లును కొంతమంది భూస్వాములు యీ శాసనసభలో వ్యతిరేకిస్తున్నారంటే చాలా ఆశ్చర్యకరముగా వున్నది ఇది ప్రజాస్వామ్య వాదులందరు ఒక సవాలుగా తీసుకొనవలసి యుంటుంది అన్నిరాజకీయపార్టీలవారు ముఖ్యముగా కాంగ్రెసులో వున్నటువంటి ప్రజాస్వామ్య వాదులందరూ కూడ Planning Commission సూచించిన ప్రాతిపదికపై యీ సంస్కరణలను అమలులోనికి వచ్చేటటు చేయడానికి ప్రయత్నించాలని నేను ప్రార్థిస్తూ ముగిస్తున్నాను

శ్రీ రాజా వి. వి. కృష్ణంరాజు బహద్దూర్ – అధ్యక్షా, మన గౌరవనీయ రెవిన్యూ మంత్రిగారు ప్రతిపాదించిన భూసంస్కరణలబిల్లు మూల సూత్రాన్ని అంగీకరిస్తున్నాను అది క్లాజువారీగా చర్చకు వచ్చినప్పుడు దానిలోవున్న విభిన్న విషయాలను మీముందు పెట్టుతాను.

దేశంలో వున్న ప్రతి ఎకరంలోను పుష్కలమైన పంటపండించాలి దేశమంతటికి పండి సరఫరా కావాలి విద్యాపీఠా దేశంలోని ఆహారకొరతను తగ్గించాలి ప్లానింగు కమిషను కూడ మొదట ఈవిషయాన్నే సూచించింది అందువల్ల ప్లానింగుద్వారా, పంచవర్ష ప్రణాళికలద్వారా దేశంయొక్క వ్యవసాయరంగాన్ని పురోభివృద్ధి చేయాలి. ఈనాడు మొదటిపంచవర్ష ప్రణాళిక ముగిసేనాటికి ఆంధ్రదేశ రైతు అభ్యుదయశక్తివల్ల 33 లక్షల టన్నుల ఆహారధాన్యము అధికమైన సంగతి అందరికి తెలిసిన విషయమే. అట్టిపరిస్థితులలో ఈరోజున సీలింగు ఎందుకు పెట్టవలసి వచ్చినదని రైతులు ప్రశ్నించక మానరు. అంతేగాక ఈ సీలింగుపెట్టి తద్వారా వచ్చు భూమిని హరిజనులకు, ఇతర బీదప్రజానీకమునకు పంచిపెడతాము అని ఏ ప్రభుత్వముగాని ఎవ్వరుగాని, ఎప్పుడూ చెప్పినట్లు లేదు. ఈనాడు కొందరుమంది సభ్యులు భూసంస్కరణలచట్టం వస్తున్నదనే వుద్దేశముతో దానిని వమ్ముచేయుటకు భూములన్ని అమరకాలు, పంపకాలు చేయబడినవని బ్రహ్మాండమైన వుపన్యాసాలు చేస్తున్నారు. నా ఆస్తిని నేను నాకుమారులకు, కూతుళ్ళకు ఇచ్చుకోకూడదా! లేదా నాఆస్తిని అమ్ముకొనుటకు నాకు హక్కులేదా? Transfer of Property Act ప్రకారంగా నాఆస్తిని నేను ఎందుకు అమ్ముకోకూడదు? అభూత కల్పనలతో రైతులు ఘోరాతిఘోరాలు చేస్తున్నారని చెప్పడం చాలా శోచనీయమని మీద్వారా సభ్యులకు మనవి చేయుచున్నాను. ఈబిల్లుద్వారా కుటుంబానికి నిర్ణయింపబడిన ఆదాయపరిమితి ప్రకారం తలకు రోజుకు మూడురూపాయిలు మాత్రమే గిట్టుబాటు ఔతున్నది. ఏకంపెనీలోగాని, ఏ కర్మాగారంలోగాని కనీసవేతనం 3,4 రూపాయల వరకు గిట్టుబాటు వున్నది. ఒకప్పుడు దేశం పరరాజులపాలైపోయి అనేకమైన ఇక్కట్లకు గురియగుచున్న సమయంలో దేశంలోవున్న అనేకరంగాలవారు సింగపూరు, బర్మా, మలయా మొదలగు దేశాలకు వెళ్ళిపోతున్నా రైతులు మాత్రం దేశాన్ని అంటిపెట్టుకొని దేశంయొక్క గౌరవ ప్రపత్తులను కాపాడుతూ, సామాజిక వికాసం కోసం చేసిన కృషి ఫలితంగానే రైతులోకం ఈనాటికి ఈస్థాయికి వచ్చిందనే విషయం మాత్రం గుర్తుంచుకోవాలని మనవి చేస్తున్నాను. అంతేగాక దేశం బానిసత్వములో వుండి పరరాజుల పాలనచే పీడించ బడుతున్న సమయంలో పూజ్య బాపూజీ, జాతిపిత దేశంయొక్క స్వరాజ్య సముపార్జనా సాధనకై చేసిన విప్లవంలో మొదటి పిలుపు మీదనే రైతులోకంలోని నూటికి 60 మందివరకు ముందంజ వేయడమేగాక, ఆర్థిక, సాంఘిక విషయాలలోకూడ వారు ముందంజ వేసిన ఫలితంగానే స్వరాజ్యాన్ని చేకూర్చుకున్న విషయాన్ని జ్ఞాపకం ఉంచుకోవాలని విజ్ఞప్తి చేయుచున్నాను. మొన్న కూర్మయ్యగారు మాట్లాడుచూ, భూస్వాములదృష్ట్యా చూచిన ఈబిల్లు వారి కొరకే సృష్టించబడినదని, ఈబిల్లు యథాతథంగా వస్తేమాత్రం విప్లవం వస్తుందని చెప్పారు. రైతులోకం, వారికిచెందిన యావన్మంది, విప్లవానికి, రక్తపాతానికి ఇష్టపడరని గతచరిత్ర రుజువు చేస్తున్నది. దేశంలో ఎన్ని విప్లవాలు వాటిల్లినా, ఎలాంటి

విపత్కర పరిస్థితులు వచ్చినా వారు దేశంయొక్క గౌరవ ప్రపత్తులను నిలబెట్టుటకే కృషి చేస్తారనే సంగతిని మాత్రం గుర్తుంచుకోవాలి

కొంతమంది మిత్రులు పచ్చిక బీళ్ళకు exemption ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారు ప్రస్తుతం దేశంలో పాలసరఫరా పరిస్థితి చూడండి ఆరోగ్యశాఖాధికారులు ప్రతిమనిషికి 15 ఔన్సుల పాలు తప్పనిసరిగా అవసరమని చెప్పతున్నా ఈరోజున (Per capita) 5 ఔన్సులు మాత్రమే సరఫరా ఔతున్నవి పాల సరఫరా కొరతను తీర్చుటకేగాక వ్యవసాయరంగం అభివృద్ధి చెందాలన్న పుష్కలమైన పశు సంపద ఉండాలి ఆరోగ్యవంతమైన పనివారుండాలి అంతేగాని అంతా రైతుల మాతామనుకొని అంతా పల్లకీ ఎక్కితే మోసేవారు ఎవరు? అన్నట్లుగా ఉంటుంది అందువల్ల రైతు రైతులాగా, రైతుకూలీ రైతుకూలీలాగా ఉండాలి పశుసంపద కావాలి ఈ మూడింటిని సమన్వయి పరచిననాడే భారతదేశంలో వ్యవసాయం అభివృద్ధికి రాగలదేకాని mechanized farms క్రింద ట్రాక్టర్సు, మెషిన్సు పెట్టి వ్యవసాయం చేస్తామని చెప్పడం భూమియొక్క surface level నుబట్టి, ప్రజాభ్యుదయ పరిస్థితినిబట్టి మాచిన ఆస్ట్రేలియా, అమెరికా దేశాలలో చేస్తున్నట్లు చెయడం సాధ్యంకాదని మనవి చేస్తున్నాను ఈరోజులలో రైతులు, రైతుకూలీలు ఒకవ్యక్తి యొక్క రెండు చెతులవలె, కండ్లవలె ఒకరికిఒకరు చేదోడు వాదోడుగా వుండాలి అప్పుడే వ్యవసాయరంగం పురోగమిస్తుంది రైతుయొక్క కృషిఫలితంగానే రైతుకూలీలు వారితోపాటు ఉంటున్నారు కరువుకాటకాలు సంభవించినా భూస్వాములు పాడైపోతా రేగాని రైతుకూలీలకు మాత్రం ఏమీ మార్పురాదు సీలింగును నిర్ణయించి ఆపైభూములను బీదలకు పంచిపెట్టమని చెప్పడం తేలికగానే ఉండవచ్చును కాని రైతులు ఎకరం 3, 4 వేల రూపాయల చొప్పున కొని ఎంతో కృషి చేసి వచ్చే ఆదాయముతో మరికొంత భూమిని కొనుచూ భూవిస్తీర్ణాన్ని అభివృద్ధి చేసుకున్నారు. ఐతే సంస్కరణను తీసుక వచ్చుటలో నాకేమీ అభ్యంతరంలేదు రైతులుకూడ వెనుకంజ వేయరు అన్నిరంగాలలోను సంస్కరణను కోరుతున్నాము

గ్రామదానం, భూదానం, శ్రమదానమని చెప్పతున్నారు కాని అవసరం వచ్చిన రైతులు జీవదానం చేయుటకు సిద్ధంగాఉన్నారని హెచ్చరిక చేస్తూ ఇంతటితో నేను సెలవు తీసుకుంటున్నాను

శ్రీయుం ఆర్. అప్పారావు (నూజివీడు) . అధ్యక్షా, సాంఘికన్యాయంతో ఈబిల్లును పరిశీలించినచో ఈసీలింగును అన్నిరంగాలకు వర్తింపచేయాలి. ఇతర రంగాలలో నెలకువెయ్యి రూపాయలవరకు ఆదాయం ఉండవచ్చునని oppositionవారు కూడ చెప్పచున్నారు. కానివ్యవసాయరంగంలో 5400 రూపాయలుకాక 3600రూ॥లు పెట్టాలని చెప్పటంలో కారణంవారు కనుపించుటలేదు. కొంతమంది మిత్రులు చెప్పి

కట్లుగా కూలీ చేసుకొన్నను రోజుకు మూడు రూపాయలచొప్పున నెలకు 90 రూపాయలగును ఆవిధంగా కుటుంబంలో నలుగురైదుగురు వ్యక్తులున్నచో సంవత్సరానికి 5400 రూపాయలగును అందువల్లప్రభుత్వం నిర్ణయించినసీలింగు ఏదృష్ట్యా చూచినా ఎక్కువని చెప్పుటకు వీలులేదు.

జామీందారీలు రద్దుచేయబడి పదిసంవత్సరాలైనప్పటికి ఇంతవరకు compensation ఇవ్వలేదు అందువల్ల ఈభూములకు ఎన్నాళ్ళలో compensation ఇస్తారో తెలియదు. ఈ slab system illegal అని నేనేగాక పెద్దపెద్ద లాయర్లుగూడ చెప్పుతున్నారు ప్రభుత్వం తీసుకున్న భూములు పేదరైతులకు ఇచ్చినంతమాత్రాన పొందును. ఆ సమయంలో ప్రభుత్వం లాభం పొందుటకు యత్నించక వెంటనే ఆభూముల ownersకు ఇచ్చివేయడం మంచిది కాబట్టి ఈ slab systemను మనరాజ్యాంగం ప్రకారంగా పరిశీలించవలసి ఉంటుంది. ఇదివరకు legal opinion తీసుకొనగాయిది unconstitutional అని చాలామంది అభిప్రాయం వెల్లడించారు ఇవన్ని దృష్టిలోవుంచుకొని Select Committee stage లోనైనా ఈవిషయమై ఆలోచించమని కోరుతున్నాను. అన్ని రంగాలలోను ఈపద్ధతినియింకా ప్రవేశ పెట్టలేదు, ముందుగా వ్యవసాయ రంగంలోనే ప్రవేశపెడుతున్నాము. తక్కినరంగాలలో వెయ్యిరూపాయలు నిర్ణయించినప్పుడు వ్యవసాయరంగంలోకూడా ఆవిధంగా మార్పు చేయవలసి ఉంటుందని చెబుతున్నాను

శ్రీ జి. రామారెడ్డి (గ్నాపికూరు) అధ్యక్షా! భూసంస్కరణల బిల్లే కాకుండా ఏ సంస్కరణలు వచ్చినప్పటికీ వాటిని మనం ఆహ్వానించవలసిందే. ఆ దృష్ట్యా నేను యీ బిల్లును బలపరుస్తూ కొన్ని సలహాలు యివ్వదలచాను. అన్ని రంగాలలోను సంస్కరణలు రావలసిందే. కాని మొట్టమొదట మనుష్య హృదయాలు సంస్కరణ కానిదే ఎన్ని సంస్కరణలు వచ్చినా అవి వృథా యేనని నేను భావిస్తున్నాను. ఈ విషయం ఎందుకు చెప్పానంటే; ఏసంస్కరణ పెట్టినప్పటికి అది వర్తమానానికి, భవిష్యత్తుకు కూడా అభివృద్ధి దాయకమైనదైతేనే ఉపకరిస్తుంది సంస్కరణాభిలాషులు తాము నమ్మినవే సంస్కరణలని ప్రజల, వ్యక్తుల అభిప్రాయాలను ఖాతరు చేయకుండా వ్యవహరించడంవల్ల అవి ఆచరణలో ఏవిధంగా దెబ్బతింటున్నాయో తెలిసికొని వ్యవహరించవలసిందిగా కోరుతున్నాను. ఇవి క్రమమైన పద్ధతిలో రాలేదని నేను చెప్పినాకూడా వీరందరు ఒప్పుకోక తప్పదు. మద్యపాన నిషేధం, వరకట్న నిషేధం, ప్రోటల్ ఏక్ట పెట్టాము. ఇవన్ని ఆదర్శ రూపేణా బాగున్నాయి. కాని ఆచరణలో అవి నిరర్థకమైనాయి. ఏవిధమైన మేలు చేకూర్చలేదు. ఆదర్శాలు చూపి, మేము ఏదో ఘనకార్యాలు చేశామని చెప్పుకోవడానికి మాత్రం అవకాశం ఇస్తాయి అవి ఆచరణలో ఏమాత్రం ఫలకారిగాలేవు.

ఈనాడు భూములను పంపకం చేస్తామంటున్నారు ఈనాడు వీటిని అనుభవిస్తున్నవారి పితృపితామహులు ఆకులలములు, సంకటి, కారం తిని సంపాదించిపెడితే, వారికి భూమి ఎక్కువఉంది కాబట్టి దానిని పంచిపెడతామంటున్నారు దీనివల్ల ఏమి లాభం చేకూరుతుందో మనం గుర్తుంచుకోవాలి ఈనాడు కొంతమంది రు 5,400/- లు, కొంతమంది రు. 3,600/- లు సం॥ర ఆదాయమిచ్చే భూమిని గరిష్ట ప్రమాణంగా నిర్ణయించమంటున్నారు దీనివల్ల కుటుంబంలోని ప్రతి సభ్యుడు ఒక peon కు వచ్చే రూ 60/- ల నెలజీతంతో సరిపెట్టుకోవాలన్నమాట ఎంతో కష్టపడి సంపాదించుకొన్న ఆస్తిలో ఇంత చిన్న పరిమితి పెట్టి, వారిని సర్దుకోమనడంలో ఏమి న్యాయమున్నదో ఆలోచించవలసియున్నది ఈవిధంగా కుటుంబంలోనివారికి ఈరోజున నెలకు రు 60/- లు నిర్ణయిస్తూ వారు కుటుంబంలో ఏవిధమైన వృద్ధి ఆశించకూడదనియు, భార్యా భర్తలు సంసారసుఖం అనుభవించ కూడదనికూడా నిషేధిస్తే బాగుంటుందేమో ! ఇకముందు, కుటుంబాలు వృద్ధి అయితే వారిగతి ఏమికావాలి ? భూములను ఈవిధంగా ఖండ, ఖండాలుచేస్తే మరో 20 సంవత్సరాలలో వృద్ధియైన కుటుంబాలగతి ఏమికావాలి ? కాంగ్రెస్ ప్రభుత్వం, మహాత్మాగాంధీ గారి ఆదర్శమనే పేరుతో అందర్నీ బికార్లను, సన్యాసులనుచేసి, చిప్పపట్టించి తిప్పే ఉద్దేశ్యమేమైనా ఉందాయని నాకు భయము వేస్తున్నది సంఘానికి అనర్థదాయకమైన ఈ పద్ధతి ననుసరించి, పేదవారికి భూమిని పంచుతామంటున్నారు తాడు, బొంగరం లేనివారికి మూడెకరాల భూమియిస్తే వారుఎక్కడనుంచి పెట్టుబడి తెచ్చి, దానిని సాగుచేసి, ఫలసాయం తీస్తారు ? అట్టివారికి ప్రభుత్వమే ధనసహాయం చెసె ఉద్దేశ్యం ఉన్నట్లు ఈబిల్లులో ఏమీ కనిపించడంలేదు ఈవిధంగా వారికి భూమి పంచి, అధికాహారోత్పత్తిని ఏవిధంగా సాధించదలచారో నాకు అర్థంకావడంలేదు.

వ్యవసాయదారుకున్న భూమిని పంచడానికే ప్రభుత్వం తలపెట్టింది కాని, వానికి అప్పువుంటే, దానిని ఏమిచేయదలచారు ? వంద ఎకరాలభూమి వున్న ఆసామీకి 40 వేలు అప్పువుంటే, దానినికూడా ప్రభుత్వం తీసుకొని, ఆ అప్పును తీర్చి భూమిని పంచుతారా ? లేక ఆ అప్పునంతా వానినెత్తినే వేసి, నూరెకరాలలో 40 ఎకరాలు ప్రభుత్వం తీసుకొంటే, మిగతా 60 ఎకరాలు ఆ అప్పుకు చాలకపోతే వానిగతి ఏమికావాలి ? ఇట్టివాటిని గురించి బిల్లులో ఏమీలేదు. వీటివిషయంలో ప్రభుత్వం ఏమి చేయదలచుకొన్నదీ మాకు అర్థంకావడంలేదు

శ్రీ ఇ. అయ్యపురెడ్డి — అధ్యక్షా, ఈ బిల్లును సెలక్టుకమిటీకి పంపాలనే తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. ఈ బిల్లులో వుండే 30 సెక్షనులూ చాలా స్థూలంగా కనిపిస్తాయి, దీనివల్ల నష్టపడేరువా ధనిక భూస్వాములనే అభిప్రాయం చాలామందికి వుంది. కాని ఇది గ్రామీణ ఆర్థిక విధానంలో పెద్ద మార్పు తీసికొని

వస్తోంది. దీనియొక్క ఫలితమేమిటని పరిశీలించవలసిన అగత్యం యెంతైనా వుంది. కాలాంతరాలం పూర్వమే ధనిక భూస్వాములు ఈ బిల్లుయొక్క సంధినుంచి అవతలకు దాటుకు పోయారు. భూసంస్కరణల నినాదం ప్రారంభంగానే వారు జాగ్రత్తపడ్డారు. కాగాపోగా యిప్పుడు కనిష్ట కమతాలకు లోపలనున్న రైతులపైన దీని ప్రభావమేమిటని ఆలోచన చేసేవారు లేనందుకు నేను విచారిస్తున్నాను.

ఇది గ్రామీణ ఆర్థిక విధానంలో చాలా తీవ్రమైన మార్పు తీసుకవస్తుందని చెప్పాను. ఎందువల్లనంటే ఈ బిల్లు భూమి మారకాన్ని పూర్తిగా కాకపోయినా చాలావరకు అరికట్టివేస్తుంది. కొన్ని కమతాలుగల భూస్వాములు కృషీవలుడనండి, పెంటల్ అనండి, లేక బూర్జువా అనండి - అతని యొక్క ఆస్తి విలువ రోజురోజుకూ చాలా తగ్గిపోయింది. మూడెకరాలు కాకపోయినా 50, 40, 30 ఎకరాలు ఉన్న సామాన్య రైతు ఇంతవరకు తన భూమి ఎకరం ఒక్కంటికి రు. 1500/- 1000/- లేక 800/- చేస్తుందనే ఆశాభావంతో తిరుగుతున్నాడు. కాని ఈ రోజున తనయొక్క భూమి విలువ చూసుకొంటే ఏమీ కనపించడంలేదు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో భూముల విలువ చాలావరకు తగ్గిపోయింది. అంటే సామాన్యమైన కనిష్ట కమతాల పరిమితిలోనున్న రైతుయొక్క పరపతి పూర్తిగా దెబ్బతిన్నది. ఇతను తన భూమి అమ్ముకుందామంటే కొనేందుకు ఏ ధనిక భూస్వామి ముందుకు రావడంలేదు.

భూమిమీద అప్పు పుట్టే అవకాశంకూడా చిన్న భూస్వామికి కలగడంలేదు. మార్కెట్టులో ఉన్న రేటుకంటే భూమిధర తగ్గింది. దీనివల్ల రైతు అనేకవిధాల బాధపడుతున్న విషయం సెలక్టు కమిటీలోని సభ్యులందరు పరిశీలించవలసిందిగా మీద్వారా మనవి చేస్తున్నాను. భూమియొక్క ధర దెబ్బతిన్నప్పుడు రైతుయొక్క ఆర్థిక విధానమే మారిపోతుంది. భూమియొక్క మారకాన్ని నిషేధిస్తే అది చాలా కాలం తర్వాత సమాజానికి లాభకరంగా ఉండవచ్చును. ఈ భూసంస్కరణలవల్ల భూమి పోగొట్టుకొన్న భూస్వాములకంటే ఒక సెంటు భూమికూడా పోని భూస్వాములకే ఎక్కువ బాధ కలుగుతుంది. ఈ సంస్కరణలవల్ల ధనిక భూస్వామికి రూపాయికి 4 అణాలు నష్టము కలిగితే ఒక సెంటు భూమికూడా పోగొట్టుకోని భూస్వామికి భూమి విలువ తగ్గడంవల్ల 1 రూపాయికి 6 అణాలు 8 అణాలు నష్టం కల్గుతుంది. భూమి యొక్క విలువ తగ్గకుండా రైతుయొక్క పరపతి మార్కెట్టులో దెబ్బతినకుండా ఉండటానికి ఒక మార్గాన్ని ఆలోచించవలసినదిగా మీ ద్వారా సెలక్టు కమిటీ సభ్యులను కోరుతున్నాను.

వ్యవసాయం అనేది పూర్తిగా నిరాకర్షణీయమైన వృత్తిగా తయారుచేస్తున్నారేమో అనే అనుమానం నాకు కలుగుతున్నది. ఈనాడు 100 కి 70 మంది వ్యవసాయం మీదనే జీవిస్తున్నారు. వారిపైన శిస్తుభారాన్ని ఎక్కువ చేయటమేకాక భూమిపై

గరిష్ట, కనిష్ట కమతాలను నిర్ణయిస్తూ వారికి మార్కెటులో ఎలాటి పరపతి లేకుండా చేస్తూ "మడిదున్నక బ్రతుకువాడు మహిషము సుమతీ" అనే సామెతను సార్ధక పరుచుటవల్ల సంఘంలో నిరుద్యోగ సమస్య ఎక్కువ అవుతుందేమో ఆలోచించ వలసినదిగా మీ ద్వారా సెలక్టు కమిటీలోని సభ్యులను కోరుతున్నాను. భూమిలేని వారికి భూమిని పంచి యివ్వడంవల్ల మంచి ఫలితాలే కలుగవచ్చును కాని ఏ మాత్రము ఉపజ్ఞ, చదువుగలవారు ఎవ్వరూ కూడా యికముందు వ్యవసాయ రంగంలో ప్రవేశించడానిక యిష్టపడరు వ్యవసాయంకంటే ఇతర వృత్తులే ఆకర్షణీయంగా ఉండడంవల్ల ఆవృత్తులలోనే ప్రవేశించడానికి ప్రయత్నిస్తారు ఈ విషయమును కూడా సెలక్టు కమిటీవారు ఆలోచించాలని కోరుతున్నాను. నా మిత్రులు రామిరెడ్డిగారు రాయలసీమలో ఉన్నవారికి ఎన్ని ఎకరాల భూమి ఉంటే అన్ని వేల రూపాయిలు అప్పుకూడా ఉందని చెప్పారు అప్పు చెసుకున్నవారికి ఏ చీకూ చింతా లేదు కాని అప్పులు ఇచ్చినవారే చీకూ చింత కలిగియున్నారు కోర్టులకు వెళ్లినా ఆ భూములను కొనేవారులేరు దీనినికూడా సెలక్టు కమిటివారు ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఈ బిల్లును పూర్తిగా అమలుచేసే భాధ్యత R D O లకు కలెక్టర్లకు ఇవ్వబడింది వారుచేసే మార్పులను దేవుడైనా మార్చడానికి వీలులేకుండా చెశారు ట్రిబ్యునల్ను ఏర్పాటు చెసో, ల్యాండు కమీషనరును నియమించో, వారిపైని అధికారాన్ని గవర్నమెంటు ఉంచుకొనో, లేదా ఇంకేదైనా మార్పు చేయవలసిన అగత్యం ఏర్పడుతుందేమో ఆలోచించాలని సెలక్టు కమిటీవారిని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను

శ్రీ డి కొండయ్య చౌదరి (కందుకూరు) - అధ్యక్షా! భూమిపై రు 5400 లను గరిష్టపరిమితిగా నిర్ణయించినందుకు ప్రతిపక్షమువారు నిరసిస్తున్నారు వారినాయకులు చెసిన వ్యవహారములనే వారిదృష్టికి తీసుకువస్తే వారు అలా మాట్లాడరని అనుకుంటున్నాను పార్లమెంటులో జరిగిన చర్చలలో నెలకు 500 రూపాయలు వరకు సంపాదించేవారంతా లేబర్ అనే నిర్వచనం క్రింద కేవస్తారని వారినాయకులు తెల్పారు. సోషలిష్టులుకూడా వారితో ఏకీభవించారు ఒకవ్యక్తియొక్క నికరాదాయం సంవత్సరానికి రు 6000 ఉన్నప్పుడు అతనిని లేబర్ క్రింద చూస్తూ లేబర్ కు ఇస్తున్న హామీలు రక్షణలు అతనికికూడా వర్తింపచేయాలని వారు పార్లమెంటులో చెప్పారు కాని ఈనాడు మన ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయాలను వింటూంటే లేబర్ కుటుంబముకంటే 5400 రూపాయల ఆదాయంకల రైతుకుటుంబాన్నే నికృష్టంగా చూడాలని వారి ఉద్దేశ్యమైనట్లుకనిపిస్తున్నది 6000 రూపాయల అదాయంవస్తున్నవ్యక్తిని లేబర్ గా పరిగణించాలని ఒకప్రక్క చెబుతూ ఇక్కడ చాలా వ్యత్యాసాన్ని చూపడం ప్రతిపక్ష సభ్యులు గమనించాలని చెబుతున్నాను. చైనాలో భూసంస్కరణలను బ్రహ్మాండంగా సాధించారని సుందరయ్యగారు చెప్పారు. ఒకప్పుడు చైనాలోని భూసంస్కరణలను విమర్శించినవారు, వ్యతిరేకించినవారు కమ్యూనిస్టుపార్టీవారే. చైనాలో పర్యటించిన

కొందరు పార్లమెంటుసభ్యులు "ఒక గ్రామంలోగల భూమినంతా పూర్తిగా తీసుకుని దానిని అక్కడ ఉన్న జనాభాకు భాగించి, భాగించగా వచ్చిన దానికి 300 రెట్ల భూమిని స్వంతంగా సాగు చేసుకునే పక్షంలో అది పరిమితముగా ఉంచవచ్చును" అనే సూత్రంపై చైనాలో Land Reforms పెట్టబడినవని వారు తెల్పారు ఆవిధముగానే ఇచ్చట పెట్టిన మేలు వ్యాప్తి చెందించమని చెబుతున్నాను కనుక చైనాలో ఎలా అమలుజరుపబడిందో ఏమీ తెలియనివారికి చెబితే బాగుంటుందిగాని అక్కడ పర్యటన చేసివచ్చినవారికి చెప్పడం బాగుండదని వారికి మీద్వారా మనవిచేస్తున్నాను —

ఇక బిల్లును పరిశీలిస్తే ప్రతిక్లాజులోను discrimination ఉన్నట్లు కనిపిస్తున్నది Discrimination ఉండకూడదని Constitution Article No 14 లో చెప్పబడినప్పటికీ ఈ బిల్లులో ప్రతిక్లాజులోను discrimination చూపబడింది Industries అన్నీ ఒకే క్లాసుకు చెందుతాయి వ్యవసాయంకూడా ఒక ఇండస్ట్రీయే. ఒక ఇండస్ట్రీలో 25000ల ఆదాయం ఉండవచ్చునని నెహ్రూగారు చెబుతున్నప్పటికీ ఇదిఇంకొరకమైన ఇండస్ట్రీగా చూపిస్తూ 5400లకుమించి ఆదాయం వుండకూడదని చెప్పటం పూర్తిగా discrimination చూపడమేనని West Bengal *Vs* Anwar Ali కేసులో ముఖర్జీగారు తమ జడ్జిమెంటులో ఇలా చెప్పారు "If legislation is discriminatory and discriminates one person or class of persons against others similarly situate and denies to the former the privileges that are enjoyed by the latter, it cannot but be regarded as hostile, in the sense that it affects injuriously that person or class of persons (State of West Bengal Vs Anwar Ali) "to acquire, hold and dispose of property"

ఈ భూసంస్కరణలబిల్లు ఒక్క షుగరుఫాక్టరీకి వర్తిస్తుందని ఇంకో షుగరు ఫాక్టరీకి వర్తించదని చెప్పడంలో పూర్తిగా discrimination కనిపిస్తుందని అందుచేత ఇది Article 14 కు విరుద్ధంగా ఉంటుందేమో సెలక్టుకమిటీవారు ఆలోచించాలని కోరుతున్నాను.(Interruption.) నేను భూస్వాముల తరఫున మాట్లాడడంలేదు. As a lawyer మాట్లాడుతున్నాను. నాకు ఏమీ భూములులేవు.

మిస్టర్ స్పీకర్ . Slogans వదిలిపెట్టి legal questions మీద మాట్లాడుతున్నారు.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) _ On a point of information, Sir. Lawyers న్యాయంమాట్లాడుతారా? తమదగ్గరకువచ్చినవాది ప్రతివాదుల విషయములు మాట్లాడుతారా?

మిస్టర్ స్పీకర్ మధ్యస్థంగా ఉన్నప్పుడు న్యాయమే మాట్లాడుతారు నేను గూడా Laweyr నే కాబట్టి వారిపక్షమే చెప్పాలి

శ్రీ డి కొండయ్య చౌదరి అదికోండయ్యగారికి తెలియదు వారు Lawyer కాదుకనుక ఉద్యోగస్థులకు discriminatory powers ఇవ్వడం రాజ్యాంగవిరుద్ధం అని రాజ్యాంగంలోకూడా ఉన్నది డిప్యూటీ కలెక్టరుకుకాని కలెక్టరుకుకాని ధరలు నిర్ణయించే విషయంలోను భూముల ఫలితాన్ని నిర్ణయించడంలోను భూమిపై ఆదాయాన్ని నిర్ణయించడంలోను చాలా discriminatory powers ఈబిల్లులో ఇచ్చారు. ఇవి రాజ్యాంగ విరుద్ధమేమోఅలోచించాలని కోరుతున్నాను

డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి (వికారాబాద్-జనరల్) అయిదుని మిషాలలో నేను మాట్లాడలేనుకనుక నేను ఉపసంహరించుకుంటాను

మిస్టర్ స్పీకర్ నేను ఎన్నోసార్లు అయిదునిముషాలలో మాట్లాడాను మీరు అట్లాఅనకూడదు ఏదోమాట్లాడండి Give your valuable suggestions in five minutes You are an important leader

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి అధ్యక్షా, ఈబిల్లుపై జరుగుతున్న చర్చనుబట్టి చూస్తే, సీలింగుపెట్టడం మాత్రమే భూసంస్కరణల విషయంలో చాలా ప్రధానంగా భావిస్తున్నట్లు కనిపిస్తున్నది భూసంస్కరణల విషయమై ఆలోచించు చున్నప్పుడు ఇంతకంటె ప్రదానమైన విషయాలు చాలావున్నాయని మనవిచేస్తున్నాను కౌలుదారుకు రక్షణ ఇవ్వడం చాలాప్రధానమైన విషయం Reduction of rent చాలా ముఖ్యమైన విషయం Elimination of intermediaries, transfer of ownership and the benefit to the tenant ఈవిషయాలన్నీ ఆలోచించుకోవాలి ఈవిషయాలన్నీ రెవిన్యూమంత్రిగారి దృష్టిలో లేవనినాఉద్దేశంకాదు వీటన్నింటికి సంబంధించిన బిల్లులు తదుపరి సభవారిముందుకు తెస్తానని వారేచెప్పియున్నారు అయినా సమగ్రమైనబిల్లును ఒకేసారి సభవారిముందుకు తెచ్చిఉంటే బాగుండేది హైదరాబాదులో చేయబడి, తెలంగాణాప్రాంతంలో అమలులోఉన్న టెనన్సీ యాక్టుమాత్రమే చివరివాక్యం అని నేనుచెప్పను కాని ఆచట్టాన్ని ఆధారంగా తీసుకుని సమగ్రమైన చట్టాన్ని తీసుకురావటానికి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన 28మాసాలలో సంపూర్ణమైన అవకాశం ఉంది ఆంధ్రప్రదేశ్ ఏర్పడడానికి పూర్వమే భూసంస్కరణలను గురించి ఇప్పటి ముఖ్యమంత్రిగారు ఎంతతీవ్రంగా ఆలోచించేవారో ఆనాటి వారి పత్రికా ప్రకటనలవల్లనే తెలుస్తుంది సమగ్రమైన చట్టంకాక ఈరకమైన చట్టంతేవడంవల్ల ఆంధ్రప్రాంతంలోఉండే కౌలుదారుల పరిస్థితి ఏమవుతుంది? ఈచట్టంవల్ల protected

tenant అయినా, లేక ఇతర కౌలుదారు అయినా సీలింగుకు లోపలనున్న భూమినుంచి గాని అంగుకన్నా ఎక్కువైన భూమినుంచి గాని తొలగింపబడకుండా ఉండాలి ఈ చట్టం అమలులోకి వచ్చి, కౌలుదారుకు రక్షణలు తిరువాత కలిగించే చట్టం వచ్చే మధ్య కాలంలో ఏమి జరుగుతుందని? ఎంతమంది కౌలుదారులు భూములనుంచి తొలగించబడి ఏవిధమైన tenancy లేని పరిస్థితులలో ఉంటారో దృష్టిలో పెట్టుకోవలసి యున్నది ఇంకా ఇంకా కాలము తీసుకోవాలని నా అభిప్రాయము కానప్పటికిని, సెలక్టుకమిటీ దశలోనైనా హైదరాబాదు చట్టాన్ని దృష్టిలో పెట్టుకొని, కౌలుదారుల రక్షణను దృష్టిలో పెట్టుకొని సమగ్రమైన బిల్లును తీసుకురావాలని కోరుతున్నాను మినహాయింపులు (exemptions) ఇవ్వడంలేదు గనుక 5400 రూపాయలు పెడితే సరిపోతుందని చెప్పడం ఏమాత్రం సరిపడినది కాదు అనిపిస్తుంది Exemptions ఇవ్వడం వల్ల ఎంతమార్పు వచ్చేది, సీలింగును 5400 రూపాయల నికరాదాయం వచ్చే భూములని నిర్ణయించడంవల్ల ఎంతమార్పు వచ్చేది, హైదరాబాదు చట్టం ఆచరణలో వచ్చిన అనుభవాన్ని ఈ శాసనసభముందు పెడితే తెలిసిపోయేది అనిపిస్తుంది Exemption వల్ల ఏమి జరుగుతుందో నేను authoritativeగా చెప్పలేను కాని నాకు తెలిసినంతవరకు అందాజ్‌గా దీనివల్ల భూములలో పెద్దమార్పులు రావు రు 3600లను రు 5400 రూపాయలు చేయడంవల్ల వచ్చినంత మార్పు Exemption వల్లరాదు Income exemption కావాలంటే పెట్టుకోవచ్చును ఈ సంస్కరణలన్నింటికి ముఖ్యోద్దేశం భూములు లేని వారికి కొంత భూమిని ఇవ్వాలని ఈ విషయాలన్నీ సెలక్టుకమిటీవారు ఆలోచించాలి నేనుమాత్రం రు 3600లను 5400 రూపాయలు చేస్తామని అనడంతో ఏకీభవించలేక పోతున్నాను సీలింగువిషయమై ప్రతిపక్షనాయకులు చెప్పినారు ఈ విషయం confusionగా ఉందో, లేక నాకే confusionగా ఉందో తెలుసుకోవాలనిపిస్తున్నది రెవిన్యూ మంత్రిగారు చెప్పినట్లు, ఈ సీలింగు agricultural incomeమీద సీలింగుకాని individual incomeమీద సీలింగుకాదని తెలుసుకోవాలి దీనివల్ల అన్యాయం పోతుందని భూస్వాములు అనుకోడం సరిఅయిన విషయం కాదు అందుచేత ఇతరవృత్తులను village and cottage industriesను అభివృద్ధిచేయాలి వాటివల్ల గ్రామంలోని ప్రజలకు ఆదాయం పెరుగుతుంది. ఈ అవకాశాలన్నీ ఉన్నప్పుడు, 5400 రూపాయలు individual incomeమీద సీలింగుకానప్పుడు 5400 రూపాయలకు పెంచాలని అనుకోవడంలో సబబు కన్పించడంలేదు Individual incomeలో ఉండే తారతమ్యాలు ఎంతతీవ్రవాద రాజకీయపక్షాలయినా 1 . 10 నిష్పత్తిలో ఉండాలని చెబుతున్నాయి ఆదాయంమీదనే పరిమితి అయిన పక్షంలో వ్యవసాయంవల్ల వచ్చే ఆదాయం 10 వేల రూపాయలని నిర్ణయించినా తప్పు అని అనుకోను అందుచేత భూమిపైనున్న వత్తిడిని దృష్టిలోపెట్టుకొని 3600 రూపాయలనే లెక్కలోనికి తీసుకుంటే బాగుంటుంది. Individual income అనేది దేశ ఆర్థిక వ్యవస్థను ఏ ధోరణిలో ఎప్పటికీ

మార్పు చేయగలుగుతామనే విషయంపై ఆధారపడియున్నది కేంద్ర ప్రభుత్వం చేస్తుందా రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తాయా, ఎన్ని సంవత్సరాలు పడతాయి అనే విషయం నేను చెప్పలేను అన్ని రంగాలలో ఆదాయానికి సీలింగు పెట్టాలనే వాదనలో ఏమీ లేదని నా ఉద్దేశంకాదు అన్నింటిని సమగ్రంగానే తెసుకోవచ్చును ఈనాడు భూమిపై మాత్రం రు 3600 ల నికరాదాయం బట్టి సీలింగు పెట్టాలని నా అభిప్రాయం తెలంగాణాలో పెట్టారు కాబట్టి ఆ రకంగానే ఉండాలని నా అభిప్రాయం కాదు, తెలంగాణాలో పెట్టుకోనండి, ఆంధ్రలో వద్దు అనే వాదనలోకూడా నేను ఏకీభవించలేను ఈ భేదాలు లేకుండా రెండింటిని సమగ్రంగా ఆలోచించి చూస్తే ఇది individual income మీద సీలింగుకాదు కాబట్టి ఎవరికి భేదాభిప్రాయం కాని బాధ కాని ఉండదనుకుంటాను మొత్తం exemptions గురించి మనవి చేస్తాను Sugar factoriesకు exemptions విషయమై 10th June, 1905 అని తేదీ పెట్టారు ఏ పంచాంగం చూచి ఎవరు ముహూర్తం పెట్టడంవల్ల ఆ తేదీవచ్చిందో నాకు తెలియదు 10th June 1950 కి Tenancy Act లో చేసిన మార్పులు నాకు తెలుసును అప్పుడు మొదటిసారిగా protected tenantsకు సంపూర్ణమైన అధికారం ఇచ్చాము దానికిన్నీ ఈ sugar factories తేదీకిన్ని ఏమీ సంబంధంలేదు ఈవివరాలలో ఎవరికి ఇబ్బంది కలుగుతుందో నాకు తెలియదు హైదరాబాదులోని నిజాం షుగర్ ఫాక్టరీ 1950 నుంచి ఇప్పటివరకు కనీసం 5 వేల ఎకరాలు సేకరించుకున్నది అది ప్రభుత్వ ఫాక్టరీగా ఇంచుమించు వ్యవహారం చేస్తుంటే దాని economic structure ను మార్చడానికి ప్రభుత్వంవారు ఒప్పుకున్నారా? ఆ వివరాలు వారి దృష్టిలో ఉన్నాయో లేదో గమనించాలని మనవి చేస్తున్నాను అయ్యపురెడ్డిగారు చెప్పినట్లు, ప్రభుత్వ అధికారులైన R D Os కు సంపూర్ణమైన అధికారం ఇస్తే ఏవిధమైన ఇబ్బందులు కలుగుతాయో అని నాకూ అనుమానాలున్నాయి ఇంక వివరాలలోనికి వెళ్లను అధ్యక్షుల వారి ఆజ్ఞను ఉల్లంఘించ కూడదనే ఉద్దేశ్యంతో ఈ కొద్ది విషయాలు మనవి చేశాను

శ్రీ ఇ చిన్నప్ప (మహబూబ్ నగర్), అధ్యక్షా, ఇప్పుడే చెన్నారెడ్డిగారు చెప్పినట్లు, ఈ బిల్లుతోపాటే కౌలుదారులకు సంబంధించిన చట్టంకూడా తెచ్చి ఉంటే బాగుండేది అది తీసుకురానందున కొన్ని అనుమానాలకు కారణం అవుతున్నది హైదరాబాదు శాసనం అమలులోకూడా కౌలుదారుల రక్షణ విషయమై కొన్ని చిక్కులు వచ్చాయి. ఈవిషయం సెలక్టు కమిటీవారు యోచించి నిర్ణయా తీసుకోవాలని మనవి చేస్తున్నాను కమతం సీలింగు విషయం ఆలోచించునప్పుడు ఆదాయపు పన్ను కూడా దీనిపై ఉంటుందన్న విషయం మరువకూడదు ధరలుకూడా నిలకడలేకుండా మారుతూంటాయి పల్లా 20 రూపాయిలు 80 రూపాయిలు కూడా తగ్గుతూంటాయి ప్రజలలో ఒక అపోహ కలుగుతున్నది తిరిగి భూసంస్కరణలు వస్తున్నాయి, ఆంధ్రలో భూసంస్కరణలతోపాటు రు 5400 లకు ఎక్కువ చేస్తారు,

కాబట్టి కౌలుదారులనుంచి భూమి తిరిగి తీసుకునే అవకాశం కలుగుతుందనే అల్లరి ఎక్కువైపోయింది తెలంగాణాలో హైదరాబాద్ ప్రభుత్వము చేసిన భూసంస్కరణలను మనం నేడు చెస్తున్న వాటిని చూస్తే భూమి తిరిగి తీసుకొనే అవకాశముందనే ఆశ కలుగుతున్నది కూడాను కౌలుదారుల రక్షణకు శాసనము వెంటనే తీసుకొనివచ్చి అనుమానాలు లేకుండా చేయవలయును అని రెవెన్యూ మంత్రిగారిని కోరుచున్నాను ఈ విషయములో ఒకమాట చెప్పక తప్పదు భూమికి ceiling ను తీసుకొనివచ్చి కళా వెంకటరావుగారు వారి రాజనీతిజ్ఞతను ప్రదర్శించిరి చాణిక్యునితో పోల్చినను నేను పొరబడ్డానని అనుకోను కౌలుదారీ రక్షణకు శాసనము తీసుకొనిరావాలని మరల మంత్రిగారిని కోరుచున్నాను దాని స్వరూపము ఏవిధముగా వుంటున్నదో బయట పెట్టాలని కోరుచున్నాను తెలంగాణాలో ప్రబలిన ఆందోళన చల్లబడి మరల ఇపుడు ప్రజ్వరిల్లుచున్నది ఈ ఆందోళనను రేగకొట్టక స్థంభించిపోయిన సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుచున్నాను భూదానానికి సంబంధించిన శాసనమునుకూడా త్వరగా చేయవలయును

శ్రీ కె. వెంకటరావు తెలంగాణాలో భూదానానికి సంబంధించిన శాసనాలులేవు ఏదో ఒక G O క్రిందకు వస్తాయి భూదానానికి, గ్రామదానానికి వినోబాజీ పంపించిన బిల్లే ప్రచురించి ప్రవేశపెడదామని అనుకొంటున్నాను

శ్రీ ఇ. చెన్నప్ప చాల సంతోషము వెంటనే చేసినట్లయితే ప్రజలలో ఆందోళన వుండదని మనవిచేస్తున్నాను. అధికోత్పత్తికి దోహదముచేయాలి వ్యవసాయదారులకు ఆటంకము కలుగకుండా అధికోత్పత్తికి దోహదమివ్వాలి రైతు అంటే భూమి దున్నేవాడే. రైతు వర్గానికి ఒకదానికే నిర్బంధము చెసి మిగిలిన వర్గాలను వదలిపెట్టుట న్యాయముకాదు తక్కిన వర్గాలకు ఎంత ఆదాయము వస్తున్నప్పటికీ వారికి పరిమితిని పెట్టకుండా వుంటున్నారు అన్నిటికీ పరిమితులు పెట్టాలని కోరుచున్నాను. హైదరాబాద్ చట్టమువలన ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను సమగ్రముగా ఆలోచించి కొన్ని సూచనలు చేయడానికి అవకాశము Regional Committee కి ఇవ్వనందుకు విచారకరముగా వున్నది. వారికి అవకాశమిస్తే బాగుంటుంది అని నా మనవి

శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి) ; ఈ భూసంస్కరణల బిల్లు వస్తుందని నేను విన్నపుడు చాల సంతోషించితిని నిజముగా రైతులందరికి మేలు కలుగుతుందని ఆశించాను కాని దీనిని గురించి వివరాలు చూచినతరువాత నిజముగా ఎవ్వరికీ దీనివలన ప్రయోజనముండదని తెలుస్తున్నది భూసంస్కరణలు ప్రవేశపెడతామని చెప్పాముకదా అని prestige కొరకు ప్రవేశపెడుతున్నట్లు మాత్రమే

వున్నది దీనివలన రైతులకు ఎంత మాత్రము ప్రయోజనముండదు నేను ఏదో ఒక presumption తో ప్రారంభించినట్లు కళా వెంకటరావుగారు అభిప్రాయ పడుతున్నట్లు కనపడుతున్నది నేను దీనికి వ్యతిరేకము అనుకొంటారుకాని వ్యతిరేకినికాదు ఉన్న పరిస్థితులను upset చేసి రావలసిన Production ను, పంట అభివృద్ధిని పాడు చేసుకొంటున్నారని అనుకొన్నానుకాని నేను దీనికి వ్యతిరేకినికాదు ఒక విషయము ఆలోచించండి దీనివల్ల ప్రయోజనము వుందా అని ఆలోచించండి ఈ సంస్కరణలు దేశములో ఆందోళనను తెస్తవేమోనని చెపుతున్నాను నాకు ఒక సెంటు భూమికూడ లేదు దానిని నేను కాపాడుకొనడానికి చెపుతున్న విషయముకాదు చాల రోజులు నుంచి రైతులు దేశాన్ని పోషిస్తు వస్తున్నారు అది ఒక పెద్ద industry వంటిది మనం వేసిన పన్నులు వారు చెల్లించుకుంటున్నారు పల్లెటూళ్లలో ఎటువంటి సౌకర్యాలు కలుగచేయకుండా 5400 రూ॥ లు ఆదాయము వచ్చె భూమిని గరిష్ట ప్రమాణముగా నిర్ణయించామంటే అది న్యాయముకాదు వారికి వైద్య, విద్యా సౌకర్యములు లేవు ఏవిధముగా manage చేసుకొంటారో చెప్పండి వారికి వ్యవసాయము తప్ప వేరే వృత్తులు తెలియవు మగవారిచెతిలో బిడ్డనుపెట్టి పోషించమంటే అతను ఏమి చేస్తాడు? ఇదికూడ ఆమాదిరిగా వుంది అది వారికి చేతకానిపని. Planning Commission, Congress High Command, ceiling పెట్టమంటున్నారు కనుక పెట్టుతున్నామనే ధోరణిలో పెడుతున్నారు మిగిలినవాటికి పరిమితులు పెట్టుటకు మనచేతిలో అధికారం లేదని అంటున్నారు పెద్దపెద్ద బంగళాలు, ఇండస్ట్రీస్, లక్షల కొలది రాబడి వచ్చువారిని వదలివేస్తున్నారు వేలాది జీతాలు ఇచ్చి ఉద్యోగులను పోషిస్తున్నారు తమ చేతుల్లో వున్నది చెయ్యకుండా మా చేతులతో రైతులకు అన్యాయము చేయమంటున్నారు ప్రభుత్వము భూసంస్కరణ తీసుకొని వస్తానన్నది అందుచే తీసుకొని రావాలని తెచ్చుచున్నదే గాని దాని ప్రయోజమున్నదా లేదా అని విచారించుటలేదు దీనిపైన వారికి విశ్వాసము వున్నట్లు తోచదు భూమిమీద ceiling పెట్టేబదులు tenancy మీద ceiling పెడితే బాగుంటుంది. ఒక వంద ఎకరాలు భూమి వుంది అనుకోండి 5 ఎకరాలో, 6 ఎకరాలో ఒక్కొక్కరు సేద్యము చేసుకోవాలని పెడితే బాగుంటుంది భూమి లేనివారు ఎంతమంది వున్నారు, ఎంత భూమివస్తుంది? ఎంతమందికి ఇవ్వగలుగుతాము? లేకపోతే వున్నపరిస్థితులను upset చేస్తున్నామా ఆలోచించిచేయవలయును R D O చేతుల్లొ పెట్టారు అని చాలమంది చెప్పారు ఇప్పటికే రైతులు కోర్టులచుట్టు తిరగలేక బాధపడుతున్నారు. R D O ఇష్టమువచ్చినట్లు చేస్తారు

శ్రీ కె వెంకటరావు R. D. O. చేతుల్లో పెట్టామని అంటున్నారు Fix చేసిన extent కంటె ఎక్కువ వున్న భూమినిగురించి తెలుపడానికి 90 రోజుల్లో

వరకు దరఖాస్తు పెట్టుకొనుటకు time ఇవ్వబడినది పెట్టకపోతే వెళ్లి మిగిలినది లాక్కొంటారు

మిస్టర్ స్పీకర్ తక్కువ భూమిని లాక్కొనడానికి వస్తారు

శ్రీమతి సి. అమ్మన్న రాజా దీనివలన రైతులు అనేక ఇబ్బందులు పడవలసి వస్తుంది అప్పారావుగారు చెప్పినట్లు ఇచ్చే compensation అయినా న్యాయముగా ఇస్తే బాగుంటుంది వారు అప్పులూ, ఆస్థులు . ఎక్కడ మాడడ ఋలేగు అని రొక్కం దొరగారు చెప్పారు అప్పులు విషయము కూడకుండా మిగిలిన భూమిని surrender చేయమంటున్నారు వారి అప్పులు ఏమిటి, ఆస్థి ఏమిటి అని ఆలోచించాలి జీతాలు వున్నవారికి అసలు భూములు లేకుండా చేయక వారికి వచ్చు జీతములు ఎంత అని చూసి వారికి భూములు వుంచిన బాగుంటుంది అనే వుద్దేశ్యము ఎక్కడాలేదు. కళా వెంకటరావుగారు Revenue Minister గా వున్నారు కాబట్టి commitments, responsibilities వారి స్వంతంవి లేవు కష్టసుఖాలు వారికి తెలియవేమో అని ఈ విధముగా మనవి చేస్తున్నాను

శ్రీ యస్. కె. లింగం (నందికొట్కూరు-రిజర్వ్డు) అధ్యక్షా, పేదవారియొక్క ఆర్థికస్థితి బాగుచేయుటానికి, వృత్తులు కల్పించటానికి ప్రభుత్వంవారు భూసంస్కరణలు తెస్తున్నారని గవర్నర్ గారు తమ ఉపన్యాసంలో చెప్పారు. వారియొక్క ఉపన్యాసం పత్రికలలో చదివి ఆంధ్రదేశంలో నూటికి తొంభయి మంది జనులు హర్షించారు కాని, మన ముఖ్యమంత్రిగారు, రెవిన్యూమంత్రిగారు "భూవసతికి ఉన్నటువంటి తారతమ్యాన్ని తీసివేయటానికి భూమి పరిమితిని పెట్టాముగాని బీద వారికి భూమి పంచటానికి కాదు" అని చెప్పారు "నూటికి 99 9 మందికి నష్టము, కష్టము కలుగనటువంటి బిల్లు ప్రభుత్వంవారు 1 పర్సెంటు వారికి మాత్రమే నష్టం కలిగేరీతిగా బిల్లు తెచ్చినందుకు మిగిలిన 99 9 పర్సెంటు వారు హర్షిస్తారు" అని శాసనసభ్యులు, ప్రభుత్వము తలంచకూడదని నేను మనవి చేస్తున్నాను. మొన్ననే మా రాయలసీమ పితామహుడు శ్రీ కల్లూరి సుబ్బారావుగారు తమ ఉపన్యాసములో చెప్పారు "లేనిపోనివి చెప్పి ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారు. భూమి ఇచ్చేదిలేదు పోయేదిలేదు. రేపు ఓట్లు అడగటానికి ప్రజానీకం వద్దకు వెళ్లినపుడు మనం మోసం చేశామని ప్రజలు అంటారు" అని వారు చెప్పారు ఈబిల్లువల్ల ఉపయోగం లేదని వారు అనుభవంతో చెప్పారు కేవలం కాగితంమీద ఉండడానికే యీభూసంస్కరణలబిల్లు ఉపయోగపడుతుంది అని నేను చెబుతున్నాను అందరికన్నా ముందు అమలు జరిపిన తెలంగాణా భూసంస్కరణలలోని సిద్ధాంతాలుగాని, ప్లానింగ్ కమిటీ చెప్పిన సిద్ధాంతాలుగాని యీ బిల్లులో లేవు ఈబిల్లులో ఇంకో పద్ధతి పెట్టారు. ఒక మనిషికి

,200రూ॥లు ఆదాయం ఉండాలనిఅంటున్నారు ఈనాడుసగటుమనిషిఆదాయం 27 రూపాయలు ఉన్నది ఒక పర్సెంటుకన్నా తక్కువ ఉన్న జనులకు మాత్రమే 6 వేలు 7 వేల రూపాయల ఆదాయం ఉన్నది ఇప్పుడు 27 రూ॥లు నికరాదాయం ఉన్నవారి యొక్క ఆర్థిక అభివృద్ధికి యీ ప్రభుత్వం ఏమి చేస్తున్నది అని అడుగుతున్నాను మాకు భూమి కావాలని మేము కోరడం లేదు మాకు తినటానికి తిండి, కట్టుకోడానికి బట్ట కావాలని కోరుతున్నాము ప్రభుత్వం చూపించే 1,200 రూ॥ లకు యీనాడు మనిషికి ఉన్న నికరాదాయం 27 రూ॥ లకు ఎంత తేడా ఉన్నదో చూడండి 27 రూ॥లు ఆదాయం ఉన్నవారియొక్క ఆర్థిక స్థితిని పెంచటానికి యీబిల్లులో ఏదైనా సదుపాయంకలుగజేశారా అంటే, లేదు ప్రభుత్వంవారు 38లక్షలఎకరాల బంజరుభూమిఉన్నది అంటున్నారు దానిని సక్రమంగా భూమిలేనివారికి ఇవ్వటానికి వెంటనే ప్రయత్నం చేయవలసి ఉన్నది రాజకీయబాధితులకు త్వరగా భూములు యిచ్చుటకు ఒక స్పెషల్ ఆఫీసరును వేసి, ఆసమస్యను సాల్వ చేశారు అదేవిధంగా యీ భూసంస్కరణలకు ముందు, యీ 32 లక్షల ఎకరాల బంజరు భూమిని పేదరైతులకు పంపకం చెసివుంటే అందరూ సంతోషించేవారు. నిన్న రమణయ్యనాయుడుగారు మాట్లాడుతూ, ఇక్కడ ఉన్నటువంటి 46 హరిజన యం ఎల్ ఏ లను సవాల్ చేశారు "మేము హరిజనులకు విద్య చెప్పిస్తున్నాము, అది చేస్తున్నాము, ఇదిచేస్తున్నాము" అని చెప్పారు నేను ఇప్పుడు వారికి సవాల్ చేస్తున్నాను మాకు రెండు ఎకరాల భూమి ఇవ్వండి. మాకు విద్య వద్దు, ఉద్యోగాలు వద్దు, ఏమీవద్దు ఇవాళ వారిని నేను కోరేది ఒక్కటే ఈ రోజు వారువచ్చి, మామాలపల్లెలో గుడిసెలో ఉండమనిచెప్పండి ఆబంగాళాలోమేము ఉంటాము, మాకు ఈరోజున రచ్చబండమీద కూర్చునే హక్కులేదు కుక్కలనుతీసు కొనివచ్చి రచ్చబండమీద కూర్చోబెడుతున్నారు. పెద్ద కవీశ్వరులు గాడిదను ఒక కామధేనువుగా వర్ణిస్తారు అట్లాగే ఇక్కడ మాట్లాడ నేర్చుకొన్నవారు "రైతాంగం రైతాంగం" అని అంటున్నారు. ఈబిల్లులో రైతులగురించి ఏమీలేదు కాబట్టి దయ చేసి ముందు వెంటనే 32 లక్షల బంజరుభూమిని పేదరైతులకు పంపకం చేస్తే బాగుం టుందని నేను మనవి చేస్తున్నాను

శ్రీ యం సత్యనారాయణరాజు (చీపురుపల్లి-జనరల్) అధ్యక్షా ఎట్టకేలకు ప్రభుత్వంవారు యీల్యాండ్ రిఫారమ్స్ బిల్లును తీసుకవచ్చారు సాంఘిక న్యాయాన్ని కలుగజేయటానికి, అధికాహారోత్పత్తిని సాధించటానికి భూసంస్కరణలు చాలా అవసరమన్న ఉద్దేశంతో, యీబిల్లు తీసుకరావటం జరిగింది. కాని ఆ రెండు ఉద్దేశ్యాలు యీబిల్లువల్ల కొనసాగేటట్లు కనుపించటంలేదు ఈబిల్లు చాలా విపరీతంగా ఉన్నదని అధికారపక్షసభ్యులు కూడ చెప్పారు. దురదృష్టవశాత్తు యీబిల్లులో రైతు అంటే ఎవరో నిర్వచనం చేయకపోవటం చాలా విచారకరమైన విషయము. రైతు,

భూస్వాములందు అని రెండు రకాలవారు ఉన్నారు యదార్థంగా భూమిని జీవనాధారంగా చేసుకొని ఉండేవాడు రైతు ఎక్కడో కూర్చొని, భూమిమీద వచ్చే ఆదాయాన్ని సెకండరీ ఇన్‌కంగా చూసుకొనేవాడు భూస్వాములందు భూమిని సాగుచేసుకొంటూ వ్యవసాయమే జీవనాధారంగా కలిగినవారు రైతులు అన్న విధంగా నిర్వచనం చేయకుండా, భూమిగలవారు అందరూ, (వారు ఎక్కడోవుండి, భూమిమీద వచ్చే ఆదాయం సెకండరీ ఇన్‌కంగా కలిగినవారుకూడ) రైతులుగా నిర్వచన చేయటంలో చాలా ప్రతిబంధకాలు ఉన్నవి కాని, భూమి జీవనాధారంగా కలిగినవారు మాత్రమే రైతులని నిర్వచనం చేయటం చాలా అవసరము సాంఘికన్యాయం కలుగజేయాలంటే, ఇతర ఆదాయాలమీదకూడ సీలింగ్ తీసుకరావలసిఉన్నది ఇవాళ, రైతులు, కూలీలు, ఉద్యోగులు, వ్యాపారులు మొదలైనవారంతా ఉన్నారు ఇవాళ కేవలం రైతుయొక్క ఆదాయానికే సీలింగు తీసుకరావటం, మిగతా ఆదాయాలమీద సీలింగ్ తీసుకరాకపోవటం చాలా విచారకరము.

ఇప్పుడు యీబిల్లుద్వారా ఒక్క వ్యవసాయ రంగము విషయములోనే సీలింగు పెట్టడము, రాష్ట్రములో ఉండే ఇతర ఆదాయముల మీదకూడ సీలింగుపెట్టక పోవడము విచారకరము ఈవిషయమును గురించి ముఖ్యంగా ప్రభుత్వం ఆలోచించవలసి ఉంటుంది పైగా, ఈసీలింగు అనేది క్రమేప తీసుకొని వస్తామని అంటున్నారు కాని ప్రభుత్వానికి అవసరమనితోచిన బిల్లులు ఒక్కసారిగా, వెంటవెంటనే తీసుకొనివచ్చి ప్యాసుచేయించుకున్నవి అనేకము ఉన్నవి ఉదాహరణకు ఒకటి చెబుతున్నాను Osmania University విషయములో ఇటీవలనే రాష్ట్రములోఉన్న యితర రెండు యూనివర్సిటీలను చేర్చి ఒకబిల్లును తెచ్చి త్వరత్వరగా ప్యాసుచేయించటానికి ప్రభుత్వం ప్రయత్నించలేదా? అదేవిధముగ యీసీలింగు విషయములోకూడ ప్రభుత్వము వెంటవెంటనే బిల్లును తీసుకొని రావడము అవసరమనే అంటున్నాను యూనివర్సిటీ బిల్లు మాదిరిగా దీనినికూడ తీసుకొని రాకపోవడము విచారకరముగ ఉన్నది ముఖ్యమంత్రిగారు సెలవిస్తూ కొన్నింటి విషయములో సీలింగు తీసుకొని రావడమంటే, అది మన ఇండియా రాజ్యాంగచట్టమునకే వ్యతిరేకమని అన్నారు ఇలాంటిది Constitution కు వ్యతిరేకమని అంటే, అదిసాంఘికన్యాయమునకు ప్రభుత్వం ఏవిధముగ కట్టుబడి ఉన్నదనిపిస్తుంది అంతవ్యతిరేకముగావుంటే, అప్పుడు రాజ్యాంగచట్టమును సవరించవలసిఉంటుందని ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికిచెప్పి మార్పించవలసి ఉన్నది ఇంతవరకు ఈవిషయమును గురించి ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని ఎందువల్ల హెచ్చరించలేదు? తరువాత మన దేశములో అయ్యేటటువంటి ఆహారధాన్యముల ఉత్పత్తి చాలదని ప్రతిసంవత్సరము సుమారు రెండు కోట్ల రూపాయల విలువగల ఆహారధాన్యాద్యులను విదేశాలనుంచి తెప్పించుకొంటున్నాము మనది పూర్తిగా వ్యవసాయదేశమని ప్రభు

త్వానికి తెలుసు ఉత్పత్తి ఎక్కువచేయాలని సలహా యిస్తున్నది ఇంతటి వ్యవసాయ దేశము మనకు ఉన్నప్పుడు, మనము ఉత్పత్తి అధికము చేసుకోటానికి వీలుకలుగజేసుకోకుండా, మాకు పంటచాలదని విదేశాలకు చెప్పి, అక్కడినుంచి మాకు మీధాన్యము కావాలి, సప్లయి చేయండి అనిచెప్పి, తెప్పించుకోవడము సిగ్గుచేటు అని అనిపించడము లేదా? మనకు యింత వ్యవసాయదేశము ఉన్నప్పుడు మనము ఏవిధముగా అడగగలము అని ఎవరైనా లజ్జపడుతున్నారా? ఇప్పటికి మనకు స్వరాజ్యమువచ్చి దాదాపు 10 సంవత్సరములు దాటిపోయినప్పటికినీ, మనకు చాలినంత ఆహారధాన్యాదులను పండించుకోటానికి తగిన సదుపాయములు చేసుకోలేక పోయినాము పైగా రెండుకోట్ల రూపాయల విలువగల ధాన్యమును విదేశాలనుంచి కొనుక్కోవలసి వస్తున్నదని, మనడబ్బు విదేశాలకు వెళ్ళిపోతున్నదని నేతనాయకులము, ప్రజాసేవకులము అని చెప్పుకునేవారు నిజముగ లజ్జపడవలసింకో? ప్రభుత్వము యీనాడు తెచ్చిన భూసంస్కరణల బిల్లును చూచి, ఇందులో సీలింగుచాలదని కొందరు, ఆదాయము చాలదనికొందరు చెప్పడము విచారకరము ఆదాయము విషయము ఒక్కటేకాదు మనము అందరము హిందూదేశము యొక్క గర్భములో పుట్టియున్నాము మనభారతదేశములో 40 కోట్ల మందిఉన్నారు. మన ఆంధ్రప్రదేశ్ లో మూడు కోట్ల జనాభా ఉన్నది ఇంతమంది ఉండినను ఆహారోత్పత్తిని అధికంగా చేయలేకపోతున్నామంటే నిజంగా సిగ్గుపడవలసినదే అందుకుచాలా విచారకరముగా ఉన్నది ఈజనాభాకు ఉన్నశక్తినంతా వృధా పుచ్చుతున్నామన్న మాటే కాబట్టి ఇకమీదటనైనను వ్యవసాయరంగముపై పుకు మనఅందరి దృష్టిమరల్చి మానవశక్తినంతయు mobilise చేసి ఆహార కొరతఅనేది మనదేశములో లేకుండా చేసుకోటానికి వీలుగా ప్రభుత్వము ప్రజలలో ఆసక్తి కలుగజేయటానికి ప్రయత్నించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను నేను ఈవిషయమును ఇతరుల ఆస్తి పంపకముకొరకు చెప్పడములేదు ప్రభుత్వముకూడ వ్యవసాయరంగమును వృద్ధిచేయటానికి తోడ్పడవలసిందిగా కోరుతున్నాను

శ్రీ పి శ్రీరాములు అధ్యక్షా, మనకు స్వాతంత్ర్యమువచ్చినతరువాత అనేక సంస్కరణలకు సంబంధించిన బిల్లులు వచ్చినవి దానికి తదనంతరము ఈరాష్ట్రములో భూసంస్కరణలను గురించిన బిల్లును ప్రతిపాదించటానికి అవకాశము చిక్కిన వెంకట్రావుగారు అభినందనీయులు ముఖ్యంగా ఇప్పుడు యీబిల్లులో ceiling fixation ను గురించినది ప్రధానమైన విషయము ఇది భూమిపైన లేకపోతే భూమిపైనవచ్చే నికర ఆదాయమును నిర్ణయించి, దానిపైన సీలింగు fix చేసేటందు మనము ముఖ్యంగా ఆలోచించవలసిన విషయము ఏమిటంటే, కేవలము భూమిపైనవచ్చే ఆదాయముమీదనే ఆధారపడి జీవించే రైతుకుటుంబాలలో సంతానఉత్పత్తి మీదకూడ సీలింగు ఏర్పాటు చేస్తూ యీబిల్లులో ఒకక్లాజును చేర్చియుంటే ఎంతో బాగాఉండేది ఇదిచాలా ముఖ్యమైనవిషయము దీనిని గురించి ప్రభుత్వం ఆలోచించినట్లులేదు కాని ఒక్కొక్క

కుటుంబములోని వారినందరినీ దృష్టిలో పెట్టుకొని సీలింగు నిర్ణయము చేసే దానికంటే, కుటుంబములో ఉన్న ప్రతివ్యక్తికి కూడ నికరముగా నెలకుగాని, సంవత్సరమునకుగాని ఇంత ఆదాయముఅని నిర్ణయము చేసేవిషయమును గురించి ఆలోచించిఉంటే బాగా ఉండేది కాని సంతానము కనేటటువంటివారి కష్టసుఖములను గురించి యీబిల్లు ప్రతిపాదించిన వెంకటరావుగారికి ఎక్కువగ తెలియక పోవచ్చు ఎందుకంటే వారికి ఇంత వరకు సంతానములేదు వారి జీవితకాలములో సంతానము వారికి కలిగే scope కూడా అంత కంటేలేదు అనే భావముతో నేను ఈవిషయము చెప్పవలసి వస్తున్నది

శ్రీ కె వెంకటరావుగారు గౌరవసభ్యులు శ్రీరాములుగారు నాకు ఇంత వరకు సంతానము కలుగలేదని అంటున్నారు నాకు ఒకకుమారుడు పుట్టి చనిపోయి నాడు అంతకంటే నేనేమి చెప్పలేను నాకు ఇప్పుడు సంతానములేదు, ఇక ముందు పుట్టబోరు, అనిఅంటే అంతవరకు మాత్రము నేను ఒప్పుకుంటాను

మిస్టర్ స్పీకర్ మొత్తముమీద ఎట్లాగైనా, ఇప్పుడు మీకు సంతానము లేదు గనుక, సంతానము కలిగినవారి కష్టసుఖములు మీకు ఎక్కువగ తెలియవని వారు అంటున్నారు

శ్రీ పి. శ్రీరాములు • అందువల్ల ఏకుటుంబములోనైనా వ్యక్తులు ఎంతమంది ఉన్నను ఆకుటుంబములో ఉన్న ప్రతివ్యక్తికూడ స్వతంత్రముగ జీవనము చేయుటానికి వీలుగా నెలకు ఇంత నికరాదాయముఅనిగాని, సంవత్సరమునకు అనిగాని నిర్ణయించి దానిపైన సీలింగు ఏర్పాటుచేసిఉంటే ఎక్కువ సమంజసముగా ఉండేది అదిచేసి ఉన్నట్లైతే, ఎవ్వరికిగాని, ఏతరగతి వారికిగాని అంతగా బాధఉండేదికాదని నా యొక్క నిర్దుష్టమైన అభిప్రాయమును వెల్లడిస్తున్నాను ఇంతేకాకుండా యీబిల్లును ప్రతిపాదించ దలచకముందే వ్యవసాయరంగములో ప్రస్తుతవ్యవస్థను అనుసరించి అనేక లోపాలు ఉన్నవని అవి చక్కపరచ వలసి ఉంటుందని వెంకటరావుగారు ఒప్పు కున్నారు ఈనాటి పరిస్థితులనుబట్టి రైతులోకములో నూటికి 70 మంది కుటుంబముల వారు ఉన్నారని అందరికీ తెలిసినవిషయమే. సాధారణముగా రైతుకుటుంబము లన్నీ వ్యవసాయము మీదనే ఆధారపడి జీవిస్తున్నారని ప్రభుత్వానికి తెలియకపోలేదు. వ్యవసాయము విషయములో ప్రభుత్వం విధిస్తున్న పన్నుల విధానములో మార్పుచేయ కపోవడము, వారు పండించే పంటలకు ధరల స్థిరీకరణ చేయకపోవడము, వ్యవసాయ పరికరములను, సరసమైనటువంటి ధరలకు వారికిసప్లయిచేయక బోవడము, ఇవి అన్నీ కూడా రైతులోకమును ముట్టడించి బాధిస్తూ అప్పులపాలు చేస్తున్నవి. ఇవి అన్నీ లోపములనే చెప్పవచ్చు ఈలోపములన్నిటినీ చక్కబరచిన తరువాతనే యీనాడు ప్రభుత్వం తెచ్చిన భూసంస్కరణలబిల్లును ప్రతిపాదించవలసియున్నది. ఇదిగాక ఆదా యముమీద సీలింగుతోపాటు, వారికి వ్యవసాయమునకు అవసరమయినటువంటి కనీస

సౌకర్యములుకూడ simultaneous గా చేసిఉంటే బాగాఉండేది ఈ లోపాలను సరిదిద్దటము ఎంతైనా అవసరమేనని చెప్పవచ్చు ముఖ్యంగా ఈబిల్లులో ఉదహరించి నట్లుగా యీసీలింగుకు అధికమించి ఉన్నటువంటి భూమిని R D O enquiry చెసి నిర్ణయించె surplus lands ను ప్రభుత్వమువారి స్వాధీనము చెయవలసి ఉంటుందని అన్నారు ఇదిచాలా అక్రమమైన విధానమని నాఅభిప్రాయము ఆభూములు ప్రభుత్వం యొక్క స్వాధీనము చేసేబదులు, ఆలాంటి నిర్ణయాధికారము R D O కు యిచ్చే బదులు land owner కే యిస్తే మంచిదనుకుంటాను సీలింగుకు అవసరమైన భూమిని land owner యే నిర్ణయించుకుని, మిగిలిన భూమిని అంటే ఏభూమి ఇవ్వవచ్చు అనేది తానే నిర్ణయించి వదలిపెట్టే అవకాశము land owner కే ఉండడము సమంజసము ఆ choice land owner కే విడచిపెట్టినట్లైతే, రైతులోకములోని ఆందోళన తగ్గించవచ్చు. R D O కు ఆఅధికారము ఇవ్వడము మంచిదికాదు ఈవిధానము సీలింగు ఏర్పాటుకు ఏవిధముగాను దోహదమివ్వదు ఈవిషయమును గురించి ముఖ్యంగా సెలెక్టు కమిటీవారు ఆలోచిస్తారని ఆశిస్తున్నాను

తరువాత grazing lands విషయము ఉన్నది మా ప్రాంతములో grazing lands అంటే బీడుభూములని అర్థము కేవలము డెల్టాఏరియాలో యీబీళ్ళు చాలాకొద్ది విస్తీర్ణములో ఉంటాయి అందువల్ల డెల్టాఏరియాలో అంటే మాగాణి ప్రాంతములో బీడుభూములు కొద్దిగానేఉన్నవి కనుక పశువుల మేతకు తగినంత భూమిని తప్పకుండా మినహాయించె ఏర్పాటు చెయవలసిన అవసరము ఎంతైనా ఉన్నది ఇప్పుడు బీడుగా ఉన్న భూములలోకూడా మంచి పంటలువేస్తే పండేటటువంటి భూములు ఉన్నవి ఆ భూములలోకూడ అవసరమునుబట్టి పశువులమేత కొరకు కొద్దిగా భూమిని బీడుగాఉంచి తక్కిన భూమిలో ఏ బుడవరియో, ఎలవరియో లేకపోతే ఏయితర పంటలో వెసి పండించడముకూడాకద్దు కొన్నిప్రదేశములలో ఇలాంటి పంటలువేసి, ఆదాయము వచ్చే వరకు వేచిఉండకుండా పశువులమేతకొరకు గడ్డినిపెంచి అదాయమును సంపాదించుకుంటున్నారు అందువల్ల బీడుభూములు మాప్రాంతములో చాలాకొద్ది విస్తీర్ణములోనే ఉంటున్నవి గనుక, ఈ భూములు తప్పనిసరిగా వారివారికి అవసరమునుబట్టి proportionate గా పశువులమేతకొరకు తగినంత భూమిని మినహాయింపు చేయవలసిన అవసరముకూడ ఉన్నది ఈవిషయమును గూడా సెలెక్టుకమిటీవారు ప్రత్యేకంగా గమనించగలరని ఆశిస్తున్నాను

శ్రీ పి. బాపయ్య [తిరువూరు] అధ్యక్షా, ఈ బిల్లు వ్యవసాయ భూములు కేవలము ఏకొద్దిమంది చేతులలోనో కేంద్రీకృతము కాకుండా తప్పించటానికి తయారుచేయబడినది. అంతవరకూ బిల్లుయొక్క ఉద్దేశ్యముమాత్రము నెరవేరిందని మనవిచేస్తున్నాను. ఈబిల్లును ప్రభుత్వము తీసుకుని రాబోతున్నదని ముందుగానే తెలి

యుటవలన సీలింగునకు మిగిలియున్న భూములు సర్దుబాటు చేయబడనవి ఇప్పుడు యీ బిల్లువలన రైతులకే ఎక్కువ లాభము కల్గుతుందని నేను మనవి చేయుచున్నాను గౌరవ సభ్యులు శ్రీ కృష్ణంరాజు బహదూర్ వారు, "మేము భూములను కొనుక్కున్నాము, మేము ఇతరత్రా సంపాదించుకుని భూములను కొనుక్కున్నాము" అని చెప్పారు. అది నిజమయినవిషయము కాని యిప్పుడు బిల్లులో ఉదహరించినట్లుగా ఒక నిర్దిష్టమైన సీలింగును ఏర్పాటు చేయకపోతే కొంతకాలమునకు గ్రామాలలో సన్నకారు రైతుల భూములన్ని యిలాంటి భూస్వాములు, ధనికవర్గమువారి చేతులలోకి పోకతప్పవు ఇకపోతే ఆగ్రామములోని రైతులని చెప్పబడేవారు గ్రామంలోని యిద్దరు, ముగ్గురు భూస్వాములకు కౌలుదారులుగానో వ్యవసాయ కూలీలుగానో చేరిపోయి వారి క్రింద పనిచేయక తప్పదు అలాంటి పరిస్థితి తప్పక ఏర్పడుతుందని నేను పూర్తిగా నమ్ముతున్నాను ఇలాంటి ధనికవర్గమునకు చెందిన భూస్వాములు గ్రామములో ఏ నలుగురో, ఐదుగురో ఉంటారు వారి చేతులలోనే భూములన్ని యుండిపోతాయి మిగతావారందరు భూమిలేనటువంటి వారవుతారు ఇలాంటి పరిస్థితి రాకుండా ప్రభుత్వం ఈబిల్లువల్ల ఆపుజేస్తున్నారు ఇది చాలా సంతోషకరమైన విషయము Land Act పుట్టకముందు భూములకు విలువలేనందువల్ల, గ్రామములలో అందరికీ భూములుండేవి క్రమేపి జనాభాకూడ పెరిగింది Land Act వలన భూములకు విలువ ఏర్పడింది ఆకారణమువలన చాల భాగము యీనాడు ధనికవర్గమునకు చెందిన భూస్వాముల చేతులలోనికి భూములన్ని పోతున్నవి మనది ఎక్కువగ వ్యవసాయ దేశము నూటికి 80 మందికిపైగా వ్యవసాయముమీద ఆధారపడి గ్రామాలలో జీవిస్తున్నారు ఇలాంటి వారందరు రైతులని చెప్పబడుచున్నారు వీరి చేతులలో కొద్దోగొప్పో భూములు వుండాలి కాని కొద్దిమందిఅంటే ఏ నలుగురో అయిదుగురో పెద్దభూస్వాములుండి వారిచేతులలో భూములన్నీ యుండడము అసమంజసము భూములు లేనటువంటి వారందరు యీ భూస్వాములవద్ద భూములు కౌలుకు తీసుకునో, పాలుకు తీసుకునో జీవనోపాధి గడుపుకొనుచున్నారు భూములు పోయిన కారణముచేత, వీరికి ఆర్థికపరిస్థితి పూర్తిగా పడిపోయింది అలాంటివారికి సంఘబలము ఉన్నను, ఆర్థికబలము ఎట్లాఉండగలదు? అందువల్ల వారిమాట గ్రామాలలో చలామణి కావడములేదు పేరుకు అధికసంఖ్యాకులు రైతులు గనుక పరిపాలన రైతులదని చెప్పబడుతున్నది గాని రైతులంటే గ్రామాలలోని ఏ ముగ్గురో నలుగురో భూస్వాములని మాత్రం మరచిపోగూడదు భూసంస్కరణలకు రైతు సంఘము వ్యతిరేకమంటే యీకొద్దిమంది భూస్వాములమాట చెలామణియే కారణం అంతేగాని రైతులు వ్యతిరేకమని చెప్పడం న్యాయంకాదు భూములు లేనటువంటి వారు భూమిని కౌలుకుకాని పాలుకుగాని తీసుకుని పంటలు పండిస్తే, పండిన పంటలో major portion భూస్వామందు తీసుకుంటున్నాడు. ఇంతగా కష్టపడి పండించిన రైతుకు

ఏమాత్రము మిగలకపోవడమువల్ల, ఆతడు తనకుటుంబపోషణకే ఎక్కువ బాధపడవలసి వస్తున్నది అలాంటిరైతు బలముగా ఉండాలనికోరితే, ఏవిధముగాఉండగలడు? రైతు లందరికీ సమానావకాశములు కలుగచేయుటకు యీబిల్లు ఎంతగానో ఉపయోగపడు తుందని నానమ్మకం ఈబిల్లులో చాలాలోపములుఉన్నవని చాలామంది గౌరవసభ్యులు చెబుతున్నారు అలాంటి లోపములుఅన్నీ సెలెక్టుకమిటీవారు పరిశీలించి సరిచేస్తారని ఆశిస్తున్నాను మన రెవిన్యూమంత్రి కళా వెంకటరావుగారుకూడ పేదరైతాంగ మునకు అనుకూలమగు మార్పులు బిల్లులో కలుగజేస్తారని నమ్ముతున్నాను

దీనిలో పచ్చికభూముల విషయం ఒకటి ఉన్నది ఇదివరకు ఎవరికైతే పచ్చిక బీళ్ళు ఉన్నవో వారికి ఈబీళ్ళు ఉంచడం సహజమే కాని పచ్చికబీళ్ళు లేకుండానే వంద ఎకరాలు, 200 ఎకరాలు వ్యవసాయం చెసుకుంటూ, ఆస్తి సంపాదించుకుంటూ ఉన్నటువంటివారికి ఈశాసనంవల్ల ప్రత్యేకంగా పచ్చికబీళ్ళు సంపాదించుకోడానికి సీలింగుపైన అవకాశం కలుగుతుంది అటువంటి అవకాశం లేకుండా చూడవలసిందని మనవి చేస్తున్నాను

Compensation విషయమై ఒక clause పెట్టారు మన ప్రభుత్వం యిచ్చే టటువంటి compensation ఏ భూములకు ఎంత యివ్వబడుతున్నదో ఆమొత్తం భూములు ఎవరికి allot చేస్తారో వారిదగ్గరనుంచి రాబట్టబడునని యున్నది అటు వంటప్పుడు ఒకరైతు దగ్గర 10 రెట్లు యిచ్చేటటువంటి భూములు, ఒకరైతుదగ్గర 8 రెట్లు యిచ్చేటటువంటి భూములు, ఒక రైతుదగ్గర 5 రెట్లు యిచ్చేటటువంటి భూములు ప్రభుత్వం తీసుకుంటుంది ఆయా భూములమీద ప్రభుత్వం యిచ్చేటటు వంటి compensation, భూమి allot చేయబడిన వారిదగ్గరనుంచి వసూలుచేసేటట్లై తే ఒకేరకమైన భూములు ఒకరికి ఎక్కువకు, ఒకరికి తక్కువకు ఇవ్వవలసి వస్తుంది కాబట్టి ఆవిషయం ఆలోచించవలసిందని మనవి చేస్తున్నాను

Land Mortgage Bank కు భూములు తాకట్టుపెట్టి అప్పులు తీసుకున్నవారి విషయంలో ఆ Bank కు తిరిగి డబ్బు ఎట్లా వస్తుంది? ఏవిధంగా వస్తుంది అనేది కూడా Sub-committee వారు ఆలోచించాలి

మాజీ జమిందార్లు, ముఖాసాదార్లు గ్రామాలలో ఉండేటటువంటి బంజరు భూములు, communal lands, పోరంబోకు భూములు, అన్నికూడా తమ స్వంత భూములు అనిచెప్పి Settlement వారిదగ్గర పిటీషను పెట్టి వారు refuse చేస్తే Tribunal దగ్గర appeal చేశారు Tribunal దగ్గర అటువంటి అప్పీళ్ళు చాలా యున్నవి ఒకవేళ Tribunals ఆ భూములన్నిటినీ ఆయా జమిందారులకు, ముఖా సాదార్లకు యిచ్చివేసినట్లయితే ceiling లో ఆభూములు వస్తాయో, రావో, ఆవిష

యంకూడా Select Committee లో గా॥ వెంకటరావుగారిని బాగా ఆలోచించ వలసిందని నేను కోరుతున్నాను

శ్రీ ఎన్. పెద్దన్న (ఖమ్మం – రిజర్వుడు) . అధ్యక్షా, భూసంస్కరణల బిల్లు రాకముందు వ్యవసాయ కూలీలు, మధ్యతరగతి రైతులు ఎంత సంతోష పడ్డారో ఆసంతోషమంతా యిప్పుడు గాలిమేడలలాగ కూలిపోయింది ఇకముందు భూసంస్కరణలు వస్తాయి భూస్వాముల భూ కమతాలకు ceiling పెట్టి మిగిలినటువంటి భూమిని పేదరైతులకు, వ్యవసాయ కూలీలకు పంచియిస్తారనేఆశ చాలా ఉండేగి కాని ఈ భూసంస్కరణల బిల్లు చూచిన తరువాత అసలు ఆభూమి భూస్వాములకే సరిపోయేటట్లులేదు మంత్రిగారు చెప్పినప్పుడు దాగాపు 30, 40 లక్షల ఎకరాలకన్నా యింకా ఎక్కువగానే ఉన్నది కాని అంత భూమి ఎక్కడిది ? చెట్లక్రింద, గుట్టలక్రింద, పర్వతాలక్రింద ఉన్నటువంటి భూమినంతా లెక్కవెస్తే రావచ్చు. కాని సాగుకు లాయకీ అయినటువంటి భూమిమటుకు ఎక్కడా కనబడడం లేదనే నా అభిప్రాయం. ఈవిధంగాఉన్న భూమిని భూసంస్కరణల రూపంలో తీసుకురావడంవల్ల పేదరైతులు, వ్యవసాయ కూలీలు పెట్టుకున్న ఆశలన్నీ అడియాస లైపోయినవి పైగా, నిన్న, మొన్న మాట్లాడినటువంటి గౌరవ సభ్యులు కొంతమంది "దీనివల్ల వ్యవసాయ కూలీలు, పేదరైతులు లాభం పొందుతున్నారు గాని మేమేమీ లాభం పొందడంలేదు; దీనివల్ల మాకే నష్టం ఉన్నదనే" అభిప్రాయంకూడా వెలిబుచ్చారు వ్యవసాయకూలీలు ఏరకంగా లాభం పొందుతున్నారు, భూస్వాములు ఏరకంగా నష్టం పొందుతున్నారు అని ఆలోచించే సందర్భంలో నేనొక ఉదాహరణ చెబుతాను

మా ఖమ్మంజిల్లాలో తల్లంతడు area లో ఒక భూస్వామి ఉన్నాడు పేరు చెప్పడం అవసరంలేదు. అతను తనదగ్గర ఒక వ్యవసాయ కూలీని పాలేరుగా ఉంచుకొన్నాడు అతనికి సంవత్సరానికి 12 బస్తాల జొన్నలు జీతంగా యిస్తాడు అవి మార్కెట్టులో అమ్మితే 300 రూపాయలకన్న ఎక్కువ రావు తెల్లవారుఝామున 4 గంటలకు పొలంవెళ్ళి రాత్రి 11 గంటలకు యింటికి చేరుతాడు కర్మంచాలక ఎప్పుడైనా యింటిదగ్గర ఉంటే ఆజమిందారుముందు అతని వీపు విమానంమోత మ్రోగిందన్నమాటే ఈరకంగా అష్టకష్టాలుపడి రోజుకు 20 గంటలు పొలంలో పనిచేస్తూ, పొలం కాపాడుతూ, వర్షం వస్తున్నప్పటికి కొక్కరచాపలు వేసుకొని కూర్చుని పండించిన ధాన్యాన్నంతా అమ్ముకొని అమెరికన్, ఇంగ్లీష్ నమూనా మోటార్లలో సంవత్సరానికి 10 సార్లు పట్టణాలలో తిరిగి స్వైర విహారంచేస్తూ నష్టాలు వస్తున్నాయి అంటే దానికి బాధ్యుడు వ్యవసాయ కూలీయా? అదను ప్రకారం వర్షాలు కురవక పంటలు పండకపోతే దానికిబాధ్యుడు వ్యవసాయకూలీయా? లేకపోతే

ప్రభుత్వం ప్రాజెక్టులనుండి సక్రమంగా నీరు అందించలేకపోతే దానికి బాధ్యుడు వ్యవసాయ కూలీయా? వీటన్నిటినిబట్టి మాసుకున్నట్లయితే దేనికోసం యింతకష్టపడి భూస్వామికి సేవచేస్తున్నాడు? కొంతమంది గౌరవ సభ్యులు "ఆఖరికి బ్రతికేం రాడో, దొంగతనాలుచేసో, ఏదోరకంగా మాకంటె వారే లాభం పొందుతున్నారు" న్నారు 20 గంటలు కష్టపడి పని చేసే టటువంటి వ్యవసాయ కూలి లాభం పొందుతున్నాడు అంటే దానిని దొంగతనం అనవలసివచ్చినది 20 గంటలు పని చేయాలి దొంగతనం చేయాలి కాని వందలు, వేల ఎకరాలు భూమి సంపాదించిన భూస్వాములు యింతకంటె అపసవ్యమైన పనులు చేశారనేగోల బైలుదేరింది వీరు కూడ స్వయంగా తమభూములను దున్నుకొని కష్టపడి పనిచెయాలంటే భూనులమీద ceiling పెట్టినట్లుగానే వ్యవసాయ కూలీలకు పని limit పెట్టాలి పరిశ్రమలలో పనిచెసేటటువంటి కార్మికుడు 8 గంటలు ఎట్లాపనిచేస్తున్నాడో అట్లాగే వ్యవసాయ కూలికూడా 8 గంటలు పనిచేయాలి ఆవిధంగా చెసినప్పుడే భూస్వాములు తప్పని సరిగా అరకలు పట్టుకొని తమభూములను తాము దున్నుకోక తప్పదు నష్టం ఎట్లా వస్తోందో, లాభం ఎట్లా పొందుతానో, 10 సార్లు కార్లమీద ఢిల్లీ మొదలైన పట్టణాలకు ఎట్లాపోతారో అప్పుడుగాని వారికి అర్థంకాదు అందువల్ల భూములకు సీలింగు పెట్టినట్లుగా వ్యవసాయ కూలీలకు పని limit పెట్టాలని మనవి చేస్తున్నాను

(*Srimathi T Lakshmikanthamma in the Chair*)

శ్రీ బి రత్నసభాపతి [బద్వేలు] అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి బిల్లుపైన 4 రోజులనుండి సుదీర్ఘమైన చర్చ జరిగింది ఇప్పటికే చాలమంది రెండు పక్షాలనుండి మాట్లాడారు. దేశంలో భూసంస్కరణలు కావాలనే ఉద్యమం మొట్టమొదలు 1917 వ సంవత్సరంనుంచి బైలుదేరింది U P. రాష్ట్రంలో ఉన్నటువంటి రైతు సమస్యలను అప్పుడున్నటువంటి బ్రిటీష్ప్రభుత్వం పరిశీలన చేయాలనే ఉద్దేశ్యంతో Edwin Samuel Montague అనే అతనిని నియమించారు వారు అక్కడ పర్యటన చేసే సందర్భంలో కాంగ్రెసు ఉద్యమాన్ని నడిపేటటువంటి కాంగ్రెసునాయకులంతా అప్పుడున్నటువంటి సమస్యలను వారికి తెలియచేయడానికి ప్రయత్నం చేశారు కాని ఆ అవకాశం ఆ రోజుఉద్యమాన్ని నడిపేటటువంటి నాయకులకు బ్రిటీష్ ప్రభుత్వం యివ్వలేదు. ఆర్థికవ్యవస్థను, భూమికి సంబంధించిన వ్యవస్థనుమార్చాలనే ఉద్దేశ్యాలు, ఆశయాలు వారికి లేకపోయినప్పటికీ కనీసం represent చేసుకోడానికి కూడా అవకాశం దొరకలేదు. అందువల్ల ఆ రోజునుండి కాంగ్రెసుఉద్యమానికి కేవలం రాజకీయ స్వాతంత్ర్యమే కాకుండా రాజకీయ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆర్థిక వ్యవస్థను ఏ విధంగా తీర్చిదిద్దాలనే ఆలోచనకూడా కలిగింది 1935వ సంవత్సరంలో బొంబై రాష్ట్రములోను, మిగతా రాష్ట్రాలలోను సర్దార్ వల్లభాయ్ పటేల్

నాయకత్వం క్రింద రైతాంగం ఒకవిధమైనటువంటి ఉద్యమాన్ని లేపింది తరువాత లాహోరు కాంగ్రెసు సమావేశం మొదలుకొని స్వాతంత్ర్యం వచ్చేంతవరకు కాంగ్రెసు పార్టీ ఆ ఉద్యమానికి ఒక ఆర్థికప్రణాళికనుకూడా తయారుచేయడం జరిగింది

ఈ నాటికి 40 సంవత్సరాలనుంచి బ్రిటీషువారి హయాములో అయితేనేమి, తరువాత కాంగ్రెసువారి ఆధ్వర్యం వచ్చిన తరువాతనైతేనేమి భూమికి సంబంధించినంతవరకు సంస్కరణలు జరగాలనే ప్రచారం, సంచలనము, ఒక విధమైన ఆ కాంక్ష రైతులలో కలిగింది దాని ఫలితంగా, ఇప్పుడు రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు యీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో యీ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది ఈ సందర్భంలో మనము ఒక విషయమును గమనించవలెయున్నది ఇప్పటికి 11 సంవత్సరాలనుంచి కాంగ్రెసుప్రభుత్వం పరిపాలన సాగిస్తున్నది అప్పటినుంచీ భూమి దున్నేవారికి, ప్రభుత్వానికి మధ్యఉన్న మధ్యవర్తులనుతీసేసి, దున్నేవారికే భూమి చెందాలనే స్లోగన్ దృష్టిలో పెట్టుకొని మొట్టమొదటగా జమిందారీ ఎబాలిషన్ ఆక్టు తీసుకువచ్చారు అప్పుడు ఎస్టేట్సునుకూడా ఎబాలిష్ చేయాలనే ఉద్దేశం ఉన్నది కాని 1948 వ సంవత్సరములో జమిందారీ ఎబాలిషన్ ఆక్టు పాస్ అవ్వడంతో ఎస్టేటులను తప్పించి జమిందారీలను మాత్రమే ఎబాలిష్ చెయగలిగాము జమిందారీలకు, ఎస్టేటు టెనూర్లకు ఒకేవిధమైన పద్ధతులు ఉన్నప్పటికీ వాటిని రెండుగా విభజించడంవల్ల యీ నాటికికూడా ఎస్టేట్ టెనూర్‌ను సరిగా పరిష్కరించలేక పోవడానికి కారణం అయినది అనేక లీగల్ కాంప్లికేషన్సు వచ్చాయి కొంత ప్రెషర్, కొన్ని ఇంటరెస్ట్సు కూడా తీసుకురావడం జరిగింది కాంప్రహెన్సివ్‌గా ఇందులో ఉన్న ఫాక్టర్సునన్నిటిని సమానంగా, సావకాశంగా పరిశీలించడానికి ఒక బిల్లు తీసుకురావాలి లేకపోతే ఈ సమస్య పూర్తిగా తెగదు పైగా దీనివల్ల వచ్చే ఇక్కట్టులుచాలా ఉంటాయి జమిందారీ ఎబాలిషన్, ఎస్టేట్సు ఎబాలిషన్ లకు సంబంధించిన అనుభవము మనకు ఉన్నది గొప్ప అనుభవముగల శ్రీ వెంకటరావుగారు అగ్రికల్చరులోఉన్న ఇన్‌కంను పరిమితం చేయడానికి బిల్లు తెస్తున్నట్లు, ఇంకా 11, 12 బిల్లులు తేబోతున్నట్లుకూడా చెప్పారు దీనివల్ల, ఎన్ని ఇక్కట్టులువస్తాయో ఆలోచించమని వారికి మనవి చేస్తున్నాను ఈ బిల్లుకు సంబంధించినంతవరకూ ప్రతివారు టెక్నికల్ దృష్టితోనో, ఎకానామిక్ దృష్టితోనో, మరోదృష్టితోనో ఆలోచిస్తున్నారు కాని, ఈ నాడు భూమికి సంబంధించినంతవరకు భూమి సంబంధాలకు సంబంధించినంతవరకు టెక్నికల్, లీగల్ ఎకనామిక్ దృష్టులతో ఆలోచించి లాభం లేదు అసలు వ్యవసాయంపై ఆధారపడిఉన్నవారిలో నాలుగు ఇంటరెస్ట్సు ఉన్నాయి (అగ్రికల్చరల్ లేబర్) వ్యవసాయ కూలీలు, ఒక ముఖ్య భాగంగాఉన్నారు ఇందులో ఆంధ్ర ప్రదేశ్ లోని జనాభాలో 57 లక్షలమందిఉన్నారు వీరిజీవనప్రమాణం సంగతి చూస్తే చాలాదారుణంగాఉన్నది ఆల్ ఇండియా లెక్కలనుబట్టిచూస్తే, వారికి సాలీ

నా 455రూ॥లు ఆదాయం ఉన్నట్లు కనిపిస్తోంది సాలీనా వారికయ్యే ఖర్చు 464రూ॥లు
సాలీనా ఒక కుటుంబానికి 140 రూపాయల అప్పు వస్తోంది కుటుంబంలోని పిల్లలకు
పెద్దవారు మిగిల్చేది ఏమిటి అంటే అప్పు 145 రూపాయల అప్పు మిగులుతున్నట్లు
తెలుస్తున్నది పెసెంట్సు యీ పరిస్థితిలో ఉన్నారు టెనెంట్సుకూ, భూకా
మందుకు ఉన్న రిలేషన్సును సరైన పద్ధతిలో రెగ్యులేటు చేయలేక పోతున్నాము
దానికి వేరేబిల్లు తెస్తామంటున్నారు కౌలుదారులని మా ప్రాంతంలో ఉన్నారు
వారినే సర్కారు జిల్లాలలో పాలేరులంటారు ఇక్కడ వారిని ఏమి అంటారో
నాకు తెలియదు వారికి యేపేరు ఉన్నా, వారికీ, భూకామందులకూ ఉన్న సంబం
ధాలనూ ఏ చట్టం మూలంగాకూడా రెగ్యులేటు చేయలేదు ఇక చిన్న చిన్న కమ
తాలవారు ఉన్నారు ఈ నాలుగు తరగతులవారికి సంబంధించి, కాంప్రహెన్సివ్
బిల్లు తీసుకురాకపోవడం జరిగింది వ్యవసాయానికి ఉపయోగపడే భూమికూడా యీ
విధంగా విభజింపబడింది లాండ్ సెన్సస్ ప్రకారం ఆంధ్ర యేరియాకు సంబం
ధించినంతవరకు నాదగ్గర ఫిగర్సు ఉన్నాయి 24,00,600 మందికి ఒక కోటి
ఎకరములకు పైబడిన భూమి ఉన్నది 192 వేలమందికి 88 లక్షల ఎకరాల భూమి
ఉన్నది 24 లక్షల ఎకరాలు లాండు లార్డ్సు చేతిలో ఉన్నది ఈవిధంగా డిస్పా
రిటీ ఎక్కువగా ఉన్నది ఈ వ్యవహారాన్ని యీనాడు సంస్కరించాలని మనం
ప్రయత్నిస్తున్నాము ప్లానింగు కమీషనువారి సూచనలను దృష్టిలో పెట్టుకొని యీ
బిల్లు తయారుచేశాము అని ఈబిల్లుయొక్క ఆబ్జెక్ట్సు అండ్ రీజన్సులో చెప్పినారు లాం
డ్ రిఫారమ్స్‌కు సంబంధించినంతవరకు ప్లానింగ్ కమీషన్ వారి సూచన -

"Firstly, to remove such impediments upon agricultural productions as arise from the character of the agrarian structure and secondly, to create conditions for evolving, as speedily as may be possible, an agrarian economy with high levels of efficiency and productivity These aspects are inter-related, some measures of land reform bearing more directly on the first aim, others to a greater extent on the second" అని

ఇది వారు చేసిన సూచనలలో ముఖ్యమైనది దీనిని దృష్టిలో పెట్టుకొని
ఇప్పుడు భూమి, భూసంబంధాలకు సంబంధించి వున్న వ్యవస్థను ఏ విధంగా మార్చ
డానికి వీలుంటుంది మార్చితే ఉపయోగంగా ఉంటుంది అనే విషయాన్ని ఆలోచించ
వలసియున్నది కాని యిప్పటి బిల్లు ఉద్దేశం ప్రకారం ఇది ఏ విధంగా కూడా ఉప
యోగపడదని తెలుస్తున్నది శ్రీ వెంకటరావుగారు అప్పుడప్పుడు ఇచ్చిన స్టేటు
మెంటుల ప్రకారంగాని, అసెంబ్లీలో చేసిన ప్రకటనల ప్రకారంగాని, యీ వ్యత్యా
సాలను తీసే వ్యవహారం వారి ఉద్దేశ్యంలో ఉన్నట్లు ఎక్కడా కనిపించదు సీలింగును

21st August, 1958]

గురించి, గరిష్ట పరిమితిని గురించికూడా ప్లానింగు కమీషనువారు తెలియ జేశారు ఫిటిక సంబంధించినంతవరకు ప్లానింగు కమీషను చేసిన సూచనలకు, యీ బిల్లులో సూచించిన వ్యవహారానికి చాలా తేడా వున్నది ఇప్పుడు మన బిల్లులో నికరాదాయమును దృష్టిలో పెట్టుకొని, దానిని ఆధారంగా తీసుకొని 5100 రూపాయలు గరిష్ట పరిమితిగా తెలియ జేశారు ఈ నికరాదాయమును నిర్ణయించినందువల్ల ఏ సూచనల ప్రకారం ఏవిధంగా ఉపయోగపడుతుందో, ఏ విధంగా లాభకరంగా వుంటుందో ప్రభుత్వంవారు తెలియ జేయాలి ఈ విషయాన్ని ఇప్పుడు మంత్రిగారు క్లారిఫై చేయాలి మన దేశంలో భూసంస్కరణలు [illegible] వారు ప్రవేశపెట్టిన బిల్లులలో నికరాదాయమును తీసుకోలేదు ప్లానింగు కమీషనువారి శిఫార్సులలో కూడా నికరాదాయమనే మాట ఎక్కడాలేదు ఎక్స్టెంటునుగాని (extent), స్టాండర్డు ఏకర్ నుగాని ఆ ఏరియాను దృష్టిలో పెట్టుకొని గరిష్ట పరిమితి ఏర్పరచడానికి ప్రయత్నం చెయ్యాలన్నారు. దానికి వారు రెండు శిఫార్సులు చేశారు.

"In the First Five Year Plan it was suggested that for this and other purposes multiples of what may be regarded as a 'family holding' in any given area may be used A family holding may be considered from two aspects, namely, (a) as an operational unit and (b) as an area of land which can yield a certain average income. In the Firt Five Year Plan, a 'family holding' was described as an area equivalent, according to local conditions and under existing conditions of technique, either to a plough unit or to a work unit for a family of average size working with such assistance as is customary in agricultural occupations "

రెండవ ప్లానుకు సంబంధించినంతవరకు వారు చేసిన శిఫార్సులు ఇవి -

"In carrying out any large scheme of land reform, differences in quality of land have to be reduced to some common measure Following the experience gained in the resettlement of displaced persons in Punjab and Pepsu, where more than half a million families were settled about 5 million acres of land with due regard to the rights and quality of land abandoned by them in Pakisthan, States were requested to work out suitable formulae for 'Standard acres."

ఈవిధముగ రెండు రకాల సలహాలు యివ్వబడినవి మొదటిది ఏమంటే operation units ను ఆధారముగా చేసుకొనమన్నారు. రెండవ రకము area ను ఆధారముగా తీసుకొనవలసి ఉంటుందని చెప్పడము జరిగింది 'అది లేనప్పుడు standard acre తీసుకొనమని సలహా యిచ్చినారు 10 ఎకరములు అంతకంటె పైబడి భూమి వున్న వారియొక్క census తీసి ఒక ordinanceను గాని, లేదా ఒకG O ను గాని pass చేయవలెనని చెప్పినారు ఆ విధముగా మన area లో revenue collect చేసినారు ఆ statistics మన దగ్గర ఉన్నాయి ఈ మూడు పద్ధతులను వదులుకొని కేవలము నికరాదాయమును ప్రాతిపదికగా తీసుకొని సీలింగు నిర్ణయించడము వలన వచ్చిన లాభమేమియు ఉండదు. ఈ పద్ధతి economy observe చేయడానికి గాని, లేక social justice ను ఆశయముగా పెట్టుకొని దానిని నెరవేర్చడానికి గాని ఉపయోగపడదు మరి, యీ 3 వ పద్ధతి యేవిధముగా ఉపయోగకరముగ ఉంటుదో కూడ మంత్రిగారు clarify చెయలేదు వారు, సీలింగు 5,400 రూపాయలు నికరాదాయముపై ఉంటుందని మాత్రమే చెప్పినారు ఈ 5,400 రూపాయలు నికరాదాయము వచ్చే భూమి 5 గురు వ్యక్తులు గల కుటుంబమునకు పరిమితము చేయ బడిన దనే చెప్పినారు. గాని, అది చేయడములో యే procedure ను adopt చేసినారో వివరించి చెప్పలేదు నికరాదాయమును ప్రాతిపదికగా తీసికొని ఏ రాష్ట్ర ములో కూడ యీ గరిష్ట పరిమితి నిర్ణయించబడనందువల్ల ఆ రాష్ట్రములలో యిటువంటి పరిస్థితి యేర్పడలేదు.

శ్రీ కె వెంకటరావు - ఏ రాష్ట్రములోనూ యిటువంటి పరిస్థితి యేర్పడ లేదంటే అచ్చట యీ సంస్కరణలు యింకా అమలులోనికి రాలేదు,

శ్రీ బి. రత్న సభాపతి - వారు యే procedure adopt చేసినారో తెలియజేయలేదు కాబట్టి యీ పరిస్థితులు యేర్పడినవి

శ్రీ కె. వెంకటరావు - అన్ని విషయములు సమగ్రముగా పరిశీలించి యీ పరిమితిని పెంచినాము

శ్రీ బి. రత్నసభాపతి - Arbitrary గా యీ సీలింగును నిర్ణయించి నారు. ఈ సంస్కరణలవల్ల ఒక లక్ష ఎకరములు భూమి మాత్రము పంచడానికి available అవుతుందని మంత్రిగారు చెప్పినారు Planning Commission సూచనలను మాత్రప్రాయముగా నైనా తీసుకొనకుండా యీ సంస్కరణలు ప్రవేశ పెట్టి నందుచేత యీ బిల్లును నేను, నా పార్టీవారు ఆమోదించలేకుండా ఉన్నాము మా పార్టీకి సంబంధించినంతవరకు యీ 5,400 రూపాయలు సీలింగుగా పెట్టినందు

వల్ల చాలా చిక్కు పరిస్థితులు, ఇబ్బందులు వస్తాయని Select Committee వారికి, ప్రభుత్వము వారికి మనవి చేస్తున్నాను ఈ విషయములో ప్రతి గ్రామములో ఉండే భూముల వివరములు వాటిపై వచ్చే నికరాదాయము మొదలగు వివరములను collect చేయడానికి ప్రత్యేకముగా ఒక బోర్డును ప్రభుత్వము అదనపు ఖర్చుతో నియమించవలసి వుంటుంది ఈ enquiry వల్ల యీ సంస్కరణలు అమలులోనికి రాకుండా చాలా ఆలస్యము అవుతుంది ఈ సంస్కరణల వల్ల rural areas లో ఎక్కువ మార్పులు రాకుండా Planning Commission వారి ఆశయాలు నెరవేర కుండా యీ సంస్కరణలు నిరర్థకమై పోగలవు ఇప్పుడున్న లెక్కల ప్రకారము standard acre ను basis గా చేసుకొని యీ సంస్కరణలను మారిస్తే తప్పకుండా మన ఆశయాలు నెరవేరగలవు. Rural areas లో ఉన్నటువంటి వ్యత్యాసాలును, agricultural sector లో ఉన్న వ్యత్యాసాను తొలగించడానికి అవకాశము యేర్పడు తుందని Select Committee వారికి మనవి చేస్తూ standard acre basis పై యీ బిల్లును పరిశీలించాలని మనవి చేస్తున్నాను. గత September 1957 లో ఒక ordinance ను గవర్నరుగారు జారీచేసి యున్నారు 20 ఎకరములకు పైగా భూమి వున్నవారు తమ భూవసతి వివరములును ప్రభుత్వమునకు అందజేయవలె నని order జారీచేసినారు అప్పటినుంచి కూడా ఎక్కువ భూములున్నవారు తమ భూమిని పంప కాలు చేసి, ప్రభుత్వ సీలింగు పరిధినుండి తప్పించుకొనే యేర్పాట్లు అన్ని చేసుకున్నా రని చెప్పుతున్నాను. ఈవిషయమును నేను ప్రత్యేకించి చెప్పవలసినవసరములేదు. Malafide transfers, transactions ను అపుడల చేయించుటకై "with retrospective effect" అని సంస్కరణలలో నిర్వచించవలసినదని Planning Commission వారు అన్నిరాష్ట్ర ప్రభుత్వములకు సూచించి యున్నారు. Planning Commission వారు "Whichever course is adopted, it is important that suitable action should be taken in respect of malafide transfers of land If individual holdings are taken as the basis for the enforcement of ceilings, there would be greater scope for mala-fide transfers and special measures would need to be devised to deal with the problem It is necessary that each State should give urgent attention to the fact of mala-fide transfers made during the past 2 or 3 years with the intention of circumventing ceilings on holdings, and should consider action needed to terminate such transfers in the immediate future" అని చెప్పారు ప్రతి రాష్ట్రములో కూడ యీ భూమి పంపిణీ జరిగే అవకాశ మున్నది కాబట్టే యీ సూచనను Planning Commission వారు చేసియున్నారు. కేరళ లోని ప్రభుత్వము with retrospective effect అమలులోనికి వచ్చే విధముగా

బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది కాని ఆంధ్ర ప్రదేశ్‌లో మన ప్రభుత్వము అటువంటి provision ఏదీ యీ బిల్లులో చెయలేదు మంత్రిగారు లక్ష ఎకరములు భూమి పంచడానికి మిగులుతుందని చెప్పినారు గాని నాకు తెలిసినంతవరకు అది exaggerated figure అని చెప్పుతున్నాను ఏ రోజున ప్రభుత్వము తన భూసంస్కరణలు policy ని బహిర్గతము చేశారో ఆ నాటినుంచి కూడ పెద్దపెద్ద భూస్వాములు తమ భూమిని చక్కబెట్టుకొన్నారు అందుచేత ఒక సెంటు భూమి కూడ మిగలడానికి అవకాశము లేదని మనవి చెస్తున్నాను మరియు, gardens, orchards క్రింద యీ బిల్లులో కొన్ని మినహాయింపులు జరుపబడినవి Gardens పై ఎంత ఆదాయము వస్తున్నప్పటికిని ceiling పరిధిలోకొన్ని మినహాయింపులు చేయబడినవి సామాన్యముగా gardens, orchards పరిసర ప్రాంతములో పండే యితర పంటలుపై వచ్చే నికరాదాయము యీ gardens పై వచ్చే ఆదాయము సమానముగానే ఉంటుందని పరిగణింపవలసి ఉంటుంది ఇన్ని మినహాయింపులు జరుగుతున్నప్పుడు యిది యేవిధముగా land reforms బిల్లు అనిపించుకుంటుందో చెప్పవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను నిజముగా land reforms కు సంబంధించినంతవరకు agricultural sector లో ఉన్న వ్యత్యాసములను సాధ్యమయినంత వరకు తగ్గించి ఒక సాంఘిక న్యాయాన్ని చేకూర్చడమే Planning Commission వారియొక్క ఆశయము. ఉదాహరణకు మా ప్రాంతములో విస్తారముగా నారింజ తోటలు, మామిడి తోటలు కలవు. ఆ ప్రాంతములో citrus industry చాలా ఎక్కువగా ఉన్నది వాటిపై వచ్చే ఆదాయము సామాన్య పైరులపై వచ్చే ఆదాయముకన్న రెట్టింపు ఉంటుంది. Citrus పైరుకు సంబంధించినంతవరకు ఎక్కువ కృషి చేయకుండానే ఎకరానికి 5 లేక 6 వేల రూపాయలు income వచ్చే పరిస్థితు లున్నవి మామిడి చెట్లను ఎందుకు పనికిరాకుండా ఉన్న భూములలో వేస్తున్నారు. అలాగ వేసినప్పటికిని వాటిపై ఎక్కువ ఆదాయము వచ్చుచున్నది

శ్రీ డి కొండయ్య చౌదరి ఎకరముపైన 5 వేల రూపాయలు ఆదాయము ఎక్కడ వస్తున్నది ?

శ్రీ బి. రత్న సభాపతి Citrus industry కి సంబంధించినంత వరకు మా ప్రాంతాలలో వస్తున్నది. ఆ ప్రాంతాలకు వచ్చి చూడవలసినదిగా వారిని కోరుచున్నాను ప్రభుత్వమువారు కూడ ఆ ప్రాంతములో పరిశోధనలు జరిపించుచున్నారు నేను చెప్పిన పై వివరములు rough గా చూచుకొని ఎంతో ఆదాయము వస్తున్న యీ మామిడి, సిట్రస్ పంటలకు ceiling ను నిర్ణయించడములో యీ బిల్లులో నున్నటువంటి margin యేమాత్రము కూడ సబబుగా లేదు కాబట్టి వాటిపై కూడయితర పైరుల పైఉన్న ceiling నే పెట్టాలని Select Committee వారికి

వల్ల చాలా చిక్కు పరిస్థితులు, ఏర్పడగలవని Select Committee వారికి, ప్రభుత్వము వారికి మనవి చేస్తున్నాను. ఈ విషయములో ప్రతి గ్రామములో ఉండే భూముల వివరములు నాట్లపై వచ్చే నికరాదాయము మొదలగు వివరములను collect చేయుటానికి ప్రత్యేకముగా ఒక బోర్డును ప్రభుత్వము అదనపు ఖర్చుతో నియమించవలసి ఉంటుంది ఈ enquiry వల్ల యీ సంస్కరణలు అమలులోనికి రాకుండా చాలా ఆలస్యము అవుతుంది ఈ సంస్కరణల వల్ల rural areas లో ఎక్కువ మార్పులు రాకుండా Planning Commission వారి ఆశయాలు నెరవేరకుండా యీ సంస్కరణలు నిరర్థకమై పోగలవు ఇప్పుడున్న లెక్కల ప్రకారము standard acre ను basis గా చేసుకొని యీ సంస్కరణలను మార్చితే తప్పకుండా మన ఆశయాలు నెరవేరగలవు Rural areas లో ఉన్నటువంటి వ్యత్యాసాలును, agricultural sector లో ఉన్న వ్యత్యాసాను తొలగించడానికి అవకాశము యేర్పడుతుందని Select Committee వారికి మనవి చేస్తూ standard acre basis పై యీ బిల్లును పరిశీలించాలని మనవి చేస్తున్నాను. గత September 1957 లో ఒక ordinance ను గవర్నరుగారు జారీచేసి యున్నారు 20 ఎకరములకు పైగా భూమి వున్నవారు తమ భూవసతి వివరములను ప్రభుత్వమునకు అందజేయవలె నని order జారీచేసినారు ఆనాటినుంచి కూడా ఎక్కువ భూములున్నవారు తమ భూమిని పంపకాలు చేసి, ప్రభుత్వ సీలింగు పరిధినుండి తప్పించుకొనే యేర్పాట్లు అన్ని చేసుకున్నారని చెప్పుతున్నాను. ఈవిషయమును నేను ప్రత్యేకించి చెప్పనవసరములేదు Malafide transfers, transactions ను అపుడల చేయించుటకై "with retrospective effect" అని సంస్కరణలలో నిర్వచించవలసినదని Planning Commission వారు అన్నిరాష్ట్ర ప్రభుత్వములకు సూచించి యున్నారు. Planning Commission వారు "Whichever course is adopted, it is important that suitable action should be taken in respect of malafide transfers of land If individual holdings are taken as the basis for the enforcement of ceilings, there would be greater scope for mala-fide transfers and special measures would need to be devised to deal with the problem It is necessary that each State should give urgent attention to the fact of mala-fide transfers made during the past 2 or 3 years with the intention of circumventing ceilings on holdings, and should consider action needed to terminate such transfers in the immediate future" అని చెప్పారు. ప్రతి రాష్ట్రములో కూడ యీ భూమి పంపిణీ జరిగే అవకాశమున్నది కాబట్టే యీ సూచనను Planning Commission వారు చేసియున్నారు. కేరళలోని ప్రభుత్వము with retrospective effect అమలులోనికి వచ్చే విధముగా

బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది కాని ఆంధ్ర ప్రదేశ్‌లో మన ప్రభుత్వము అటువంటి provision ఏదీ యీ బిల్లులో చెయలేదు మంత్రిగారు లక్ష ఎకరములు భూమి పంచడానికి మిగులుతుందని చెప్పినారు గాని నాకు తెలిసినంతవరకు అది exaggerated figure అని చెప్పుతున్నాను ఏ రోజున ప్రభుత్వము తన భూసంస్కరణలు policy ని బహిర్గతము చేశారో ఆ నాటినుంచి కూడ పెద్దపెద్ద భూస్వాములు తమ భూమిని చక్కబెట్టుకన్నారు అందుచేత ఒక సెంటు భూమి కూడ మిగలడానికి అవకాశము లేదని మనవి చెస్తున్నాను మరియు, gardens, orchards క్రింద యీ బిల్లులో కొన్ని మినహాయింపులు జరుపబడినవి Gardens పై ఎంత ఆదాయము వస్తున్నప్పటికిని ceiling పరిధిలోకొన్ని మినహాయింపులు చెయబడినవి సామాన్యముగా gardens, orchards పరిసర ప్రాంతములో పండే యితర పంటలుపై వచ్చే నికరాదాయము యీ gardens పై వచ్చే ఆదాయము సమానముగానే ఉంటుందని పరిగణింపవలసి ఉంటుంది ఇన్ని మినహాయింపులు జరుగుతున్నప్పుడు యిది యేవిధముగా land reforms బిల్లు అనిపించుకుంటుందో చెప్పవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను. నిజముగా land reforms కు సంబంధించినంతవరకు agricultural sector లో ఉన్న వ్యత్యాసములను సాధ్యమయినంత వరకు తగ్గించి ఒక సాంఘిక న్యాయాన్ని చేకూర్చడమే Planning Commission వారియొక్క ఆశయము. ఉదాహరణకు మా ప్రాంతములో విస్తారముగా నారింజ తోటలు, మామిడి తోటలు కలవు ఆ ప్రాంతములో citrus industry చాలా ఎక్కువగా ఉన్నది వాటిపై వచ్చె ఆదాయము సామాన్య పైరులపై వచ్చె ఆదాయముకన్న రెట్టింపు ఉంటుంది. Citrus పైరుకు సంబంధించినంతవరకు ఎక్కువ కృషి చేయకుండానే ఎకరానికి 5 లేక 6 వేల రూపాయలు income వచ్చే పరిస్థితులున్నవి మామిడి చెట్లను ఎందుకు పనికిరాకుండా ఉన్న భూములలో వేస్తున్నారు అలాగ వేసినప్పటికిని వాటిపై ఎక్కువ ఆదాయము వచ్చుచున్నది

శ్రీ డి కొండయ్య చౌదరి ఎకరముపైన 5 వేల రూపాయలు ఆదాయము ఎక్కడ వస్తున్నది?

శ్రీ బి. రత్న సభాపతి Citrus industry కి సంబంధించినంత వరకు మా ప్రాంతాలలో వస్తున్నది ఆ ప్రాంతాలకు వచ్చి చూడవలసినదిగా వారిని కోరుచున్నాను ప్రభుత్వమువారు కూడ ఆ ప్రాంతములో పరిశోధనలు జరిపించుచున్నారు. నేను చెప్పిన పై వివరములు rough గా చూసుకొని ఎంతో ఆదాయము వస్తున్న యీ మామిడి, సిట్రస్ పంటలకు ceiling ను నిర్ణయించడములో యీ బిల్లులో నున్నటువంటి margin యేమాత్రము కూడ సబబుగా లేదు కాబట్టి వాటిపై కూడయితర పైరుల పైఉన్న ceiling నే పెట్టాలని Select Committee వారికి నేను

సలహా యిస్తున్నాను ఇక compensation కు సంబంధించినంత వరకు planning Commission వారు 2, 3 పద్ధతులు సూచించియున్నారు సాధారణంగా rental value ను ఆధారముగా చేసుకొని యీ compensation యివ్వవచ్చని చెప్పినారు అనగా ఒక భూమిపై నిర్ధింపబడిన land revenue ను multiply చేసి Compensation చెల్లించవచ్చని ఈ రెండింటి ఈ పద్ధతిని యితర రాష్ట్రాలలో అనుసరించుచున్నారు. Planning Commission కు సంబంధించినంత వరకు యీ విషయముగా సూచించి యున్నారు

"The basis on which compensation should be paid to owners whose areas are acquired and the basis on which the price of land should be recovered from the person to whom allotments are made, are important questions of policy to be considered by each State in the light of its conditions As regards the former, it will be convenient for the State Governments to issue compensatory bonds redeemable over a period of 20 years Compensation to be paid to owners may be given either as specified amounts relating to different classes of land or in terms of multiple land revenue in such manner as may be considered feasible"

ఇతరరాష్ట్రాలలో రెండుపద్ధతులనుమాత్రమే అనుసరించారు ప్లానింగు కమిషన్ కూడ అవెసూచనలు చేసింది కాని ఇక్కడ net-incomeను తీసుకున్నారు సీలింగు నిర్ణయించి ఆపైఉన్న భూములను ప్రభుత్వం తీసుకొనునప్పుడు net-income పైన compensation ఇవ్వవలసిన అవసరం ఏమిఉందని అడుగుతున్నాను ఎవరికైతే వృత్తిపోయి, జీవనాధారం ఉండదో అలాంటివారికిమాత్రమే compensationఇవ్వాలి వారిని rehabilitate చేసేందుకనష్టపరిహారంఇవ్వాలి ఇంతవరకుఎక్కడామార్కెట్టు రేటుప్రకారంగాని, నికరాదాయం పైనగాని లేదా మొత్తం ఆదాయం పైనగాని compensation ఇవ్వలేదు ఇంతమొత్తాలునష్టపరిహారంగాచెల్లించినయెడల, redistribution of land అయినతరువాత ఆపేదరైతులు ఈమొత్తాలనుచెల్లించుచూ, efficiencyని ఎక్కువచేయడం చాలాకష్టమౌతుంది Compensation ను Constitution provide చేస్తున్నదికనుక ఏదో నాంకేవాస్తే చేయండి Land assessment పైన నిర్ణయించండి Rural sector లోని రైతాంగంలోఉన్న ఆర్థిక వ్యవస్థయందున్న వ్యత్యాసాలను మార్చుటకు, సాంఘిక న్యాయాన్ని సాధించుటకు ఈబిల్లుఎంతమాత్రం ఉపయోగపడుతున్నదో ఆలోచించాలి ఈప్రభుత్వం తెచ్చుచున్న ప్రతిబిల్లు లోపభూయిష్టంగానే ఉంటున్నది వీటిద్వారా ఏసమస్యకూడా సమగ్రంగా పరిష్కారమగునట్లు కనుపించుటలేదు. ఏబిల్లుద్వారాను ఆశయాలు నెరవేరుటకు

అవకాశం ఏమాత్రమూ లేకుండా పోతున్నది ఈబిల్లుకు సంబంధించి 12, 13 బిల్లులు ఉన్నవన్నారు రాష్ట్రంలో దాదాపు 57 లక్షలమంది వ్యవసాయకూలీలు ఉన్నారు వారికికనీస వేతనాలను నిర్ణయించడం మాత్రమే చాలదు అక్కడకూడా spread అయిపోయిఉన్న వీరందరిని సంఘాలద్వారా సంఘటిత పరచాలి వీరికి ఒక way of life చూపించాలి దానికి ఒకటేమార్గం ఉన్నది Peasant proprietorship సిద్ధాంతాన్ని అనుసరించి వ్యవసాయంమీద ఆధారపడిన ప్రతివ్యక్తికి వ్యవసాయంఅనునది way of life అయిపోతుంది ఆ way of lifeను సక్రమ పంథాలోనికి తీసుకురావాలన్నచో వారికి వారిఆస్తిమీద security కావాలి sense of ownershipను కలుగజేయాలి అందువల్ల ఆదాయాన్నిగాని, economic holding నుగాని, optimum holding నుగాని చూడకూడదు ఇప్పుడుఉన్న వ్యత్యాసాలను, దానిమీద ఆధారపడిఉన్న ప్రజలను దృష్టిలోపెట్టుకొని వారికి సాంఘికన్యాయం కలుగజేయాలన్నచో ఈబిల్లు రూపమే మారవలసిన అవసరమున్నది ఈవిషయాలగురించి సెలెక్టుకమిటీ, ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను

శ్రీ కె వెంకట్రావు ,– అధ్యక్షురాలగు అమ్మా, నిన్న, ఈవేళ ఈబిల్లుమీద 54 గురు సభ్యులు మాట్లాడినారు, వీరు అనేక విషయాలగురించి ప్రస్తావించారు వాటన్నిటికి సమాధానం చెప్పుటకు కాల వ్యవధి సరిపోతుందని నేను భావించుట లేదు ఐనప్పటికి స్థూలప్రాయంగా జవాబు చెప్పుటకు ప్రయత్నం చేస్తాను

దేశంలో రెండు ఆదర్శాలు ఉన్నవి ఈవేళ యిక్కడ జరిగిన చర్చలలోకూడ ఆ రెండు ఆదర్శాలు ప్రస్ఫుటమౌతూనే వచ్చినవి (1) భూమిని అంతను జాతిపరం చేసి, భూములు లేనివారందరికి భూవసతి కల్పించాలనే వాదన ఒకటి ఈవాదనను ప్రజలముందు పెట్టి వారి అభిమానాన్ని పొందుటకు ప్రయత్నం చేస్తారు స్వంతంగా వ్యవసాయము చేసుకొనువారికి అనువైన పరిస్థితులను కల్పించి వారిని బలంగా చేయాలనే వాదన రెండవది స్థూలంగా రెండువాదనలు మనముందు ఉన్నాయి కొందరు క్రమంగా పరిణామం తీసుకరమ్మంటారు. మరికొందరు విప్లవం తీసుకరమ్మంటారు అంతేగాక ఈ విప్లవం కావాలని కోరేవారికి బహిరంగంగా చెప్పకపోయినా ఆ మార్పును బలవంతంగా కూడ తీసుకరావచ్చును అనేభావం ఉన్నది లేదు అనివారు చెప్పలేదు గనుక ఉంది అనే స్థిరీకరించుకోవాలి

కొంతమంది భూస్వామి, భూస్వామి అన్నారు ఎవరు ఆ పెద్ద మనిషి వెయ్యి ఎకరాలున్నవారు భూస్వాములా? రెండు ఎకరాలున్నవారు భూస్వాములా? దానికి రెండవ పదం ఏమిటి? భూమిగలవారందరు భూస్వాములని అర్థమా? భూస్వామి అంటే ఏవరో తెలియనిదే చర్చ చేయుటకుకూడ వీలుకాదు. భూస్వామి

అని నిర్ణయించుటకు వారికి ఉన్న ఆదాయాన్ని కొలత బద్దగా తీసుకోవాలా? లేక వారికి ఉన్న ఎకరాలను కొలతబద్దగా తీసుకోవాలా ? అది సాధ్యమేనా ? కొంత భూమి కౌలుకు ఇచ్చి ఉండవచ్చును కొంత స్వయంగా చేసుకుంటూ ఉండవచ్చును. అందువల్ల ఈ భూస్వాములందరిపైనను ఊరికే రాయి విసరుతూ ఉంటే మనస్సుకు కష్టంతోస్తుంది ఒకరకంగా చూస్తే నామట్టుకు నేను భూస్వామినే 30 ఎకరాల భూమి ఉంది ఎల్లాకాదనను ఇంకోరకంగా చూస్తే మంత్రిపదవిపోతే Ist Class railway కి దిక్కులేదు ఆలాంటప్పుడు నేను భూస్వామిని ఎలా అనుకోగలను ఈ రెండింటికి "డెఫినిషన్" లేకుండా మనం వ్యవహారం చేస్తే, మనం ఎన్ని శాసనాలు చేసినా, ఎన్ని ఆదర్శాలు పెట్టుకున్నా, వాటిని అమలులోనికి తీసుకొనిరాలేము కాబట్టి నేను యితర విషయాలలోనికి వెళ్ళకుండా భూస్వామంటే ఎవరో నామనస్సులో నిర్ణయించుకొన్నాను

I picture him as a person whom the holding yields more than Rs 5,400/- net a year and whose the acreage of owned lands ranges above the local area determined by the Land Commission, which for argument purposes, is placed at the highest wet acreage for a ceiling as settled by the Hyderabad Land Commission at 39 acres

ఆవాదనలోకి వెళ్ళాలని కాదు. నాదృష్టి ప్రకారం మనం నిర్ణయించుకొన్న రు 5,400/-లు ceiling కు పైన హెచ్చు ఆదాయం తీసుకొని రాగలిగిన భూవిస్తీర్ణంగల వ్యక్తి భూస్వామి. అది ఎంతభూమి ? అనే ప్రశ్న వస్తుంది. Hyderabad Act ప్రకారం, మన నరసింగరావుగారు అధ్యక్షులుగా ఉండి 3,600 రు॥లు ఆదాయం వచ్చే భూమిని family holding గా నిర్ణయించారు ఈమొత్తం 39 ఎకరాల wet landలో రాగలదని అంచనా వేశారు. నా లెక్క ప్రకారం యిప్పుడు మనం నిర్ణయించిన రు. 5,400/- ఆ 39 ఎకరాలలోను రాదు ఈ విషయం ఆ సమయం వచ్చినపుడు నేను ఋజువు చేస్తాను భూస్వామియొక్క వివరణను, వ్యక్తి పేరు చెప్పకుండా నేను చెప్పిన definition మనస్సులో పెట్టుకొని, నేను చేయబోయే వాదనను చేస్తాను నేను చేసింది చాలా సమంజసమైనదని సభ్యులు గుర్తించుకోవాలని కోరుతున్నాను

కాంగ్రెస్ వారందరు భూస్వాములనే విమర్శ ఒకటి ఉంది అయిఉండవచ్చు. కానీ, ఒక్క విషయం గుర్తుంచుకోవాలనికోరిక మాప్రక్కన కూర్మయ్యగారు ఉన్నారు. పల్లపల్లిరాజా గారు ఉన్నారు.

ఇంత మందిగల పార్టీలో చర్చించుకొని, అన్నివాదనలు విని, ఒక position కు stick అవుతున్నాము ఇంతవరకు stick అయ్యాము అందరు ఈబిల్లును Select Committee కి పంపాలని ఉపన్యాసాలు చేశారు అన్ని వర్గాలవారు చర్చించారు నేను మాత్రం ఏమిచేయగలను ? మిగిలిన వా రందరి చెవులు కోసి వేస్తానని చెప్పడం పద్ధతి ఈ దేశంలోలేదు మాలో varied interests, shades of ideoligies ఉన్నాయి వీరందరు కలిసె చర్చించుకోవడంలాగల ప్రాధాన్యతే మా పార్టీకి బలం, మాకు దేశంలోనున్న బలం, ఈ దేశాన్ని పరిపాలించే శక్తి, దానిమీదనే ఆధారపడిఉంది ఎవరు ఏమైనా అనండి, ఒక్కమాటలోనే రెండర్థాలు చెప్పకోవచ్చు అదేవిధంగా భూస్వామికి కూడా అనేక అర్థాలు తీసుకోవచ్చు నా మనస్సులోనున్న భూస్వామి యిది దీనిమీద ఆధారపడి ఆ వ్యవస్థను నిర్మూలనం చేస్తే అక్కడ చెప్పిన Social justice, efficient production వస్తుందేకాని, యింకోరకంగా రాదనే దృఢమైన విశ్వాసం, నమ్మకం, నాకు, నా పార్టీకి ఉండటంవల్ల, నేను ఈబిల్లును ఈవిధంగా తీసుకొని వచ్చాను కాని యిప్పుడిది Select Committee కి వెళుతోంది దీనిలో వాడిన ప్రతి అక్షరం, ప్రతిమాట, ప్రతి "ఫుల్ స్టాపు", ప్రతి నిర్వచనం extremely correct అని నేను ఎప్పుడూ claim చేయను Select Commitee ఉన్నదందుకే లేకపోతే " I propose that the Bill be taken into consideration at once " అని move చేసిఉండేవాణ్ణి

ప్రతిపక్షం అధికారంలోకి వస్తే అన్ని definitions మార్చాలి, మార్చుకొంటారని నాకు తెలుసు కాని యిప్పటి పరిస్థితి కలం, సిరాబుడ్డీ మా చేతిలో పెట్టారు గనుక, ఈకలం, సిరాబుడ్డితో ఒక definition కు basical గా మేము వచ్చాము గనుక దానిని మనస్సులో పెట్టుకొని, మిగిలినవాటిని ఏరకంగా మార్పుచేస్తే అను కొన్నదానికంటె ఎక్కువ ఉపయోగం ఉందో, లేక వస్తుందో; (అందరి ఆదర్శప్రకారంగా) దానికివారే సలహాలు Select Committee లో యివ్వవలసిందిగా నేను ప్రతిపక్షాల వారందరినీకూడా కోరుతున్నాను

నిన్న సుందరయ్యగారు మాట్లాడుతూ "కళా వెంకట్రావుగారు యుగోస్లావియా, జెకోస్లావియా పోలండు, హంగేరీల విషయం చెప్పారు కానీ చైనా, రష్యాలను గురించి ఎందుకు చెప్పలేదు" అని అడిగారు. రష్యా, చైనాలను గురించి చెప్పడానికి నాకేమీ అభ్యంతరంలేదు అక్కడ కొన్ని విప్లవాలు జరిగాయి. కానీ ఆ ideology తో మేము అంగీకరించడంలేదు అందుచేత వాటిని గురించి నేను చెప్పలేకపోయాను రష్యా, చైనాల చరిత్రలో peasants లేరనికాదు వారికి కొన్ని పద్ధతులున్నాయి. ఇన్ని వేల సంవత్సరాలు జీవించి కాలక్షేపంచేశారున్నారు. కాని ఆ రెండుదేశాల లోను పద్ధతి మారింది. వారు నమ్మిన యింకోపద్ధతి అమలులోకి వచ్చింది. ఆ నమ్మకం

పద్ధతి ఒక బైబిల్ మీద, ఒక వేదంమీద ఆధారపడి ఉంటుందని మనలో చాలామందికి ఆ వేదంలో చెబితే నిజమేనని నమ్మకం ఉంటుంది గ్రామ్యమైన అర్థం, కులకర్ణిలో పుట్టింది అప్పుడు హైకోర్టు జడ్జీలందరు గ్రామ్యమతంగా చే కాని "గాంధీగుడి" కని పంచెపట్టికి కొత్తనడుస్తున్న తలపాగా తీసి క్రింద పెట్టేవారు ఎంగుర్ని గోపం అందరికీ కూడా కొంత వెదురుతుంది అందరకు ఒకొక్క Bible ఉంది మనకు కూడా వేదం ఒక Bible అనుకోండి అసలు Bible క్రిస్టియన్లది. కాని కమ్యూనిజానికి Capital అనేది Bible దానికి Marx ప్రవక్త నాకు ఈ రెండింటిలో తేడా ఏమీ కనిపించలేదు మనకు religious faith ఏలా ఉందో, గాంధీకి అల్లాగ creedal faith ఉంది. Faith ఆధారంగా ఈ వ్యవహారంకూడా నడుస్తోంది వారి Marx మరియు వారి వ్యాఖ్యాత విషయాలు మనం గుర్తుంచుకుంటే, ఈనాడు చెప్పబడుతున్న big and small peasants మాత్రం అందులో లేని మనవి చేస్తున్నాను మేము advocate చేసేది కమ్యూనిజం కాదంటారా ? ఉంది, లేకపోలేదు. కాని, ఈ కమ్యూనిజానికి varied effects లేవు అది ఒక "Monolithic faith" అని అంటే చాలా సంతోషిస్తాము దీనిని గురించి చాలా పెద్దగ్రంథాలున్నాయి. నేను అవన్నీ చదువలేదు చదువుకొన్నంతలో ఈ పద్ధతిలో ఉంటుందని స్ఫురణకు తీసుకొనిరావడానికి 4-3 quotations మీ ముందర పెడుతున్నాను. "The small peasant economy is at bottom The same type of economy as capitalistic economy as it rests on the private ownership of the means of production

The peasantry as long as it remains a peasantry carryi... small commodity production will breed capitalists in its rank and cannot help breeding them constantly and continuously " అని వ్రాశారు

కమ్యూనిస్టు మానిఫెస్టులో "The peasants as a class were doomed to early extinction" అని వ్రాయబడింది తరువాత Lenin తన వ్యాఖ్యానంలో "Either you choke him or he will choke us" అని అన్నాడు

శ్రీ పి. సుందరయ్య - ఆమాటలు ఏపేజీలో ఏగ్రంథంలో ఉన్నాయో మంత్రిగారు చెపుతారా?

శ్రీ కె వెంకటరావు .- నాదగ్గర ఇప్పుడు లేవు కావాలంటే వ్రాసిపంపిస్తాను.

శ్రీ పి సుందరయ్య - ఇవి ప్రత్యక్ష విరుద్ధంగా సందర్భరహితంగా వ్రాయబడినవి

శ్రీ కె. వెంకటరావు - కావచ్చు ఎవరికివచ్చిన అర్థాలు వారుచెప్పుతారు. ఒకే document ని ఒకే section క్రింద Court లో ఇద్దరులాయరులు రెండువిధాలుగా వాదిస్తారు మనమతాలుకూడా అనేకవిధంగా ఏర్పడ్డాయి. భగవద్గీత, నారాయణ సూత్రములు, ఉపనిషత్తు, ఈమూడింటినుండేమనహిందూమతం ఉద్భవించింది ఈమూడింటి నుండే విశిష్టాద్వైత, అద్వైత, ద్వైతమతములు ఉద్భవించినవి అట్లాగే ఆపుస్తకంచదివి సొంతతోచిన వ్యాఖ్యానాన్ని నేను చెప్పుతున్నాను దానికి మరోవ్యాఖ్యానం ఉండదని నేనుఅనను పోలాంగ్ అనే చైనీయుడు ఒకపుస్తకంలో "The narrow-mindedness of the peasants who think in terms of increased production only in order to enrich their families," అనివ్రాశాడు మావో తనపుస్తకంలో "Communism is not love, Communism is a hammer which you use to destroy the enemy" అని వ్రాశాడు ఇవిఎంతవరకు యదార్థమో నాకుతెలియదుగాని పుస్తకంలో చదివిన విషయాలని నేను ఇక్కడ చెప్పుతున్నాను ఈనాడు "The Communist economic programme is one and indivisible" అనేదానివలననే ఈబాధవచ్చింది దానిని మార్చేహక్కుమాత్రం లేదు రష్యాలో ఈనాడు "liquidation of colleagues, forced collectivisation, rapid industrialisation, neglect of consumer goods" మొదలయినవిజరుగుతున్నవి ఈbasis మీదనే నేనుకాని, నాప్రభుత్వం కాని, ఈవ్యవహారాన్ని నడిపిస్తేసాగదనే ఉద్దేశ్యంతోనే నాకు ప్రతిపక్ష సభ్యులతో భేదాభిప్రాయం కలిగింది కాని, వారుచెప్పిన విషయాలలో వారికి Sincerity లేదని కాని, faith లేదనికాని నేను వాదించటంలేదు Chinaలో అమలు జరిపిన విధానాన్ని ప్రతిపక్షసభ్యులు చెప్పారు 1949లో మావో అధికారంలోనికి వచ్చినతరువాత దేశంలో ఉన్న వ్యవసాయ భూమినంతాను ఒకేసారిపంచుకొమ్మని చెప్పాడు అలాపంచుకొనగా మనిషికి 1/3 ఎకరంవచ్చింది. ఇప్పటికి Co-operative Farming Stage వచ్చింది. ఈ type of approach చూస్తుంటే నాకు ఒకవిషయం జ్ఞాపకంవస్తోంది చిన్నపిల్లలు ఒకబొమ్మను విడిభాగాలుగా వూడదీసి బుద్ధికుశలతకోసం మరలవాటిని కలపటానికి ప్రయత్నిస్తూఉంటారు అందుచేత నేను మనవిచేసేవిషయం ఏమిటంటే, ఏమీలేనివారికి కొద్దిగాఉన్నవారికి, ఎక్కువగాఉన్నవారికి మధ్యగల optimum unitని మనం పట్టుకొన్నట్లయితే దానినుండివచ్చే అభివృద్ధి, దానినుండివచ్చే సాంఘికన్యాయం, అధికంగాఉంటాయనే నమ్మకంతోనే మేము రు 5400 లు ఉండాలని చెప్పుతున్నాము ఆమొత్తమును తగ్గించాలా హెచ్చించాలా అన్నది వేరేప్రశ్న కాని మా approach అది అని మనవి చేస్తున్నాము Russiaలో కూడా పద్ధతులు మారుతున్నట్లుగా papers వలన తెలుస్తోంది. అక్కడ tractors stations ను dismantle చేస్తున్నారని

"grain levies on collective farming"ను తగ్గించేస్తున్నారని "incentive to home farming"ను ఎక్కువ చేస్తున్నారని పత్రికలలో మాశాను. అదే నిజమయితే నేను చెప్పిన సిద్ధాంతములో సత్యం ఉందని నమ్మవలసివస్తుంది

ఇక comprehensive Bill కావలెనని చాలామంది చెప్పారు నేను ఒక విషయంలో చెన్నారెడ్డిగారిని అభినందిస్తున్నాను. తప్పు చేసినా, ఒప్పు చేసినా ఆంధ్రకు, తెలంగాణాకు వేరుగా చెయ్యటం తమకు ఇష్టంలేదని, ఏది చేసినా రెండు ప్రదేశాలకు ఒకే విధంగా చెయ్యాలని వారు చెప్పారు వారు తమ ప్రసంగంలో సరియైన Picture తెలియటంలేదు గనుక కలిపి చేస్తే బాగుంటుందని సూచించారు నేను ఏ విషయాన్ని దాచదలచుకోలేదు Select Committee ఈ వ్యవహారాన్ని పూర్తిచేసేలోపునే ఈ Houseలో అన్ని విషయాలు వివరంగా తెలుపబడగలవు తెలంగాణా experiences వలననే వీటిని విడదీయవలసి వచ్చింది Hyderabad Actలో 38, 38(a), 38(b), 38(c), 38(d), 38(e) ఉన్నవి ఒక్కొక్క Sectionకు అయిదు లేక ఆరు Amendmentsను పెట్టవలసిన అవసరం new ideas కలుగుతూ ఉండటంవలన కలిగింది. ప్రత్యేకమయిన Unitని తెలుసుకోవడానికే Tenancy Billను, ceiling Bill ను విడదీశాము కానిలేకపోతే comprehensive Billగానే ఉంచేవాళ్ళం అన్నీ పూర్తి అయాక అన్నీ ఒకే Bill క్రింద అచ్చువేసి ఒకే Act చెయ్యవచ్చు అన్ని sectionsను వరుసగా arrange చేస్తే Comprehensive Bill అవుతుంది కనుక దానిని ప్రత్యేకవ్యవహారంగా తీసుకోవలసిన అవసరంలేదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను చాలామంది సభ్యులు ఇతర ఆదాయముల మీద కూడ ఎందుకు వేయలేదని అడిగారు ఈ విషయం గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ ప్రభుత్వానికి ఇతర ఆస్తులమీద ceilingను వేయటానికి ఎట్టి అభ్యంతరం లేదు. మేము చెయ్యలేకపోయినా చేసేవారికి సిఫారసు చెయ్యడానికి మాకు ఎట్టి అభ్యంతరంలేదని నేను మరల మనవి చేస్తున్నాను

"Justification for imposing a ceiling on agricultural lands without imposing a similar ceiling in respect of incomes on other sources" దీనికి ఇప్పుడే సమాధానం చెప్పాను. మరల Case argue చేయదలచుకోలేదు. Agreement on that point ఉన్నది అయితే ఒక్క విషయానికి సమాధానం చెప్పాలి— 'అది' అయేవరకు 'ఇది' ఎందుకు ఆట్టేపెట్టారు అని. దీనికి నేను చెప్పిందే argument ఇంటికి అతిథి వస్తాను అన్నపుడు 12 గంటలకు వస్తానన్నవాడు 3 గంటలవరకు రాకపోయినా భోజనం చేయకుండానే ఉండాలి అనడం న్యాయంకాదు మనం Progress అయి వెడుతున్నాము జగన్నాథుని రథం వెడుతోంది, దీనితోబాటే మిగతా విషయాలన్నీ వస్తాయి జీపుతో ట్రయిలర్ లాగ "The imposition of ceilings

especially on existing holdings is unnecessary as it is expected to yield only a negligible extent of land" ఇది నిజమే. నేనే చెప్పాను. ఇందుకోసమే బిల్లు అని అంటే, ఈ బిల్లు అందుకు ఉపయోగించదు Surplus lands create చేయడానికే సీలింగు బిల్లు అనుకుంటే 10 ఎకరాలు సీలింగు అంటే సరిగావలసినంత Surplus వస్తుంది ఇందాక argument చెప్పారు మధ్యస్థంగా critical గా ఉంటే Optimum unit fix చేయడంలో ఒకొక్కప్పుడు ఎక్కువ వస్తుంది, మరొకప్పుడు తక్కువ వస్తుంది, Logical గా ఇంతకంటే చేయడానికి వీలుకలగడం లేదు. మొదట రోజునే చెప్పినట్లు Disparities లో reduction మాత్రం చాలా tangible గా వస్తుందని ఆశిస్తున్నాను లింగంగారు చెప్పారు, బంజరు భూములు వ్యవసాయకూలీలను ఎందుకు assign చేయకూడదని ఈ బిల్లు పెట్టడం తటస్థించినది 18-వ తారీఖున G O for assignment of lands as revised 25 జూలైనుంచి Publish చేశాము. First step తీసుకున్నాము, రెండవ Step లోనికి వస్తున్నాము సుందరయ్యగారు అంకెలలో ఉండే తేడా గురించి చెప్పారు ఆయన assert చేయడానికి తగిన 'పదార్థం' లేదు నేనూ గట్టిగా assert చేయడానికి అంకెలు లేనిమాట నిజమే మా దగ్గర ఉన్న రిపోర్టుల ప్రకారం రెండు రకాలుగా అర్థమౌతుండ వచ్చును. Andhra revealed that over 90% of the total number of holdings did not exceed 10 standard acres in size" కొంత స్వంతఆస్థిలో ఉన్న బంజరు కూడా లెక్కలో ఉండవచ్చును ఎక్కడైనా, అందుచేత figures total లో alterations వుండవచ్చును ఒక్క విషయము చెబుతాను మా estimate ప్రకారం 32 లక్షల ఎకరాలు 15 లక్షలకు తక్కువ ఉంటుందని ఆయన చెప్పలేదు. Political sufferers కు Special status ఎందుకు అన్నారు లింగంగారు Political sufferer కాకుండానే కాంగ్రెసులోనికి వచ్చారు. ఆయనకే మీ తెలుస్తుంది Political sufferers పడ్డబాధ. ఈ రోజున ఆయన ఇక్కడ కూర్చోడానికి కారణం ఆ Political sufferers ఇంతా చేస్తే ఇన్నిలక్షలఎకరాలలో 24 వేల ఎకరాలే వారికిఇచ్చినది అందువల్ల ఆ స్థానమూ ఆ విషయమే చెప్పకూడదు

శ్రీ పి. సుందరయ్య నేనూ కాంగ్రెసులో Political sufferer నే, కాని నేను భూమి ఏమీ కోరలేదు.

శ్రీ కె వెంకటరావు · నేనూ కోరలేదు.

శ్రీ పి సుందరయ్య · నేను కాంగ్రెసులోను కాంగ్రెసుకు బయటకూడా Political sufferer గా ఉన్నాను. పొలంపైపనిచేయని వారికి యివ్వవద్దని అన్నాను. పనిచేసేవారికి యివ్వాలని చెప్పాను.

శ్రీ కె. వెంకటరావు: నేను పెట్టినరూల్సులోనే ఉన్నది మూడు సంవత్సరముల లోపల ఆ భూమిని వ్యవసాయంలోనికి తీసుకురాకపోతే మరల వాపసు తీసుకుంటారని, 10 సంవత్సరాల వరకు అమ్మకూడదని, పంటకేరాని భూమి కౌలుకు ఏమిటి-ఎక్కడో 10 ఎకరాలు అటువంటిది ఉండాలి కొన్ని భూములు దున్ననేలేదు దున్న డానికి వీలుకాని భూములున్నాయి వారి కివ్వకతప్పదు—పదిమారులు చెప్పాను. ఎల్లారెడ్డిగారు ఇంకా ఎన్నిక కాలేదు అప్పటికి వారు ఈ దేశానికి దేవుళ్ళు వంటి వారు వారిని పూజించక తప్పదు ఈ ప్రభుత్వ విధానం అది దానిని గురించి అనవసరంగా చర్చలోనికి తీసుకురావద్దు

శ్రీ పి. సుందరయ్య దేవునికి రోజూ పూజచేస్తుండాలి, రోజూ సంతర్పణ చేస్తుండాలి అదే విధంగా ఈ రాజకీయబాధితులకు ఇదివరకు ఒకపర్యాయం నైవేద్యం పెట్టారు రోజూ రెండెకరాల చొప్పున ఇస్తుంటే దేవునికి అందుతుంది

శ్రీ కె. వెంకటరావు: ఎంత ఇచ్చినా ఇప్పటికి ఇచ్చినవి 24 వేల ఎకరాలు. ఇంకొక నాలుగైదు నెలలలో అంతా పూర్తి అవుతుంది. ఎందుకు వారిని గురించి బాధ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, హనుమంతుని తోక మాదిరి పెరుగుతూనే ఉంది.

శ్రీ కె. వెంకటరావు: ఎంత తోక పెరిగినా వెంకటేశ్వర్లు లాంటివాణ్ణి చుట్టివేయడానికి సామర్థ్యం ఆ హనుమంతుని తోకకుకూడా లేకుండా ఉంది. మరొక విషయం, There is concentration of land in the hands of a few owners. Hence there is no need for a ceiling కొద్దిమంది దగ్గరే ఎక్కువ భూములున్నాయి, అందుచేత సీలింగువద్దు అని—ఇది విపరీతమైన వాదమని అందరికి తెలుసును. మరొక విషయం తేలినది. 90% of the total number of holdings do not exceed 10 standard acres size in Andhra 85% of the holdings do not exceed 30 converted acres in Telangana In Andhra 0 08 percent of the owners represent owners exceeding 30 standard acres in size: they own 13 2 per cent of the total land విమర్శన అంతా అక్కడే వచ్చినది. భూమిలో 13.2% భూమి 0.8% మంది చేతులలో ఉంది ఈ Disparity తగ్గించటానికే ఈ బిల్లులో ప్రయత్నం కాబట్టి దానిని గురించి విమర్శన న్యాయంకాదు. ఈ సందర్భంలో మరొక్క విషయం, The ceilings Bill will impoverish the rich who are interested in agriculture చాలామంది అన్నట్లు, ఇదివరకు 5 బస్తాలు పండే పొలాలలో 500 బస్తాలు పండించేయత్నం కొంతమంది చేస్తున్నారు.

వారికి వందనాలు కాని Generally it is not true బిల్లు publish అయిన తరువాత కలెక్టర్లందరికీ టెలిగ్రాములు పంపి ఒక సమాచారం తెప్పించాను Sudden గా information furnish చేయాలని అడిగాము. ఈ బిల్లును apply చేస్తే ఒక డెల్టా ఊరులోను ఒక మెరక ఊరిలోను ఎంతమంది Surplus owners వస్తారో rough గా చెప్పాలని అడిగాము అయిదు జిల్లాలనుంచి సమాచారం వచ్చినది, పేర్లు అన్నీ చదివితే ఆలస్యం అవుతుందేమో!

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు చదవండి, interesting point అది

శ్రీ కె వెంకటరావు వారికి కుర్చునే ఓపిక ఉంటే చదవడానికి నాకేమీ అభ్యంతరంలేదు.

West Godawari — Pulla — Eluru Taluk		
Number of Surplus owners	11	
Total number of owners	1331	
Percentage	0 8%	
Total extent of land	8278	acres
Extent of surplus land	439	acres
Percentage	5 3%	
Guntur District — Numbur —		
Number of surplus owners	1	
Total number of owners	1200	
Percentage	0 0%	
Total extent of land	6438	acres
Percentage	0 06%	
Anantapur District — Ampapuram—		
Number of surplus owners	1	
Total number of owners	280	
Percentage	0 06%	
Total extent of land	4498	acres
Percentage	4 7%	
Anantapur District — Kanduluru —		
Number of surplus owners	nil	
Total number of owners	481	

Percentage	nil
Total extent of land	3920
Percentage	nil

Chittoor District —

మిస్టర్ చైర్మన్ అవన్నీ చదివితే కాలం సరిపోతుందా?

శ్రీ కె వెంకటరావు తమరు మొదటనే అడ్డుచెబితే మానివేసేవాణ్ని కదా

మిస్టర్ చైర్మన్ వివరాలు కావలిసినవారికి విడిగా ఇవ్వండి

శ్రీ కె వెంకటరావు - తరువాత ఇస్తాను కోరితే ఇస్తున్నాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) - ఈ లెక్కలన్నీ Family holding ను బట్టి తయారు చేసినవా, individual holding ను బట్టి తయారు చేశారా ?

శ్రీ కె. వెంకటరావు - రు 5,400 లు నికరాదాయాన్ని ఇచ్చే భూములను సీలింగుగా పెట్టినపుడు rough గా calculate చేస్తే వచ్చిన లెక్కలు, ఈరోజు ధరలనుబట్టి రు 5,400 లు నికరాదాయం పోగానన్నమాట.

శ్రీ బి. కేశవరెడ్డి (ఘూన్‌పూర్) ఈ అంకెలలో grazing lands కలిపారా?

శ్రీ కె. వెంకటరావు - బిల్లులో కలుపలేదు, కాబట్టి ఇందులోకూడా కలుపలేదు ఈ విషయమై కొంత దురభిప్రాయం ఉన్నట్లు కనిపిస్తోంది. దురభిప్రాయం కాకపోయినా సరియైన సమాచారం లేకపోవడం

Imposition of ceilings will lead to a fall in agricultural production. Extremely large holdings—inefficiently managed Extremely small holdings అయితే efficiency రావడానికి పెట్టుబడిలేదు. The incentive to cultivate intensively can only come by a ceiling at the optimum level దీనిని గురించి కూడా అన్నిదేశాలలోను ఉన్న పరిస్థితి చెబుతాను Holding పెద్దది అయిన కొద్దిపంట తక్కువగా ఉంటుంది అని holding medium గా ఉండడంవల్ల productivity పెరుగుతుందని ఈ అంకెలనుబట్టి కనిపిస్తోంది. డెన్మార్కులో 25 ఎకరాలుంటే పౌ. 20-1 షిల్లింగు వచ్చింది; 250 కరాలుంటే పౌ 12-4 షిల్లింగులు వచ్చింది U S A లో 40 ఎకరాలు holding

అయితే 54 డాలర్లు, 80 ఎకరాల holding అయితే 48 డాలర్లు వచ్చింది ఇలాగే స్విట్జర్లండు, ఇంగ్లండు మొదలైన దేశాలలోకూడా ఉన్నది మన దేశంలోకూడా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మీరట్, ముజఫర్‌నగర్ జిల్లాలలో 5 ఎకరాలలోపల ఉన్న holdings కు average income 314 రూపాయిలైతే 20 ఎకరాలపైనఉంటే వారికి 252 రూపాయలు ఉంటున్నది పంజాబు రాష్ట్రంలో 5 to 10 acres అయితే 178 రూపాయిలు, above 50 acres అయితే రు 122 లు వచ్చింది మద్రాసు రాష్ట్రంలోని సేలం, కోయంబత్తూరు జిల్లాలలో 5 to 7 5 acres కు 117 రూపాయిలు 25 acres and above అయితే 95 రూపాయిలు వచ్చింది

ఏవిధముగా చూసినాసరే నావాదన స్థిరపడిందని అనుకొంటాను ఏరకముగా చూసినాసరే ఆ Particular centre of gravity లో వున్న efficient cultivation and production ఇంకోచోటికి త్రిప్పుకు రావడం వీలుండదు ఈ సీలింగు పెట్టడంవల్ల ప్రయోజన ముండదని చెప్పుతున్నారు నేను ఇప్పుడే మనవి చేశాను. Service co-operatives increase చేయడమువల్ల situation create చేయవచ్చునని చెప్పాను ఈ బిల్లు చాల hasty legislation అని ఒకరు అన్నారు Hasty అయితే ఇన్నాళ్ళు తీసుకొనుట దేనికి ? కర్నూలులో మొదలు పెట్టాము. ఇప్పుడు పూర్తిచేస్తున్నాం 5 సంవత్సరాలు అయింది దేశమంతా దీనిస్వరూపమును గురించి చర్చ జరుగుతున్నది. ఇందులో కొత్తతొందర ఏమీలేదు Future acquisitions కు ceilings ఎందుకు చేయకూడదని ఒక వాదన వుంది ప్రస్తుత సీలింగుగూర్చి విమర్శిస్తున్నారు. Future acquisitions కు ceiling పెడితే అసలు భూమి దొరకదు ఈ disparity అలాగే కొనసాగుతూ వుంటుంది అట్టి ceiling పెట్టడమువల్ల కొత్తవారు కొనుక్కొనేందుకు లేదు పాతవారు అమ్ముకొనేందుకులేదు ఎవరిది వారికే వుంటుంది ఈ భేదమును సరిపుచ్చడానికి సరిపోతుంది అంతా వదిలిపెడితే ఇంక బిల్లు ఎందుకు అని అడుగుతున్నాను. వారిని అమ్ముకొన నిచ్చినట్లయితే బిల్లు పెట్టనక్కరలేదు ముఖ్యవిమర్శ "existing level of ceilings in Hyderabad Act should have been adopted, should not have been increased by times as provided in the Bill" అని ఇది ఒక basic criticism, కాని ఒక mistake వుంది ఇది ఎప్పుడు fix చేశారు ఆ point of time తీసుకోవాలి. That is the material thing ఏదో ఒకసంవత్సరములో అప్పుడువున్న రాజకీయపు పరిస్థితులలో అవిధముగా తీసుకొన్నారు ఇపుడు పరిస్థితులు మారినవి. ఈ విషయాలు దృష్టిలో పెట్టుకొనడమే కాకుండా కొంత న్యాయంకూడా మనము చేయడము అవసరము. The per capita income in India during the year 1955—56 was Rs 281/- దీనిని 5 పెట్టి గుణించండి. గుణిస్తే 5 గురి సభ్యుల మొత్తము income 1405 అవుతుంది. ఇప్పుడు అడిగిన ceiling దానికి 4 రెట్లు మాత్రమే. అందుచే ఇది ఎక్కువ భూస్వాముల కొరకు

ఉపయోగ పడేటట్లు చేసుకొని వెళ్ళమన్న విషయములేదు కొంచెము liberal గా వుండని నేనే చెప్పాను దానికి సందేహా మేమీలేదు కాని absolute liberality కాదు It is related to the per capita income in the country It is not very extraordinary తరువాత conditions గురించి ఇప్పుడే మనవి చేశాను హైదరాబాద్ లో ఎకరానికి ఇంతపండుతుందని లెఖ్ఖవుంది

శ్రీ పి సుందరయ్య Per capita తలకు 281 రూ॥ల ప్రకారము 5 గురికి 1400 మీరు 5400 రూ॥లు సీలింగు పెట్టారు 1400 రూ॥లకు 5400 రూ॥లకు ఎక్కడా సంబంధములేదు మీరు చెప్పేవాదన నాకేమీ అర్థముకాలేదు

శ్రీ కె వెంకటరావు 5 గురికీ ఒక్కొక్కరికి 280 రూపాయిలు సరిపోయినది కాదు కనుక దానితో భోజనము నడవదు భోజనము చేయడానికి వీలుగా పెట్టాను Income రు 3600 అయినా రు 5400 అయినా ఒక particular production రావాలికదా అది రావడానికి ఒక particular acreage కావాలి హైదరాబాద్ లెక్కల ప్రకారం రు 3600 ఆదాయమువచ్చే భూమి ఆంధ్రలో తక్కువగావుంటుంది ఉదాహరణకు చెప్పుతున్నాను ఆంధ్రలో అన్ని ధాన్యముల పంట సగటు 836 పౌనులు హైదరాబాద్ లో 440 పౌనులు ఇది పోల్చిచూడండి. ఈ పంట 3 ఎకరాలలో ఇక్కడ వస్తే అక్కడ 2 ఎకరాలలో వస్తుంది ఈ disparity సర్దవలసిన అవసరమున్నదో లేదో ఆలోచించండి. Rice 447 పౌనులు. Cereals అక్కడ, ఇక్కడ 986 పౌనులు వస్తుంది అంటే దాని అర్థము ఇక్కడ 9 ఎకరాలు ceiling వుంటే అక్కడ 6 ఎకరాలు వస్తుంది నేను మొట్టమొదట చెప్పినట్లు ఈ 5400 ఆదాయమే 'yard stick to bring in a relative thing' 6 ఎకరాల భూమి ఇచ్చి ఇదే ceiling అని చెప్పి ఇక నీవు ఇంటికి వెళ్లు అని చెప్పడము న్యాయమని నేను అనుకొనడము లేదు హైదరాబాద్ లో ఈ మధ్య production పెరుగుతోంది ఇంకొక 2 ఎకరాలు వస్తే కొంప మునిగిపోయిందేమీలేదు. ఇప్పుడు అక్కడ Rice 1228 పౌనులు ఇక్కడ సగటున 1707 పౌనులు, Sugar cane అక్కడ 6939, ఇక్కడ 5508, Onions 1036 అక్కడ ఇక్కడ 5358 పౌనులు ఇది ఒక 50%, 60% ఇలా వుంది అందువల్ల variation adjustment కొరకు అది పెట్టడము న్యాయమని నేను అనుకొన్నాను రత్నసభాపతిగారు ఈ విషయముగురించి చెబుతూ ceiling ను standard acres లో ఎందుకు పెట్టకూడదని అన్నారు. చివరకు వెళ్లేదిఅందుకే. ఆ acre ఎలా తెలుసుకొనుట ? standard acre అంటే ఏమిటి చెప్పండి ? పెప్సూలో బిల్లు pass అయి 4 ఏళ్లు అయినది ఇంకా వారు అమలులో పెట్టలేకపోయారు. ఈ స్కీము 20 సంవత్సరాలు పడుతుందని యెవరో చెప్పారు నేను వెళ్లిపోతానని చెప్పాను నేను వెళ్లకముందే ఈ బిల్లును అమలులో పెట్టి వెడతాను. అందుచే

బిల్లును త్వరగా pass చేయమని కోరుతున్నాను ఇది strict గా జరగడముకోసమే ఈ బిల్లు introduce చేశాము. మీకు ఏమీ బాధలేదు చాలా strict గా వ్యవహారము చేయబడుతుంది తరువాత income is arbitrary అన్నారు ఎంతమాత్రము arbitrary కాదు జట్టి కమిటీ report ను నేను మొదట చెప్పిన వాదనలన్నీ దృష్టిలో పెట్టుకొని చూడవలసినదిగా కోరుచున్నాను 1/3 rd extra extent should not be allowed for grazing అని ఒక important point వుంది అన్నిటికి నావద్ద జవాబులు ఉన్నవి అన్నిటికి చెప్పడములేదు '1/3rd as grazing land' అని ఎందు కొరకు పెట్టవలసి వచ్చిందంటే మా అంచనా ప్రకారము ఏడు ఎకరాలు దున్నుకొనడానికి కావలసిన bullocks కు 3 ఎకరాలు grazing land వదలవలసివస్తుంది అయినా 3 ఎకరాలు ఇవ్వడం లేదు 1/3rd మాత్రమే grazing land గా ఇస్తున్నాము It is not extraordinary thing ఈ విషయములో ఎన్నో విమర్శలు వచ్చినవి-అది పొరపాటని చెప్పుతున్నాను సుందరయ్యగారుకూడా పొరపాటు పడ్డారు grazing land మీదవచ్చు income 1/3 అన్నాము కనుక 5,400 రూ॥లలో మూడవ వంతు 1800 లు కనుక అది 7200. 30 ఎకరాలు ఉండనుకోండి, 10 ఎకరాలు grazing land మీద రు 1800 లు income వస్తుందా ? పది పద్దెనిమిదులు వస్తే చాలు

శ్రీ పి సుందరయ్య ఈ బిల్లులో grazing land మీద ఎంత income వస్తుంది లెక్క వేయాలంటే చుట్టు ప్రక్కల పంటలో ఏ విధముగా ఎంత ఆదాయము వస్తుందో అంత ఆదాయము యీ భూములమీద వచ్చినట్లుగా లెక్క వేయాలని మనవి చేస్తున్నాను

శ్రీ కె వెంకట్రావు దానిలో ఉన్న difference మనకందరికి తెలుసు. grazing land dry areas లో ఉంటుంది కాని wet areas లో ఉండదు, అందుచే ఆ అంచనా రాదు అసంభవమైన విషయమది. ఇక్కడ పోటుకరాజులు అంటారు. పోటుకరాజులు అంటే చేనుమధ్య boulders ఉంటాయి ఇదికూడ కలిపి 6 ఎకరాలు అయితేమాత్రము ఏమి లాభము ? ఇవన్నీ లెక్కవేసే అవకాశము కలుగడానికొరకు ఈ విధముగా చేశాము ఇప్పుడు సుందరయ్యగారు చెప్పినారు కనుక ఒక amendment చేయాలని నాకు స్ఫురించింది. Orchards కి చుట్టు ప్రక్కల లెక్క ఉన్న భూములు 34 లోకి తీసుకోవాలి అని వ్రాశాము. గడ్డికి సంబంధించినంత వరకు చుట్టు ప్రక్కల అనడానికి వీలులేదు ఎందుచేతంటే అక్కడ ఒక మారు పంటపండిస్తే మనం ఆ పొలమును తీసివేసుకొంటాము. కనుక ఈ Act క్రింద గడ్డికి ఎంత ఖరీదు వస్తుందో సగటున లెక్కకట్టి ఆ section ను amend చేయవలసిన అవసరం ఉందని నేను గుర్తిస్తున్నాను.

తరువాత, యీ అర్చర్డ్సు గురించి చాలా పెద్ద చర్చ వచ్చింది నేను నా మనస్సులో ఉన్న అభిప్రాయాన్ని చెబుతున్నాను Low ceiling and exemption for orchards is a protection to the rich man, high ceiling and no exemption is a protection to the middle class man అది ఒక్కటే నా ఆర్గ్యుమెంటు అది ఎలా కేలిక్యులేట్ చేయాలో డిటెయిల్స్ తర్వాత చూసుకొందాము. ఇంకో ముఖ్యమయిన విషయము—Interim restriction on alienation లేదంటు న్నారు It is also a matter for the Select Committee "Exemption should not be accorded to Sugar factories" అన్నారు షుగర్ ఫ్యాక్టరీలకు ఎక్జంప్షన్ ఇమ్మనమని ఒక ఆర్గ్యుమెంట్ వచ్చింది ఇవ్వవద్దని ఒక ఆర్గ్యుమెంటు వచ్చింది. ఇప్పుడు అర్చర్డ్సుకు ఇవ్వకపోతే, షుగర్ ఫ్యాక్టరీస్‌కు కూడా ఇవ్వటానికి వీలు లేదు. అయితే బిల్లులో "1-10-1950 తేది నుంచి" అని ఉన్నది "మిగిలినవారికి నష్టం రాదా?," అని ఆర్గ్యూ చేశారు దాంట్లో అన్యాయం ఉన్నదని గోచరిస్తే, ఆ 1-10-1950 అన్నదానిని తీసేద్దాము. అంటే అన్ని షుగర్ ఫ్యాక్టరీలకు వస్తుందన్న మాట "Cultivation should be fixed at 25% of the gross produce and not at 50% of the gross produce" అని ఒక విమర్శ వచ్చింది అది సరైన విషయము కాదు ఇదివరకు మద్రాసులో ఉండగా రాఘవేంద్రరావుగారు యీ విషయమై ఎంక్వయిరీ చేశారు వాయికూడ minimum 33% and maximum 73% అని వ్రాశారు. లక్కరాజు సుబ్బారావు కమిటీకూడ దానిని అంగీకరించారు. ఈ రెండింటికీ మధ్యమం, 50 పర్సెంటు అని పెట్టాము. ఆ విధంగా పెట్టటంలో కొంచెం హెచ్చు అయినవారికి తక్కువైనవారికి సమానమైన న్యాయం కలుగుతుందని అనుకొంటున్నాను. Additional gross income సుందరయ్యగారు ఏకంగా 14,800 దాకా తీసుకు వచ్చారు. అది కరెక్ట్ కాలిక్యులేషన్ కాదని నేను ఇందాకనే మనవిచేశాను. "Standard acres" కు జవాబు చెప్పాను వెయ్యి రూపాయలు అందరికీ ఇవ్వ మన్నారు. అది నా చేతిలోని వ్యవహారం కాదు "A family should be defined to include wife, husband, unmarried daughters etc" అన్నారు. నేను ఇప్పుడు కొత్తది ఏమీ తీసుకురాలేదు. ఇవాళ మితాక్షరాలలో ఉన్న ఫామిలీనే తీసుకొన్నాను. ఇప్పుడు మళ్ళీ ఫామిలీని డిఫైన్ చేస్తే, కొన్నికొన్ని లీగల్ డిఫికల్టీస్ వస్తాయి. మనం ఇప్పుడు కొత్త డెఫినిషన్ తీసుకువచ్చేబదులు, మనకు ఎన్నో దశాబ్దాలనుండి ఉన్న పద్ధతి ప్రకారంగా ఫామిలీ నిర్వచనం ఉంచుదామని నా ఉద్దేశము.

తరువాత, కాంపెన్‌సేషన్ చాలా ఎక్కువ ఇస్తున్నామని విమర్శ చేశారు. Once you have taken the income as the criterion to fix the ceiling It is but logical that it should be related again to the payment of compensation. దీనిలో ఎక్స్‌ట్రార్డినరీగా ఏమీ లేదు. ఇదివరకు మనము జమీం

టారీ ఎబాలిషన్ చేశాము వారికి ఎంత కాంపెన్‌సేషన్ ఇచ్చాము? రిజర్వుబాంక్ వారు ఇచ్చిన లెక్కల ప్రకారంగా—

Madras	Rs	9 per acre on the average,
U P	,,	27
Bihar	,,	38
M P	,,	17
West Bengal	,,	20
Orissa	,,	10
Assam	,,	30

ఎకరానికి 150 రు నెట్ ఇన్‌కం ఉన్న ఆస్థి గలవారికి 750 రు చొప్పున వస్తుంది. ఈ సీలింగ్‌కు పైన ఉన్నవారికి ఎకరానికి 15 వందల రూపాయలు వస్తుంది మాదగ్గర ఉన్న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్, స్టెటిస్టిక్స్ ప్రకారంగా యీ లైఫ్ ఆఫ్ ఏకర్ యీ రోజున మూడు వేల రూ॥లకు తక్కువగాకుండా ఉంది

తరువాత, టెనన్సీబిల్లు యొక్క స్వరూపం చెప్పలేదని ఇంకో విమర్శ వచ్చింది. ఆ బిల్లుకూడ త్వరలో తీసుకువస్తామని చెప్పాను దానిలో ఉన్న మెయిన్ విషయం కూడ మనవిచేస్తున్నాను హైదరాబాదు, ఆంధ్ర టెనన్సీ యాక్టులను కంబైన్ చేసి, వాటిలోగల మంచి పాయింట్స్ తీసుకోవటమే కాకుండా, ఇవాళ ఉన్న 50 పర్సెంటు కూడ తగ్గిస్తామని మనవిచేస్తున్నాను Eviction of tenants should be stopped forthwith అని అన్నారు ఆ రిస్ట్రిక్షన్ ఇదివరకే ఉంది అది అమలుజరగక ఎక్కడన్నా అన్యాయం జరిగితే జరిగి ఉండవచ్చు కాని, హైదరాబాదు, ఆంధ్ర టెనన్సీ యాక్టులక్రింద యీ రోజున టెనన్ట్సుకు ప్రొటెక్షన్ ఉన్నది 1959 మార్చి దాకా ఆంధ్రయాక్టు వర్కు చేస్తుంది ఈ లోపల దానికి సంబంధించిన చర్యలు తీసుకోబడతాయని మనవిచేస్తున్నాను Hyderabad Protection of Tenants Act క్రింద ఉన్నటువంటి కొన్ని విషయాలు ఎక్బోటేగారు చెప్పారు వాటిని విచారణ చేస్తాము. కాని వారియొక్క అభిప్రాయం మాత్రం సరైందికాదని మనవిచేస్తున్నాను వారు అనుకొన్నది కరెక్ట్ అయిన విషయం కాదు. ఆర్ యల్. యన్ దొరగారు డెప్లింగ్ విషయం మెయిన్‌గా చెప్పారు. అది తప్పకుండా ఎగ్జామిన్ చేస్తాము వారు రేయిజ్ చేసిన పాయింట్స్ అన్నీ నా దగ్గర ఉన్నవి అవన్నీ ఎగ్జామిన్ చేస్తాము అయితే, వారు చెప్పిన ఒక భావంలో తేడా ఉన్నది ఆర్. డి ఓ. కు ఇచ్చిన పవర్స్ గురించి వారు చెప్పిన భావంలో తేడా ఉన్నది అసలు సెక్షన్ 4 ముఖ్యమైనది. ముందు యీ బిల్లు పాస్ అయిన తర్వాత, 3400 రు నికరాదాయం వచ్చే భూమి, ఏ ఏ ప్రాంతంలో ఎంత ఏరియా ఉంటుంది అన్నది కమీషన్ నిర్ణయిస్తుంది. ఉదాహరణకు

అమలాపురం తాలూకాలో ఆరు ఎకరాలు, సిద్ధాంతం తాలూకాలో 15 ఎకరాలు అని నిర్ణయిస్తుంది ఆ విధంగా నిర్ణయించిన తర్వాత, అంతకు ఎక్కువ భూమి ఉన్న వ్యక్తి తనదగ్గర ఎంత భూమి ఉన్నదో, గవర్నమెంటుకు దాఖలుచేయమన్నారు ఆయన వేయకపోతే ఆర్ డి ఒ అడ్డువస్తాడు 36 ఎకరాలు లోకల్ సీలింగ్ నిర్ణయించారనుకోండి ఒకరికి ఒక ఎకరం ఎక్కువ ఉండవచ్చు అర ఎకరం ఎక్కువ ఉండవచ్చు దానిలో 5,400 రు॥ నికరాదాయం ఉన్నదని prove చేస్తే దానిని చెక్ చేయవలసిన అవసరంలేదు ఈ సమయంలో మాత్రమే ఆర్ డి ఒ పిక్చర్‌లోకి వస్తాడు దానిమీద "appeal to the Collector" ఉండనే ఉన్నది ఇంకా అది ఎక్కడైనా డిస్క్రిమినేషన్ తీసుకువస్తుందని అందరి అభిప్రాయమైతే "ఎలా మోడిఫై చేసి యీ ఐడియా తీసుకురావచ్చునో," మనము ఆలోచించుకోవచ్చును

శ్రీ పి గోపాలురెడ్డి (అధ్యక్షా, మంత్రిగారు యూనిట్స్ సంగతి చెప్పలేదు

శ్రీ కె. వెంకటరావు . తాలూకా యూనిట్ ఉంది ఫిర్కా యూనిట్ కూడ ఉంది ఫిర్కాకంటే తగ్గించలేదు ఇవాళ ఒక నోట్ సర్క్యులేట్ చేశాను అది సభ్యులు చదవలేదనుకొంటాను Different kinds of soil, different kinds of yield, different kinds of irrigation sources—అన్నీ ఆలోచించే నరసింగరావు కమిటీవారు ఇది ఫిక్స్ చేశారు

తరువాత, ఆదినారాయణరెడ్డిగారు slab rate విషయము చెప్పారు. ఇదివరకు Zamindari Abolition ను గురించిన legislation జరిగినప్పుడు యీవిధానమును పెట్టియున్నాము దానికి marginal effect ఉంటుంది. ఈవిషయమును గురించి తరువాత మనము ఆలోచించవచ్చు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు - one year's income should be the ceiling అని అన్నారు. ఇప్పుడు కూడ ఆదేవిధముగ చేస్తే చాలామంది ఒప్పుకుంటారు.

చంద్రమౌళిగారు prices యొక్క average, వర్గాలను గురించి చెప్పారు. వారు కొన్ని సూచనలు చేశారు. అవిఅన్నీ తప్పకుండా ఆలోచించటానికి వీలుఅవుతుంది.

ఇక మన బి. శ్రీరామమూర్తిగారుకూడ మాట్లాడారు వారు విజయనగరంనుంచి వచ్చినవారే వారికి మాకు ఉన్న తేడా ఏమిటంటే, వారిపూరిలో ఏనుగులు ఉన్నవి. మాపూరిలో అవిలేవు వారుముందుగా ఒక్కటే విషయమును గురించి అన్నారు "ఇది ఏనుగ మ్రింగిన వెలగకాయ" అన్నారు దానికి నేను ఒక్కటేమాట సమాధానముగా చెబుతున్నాను. ఏమిటంటే, "మాఎద్దులు వెలగకాయ మాత్రం మ్రింగవు" అని నేను వారికి చెబుతున్నాను.

తరువాత కల్లూరు సుబ్బారావుగారు గొంచిపద్ధతినిగురించి చెప్పారు అది సెలెక్టు కమిటీవారు ఆలోచిస్తారు గున్నయ్యగారు ఈసీలింగు నిర్ణయించడమనేది R D O చేతిలో వదలిపెట్టకూడదు అనిఅన్నారు దానికి ఏమైనా alteration చేయవచ్చు నేమో తరువాత చూడవచ్చు

ఇకపోతే శ్రీమతి రుక్మిణీదేవమ్మగారు కొన్నిసూచనలు చేశారు అదిఏదో decimal calculations కొరకు చేశారు కాని అలాంటిది అవసరమవుతుందని నేను అనుకోను Compensation of one year's income- Tenant కంటె ఎక్కువ చేయాలని అన్నారు అది సెలెక్టు కమిటీవారు ఆలోచిస్తారు. ఆమె చెప్పిన మిగతా విషయాలుకూడ సెలెక్టుకమిటీవారు పరిశీలిస్తారు

తరువాత the words ' local area" should be defined in the Bill అని అన్నారు అదేవిషయము మన గోపాలురెడ్డిగారు కూడ చెప్పారు ఇది వాస్తవముగ బిల్లులోనే define చేయడము కష్టము ఎందుకంటే, ఎన్నో areas ఉంటాయి అవి అన్నీ ఎన్నిఅని ఈబిల్లులో define చేయగలము? నరసింగరావుగారు గీసిన map ఒకటి వారికి అందజేస్తాను అందులో 10, 20 రకముల మార్పులు ఉన్నవి అవసరమైతే నావద్ద ఒకపుస్తకము కాపీఉన్నది ఇక్కడ ఇచ్చినవికాకుండా, ఇంకా నాలుగు కాపీలు మనలైబ్రరీలో పెట్టిస్తాను, గౌరవసభ్యులు చూడవచ్చు మరల యీబిల్లును గురించి యిక్కడ discussion కు వచ్చేసరికి, దానిని చదివితే బాగా ఉంటుంది.

తరువాత మాధవరావుగారు చెప్పినదానికి నేను యీక్రింది సమాధానము చెబుతున్నాను.

محفوظ تولداروں کو کوئی نقصان نہ ہوگا۔ مادھو راؤجی بالکل
مطمئن رہے ہیں۔ جب دیشپانڈے صاحب کو غریبوں کا اتنا درد ہے
تو ہم بھی ان سے پیچھے نہیں رہیںگے۔

Mr Speaker The question is:

"That the Andhra Pradesh Ceiling on Agricultural Holdings Bill, 1958 be referred to a Joint Select Committee consisting of 32 members, 24 from this Assembly, namely

1 Sri K Venkata Rao, Minister for Revenue
2 ,, A Chithambara Reddy
3 ,, M Pallam Raju
4 ,, V Kodandarami Reddy

5 Sri M Venkata Raju
6 „ Sivarama Prasad Bahadur Garu, Srimantha Raja Yarlagadda
7 „ Krishnamaraju Bahadur, Raja Vatsavaya Venkata
8 „ N Sambhu Reddy
9 „ D Ramabiahmam
10 „ Meduri Nageswara Rao
11 „ Namburi Sreenivasa Rao
12. „ Mirza Shukur Baig
13. „ Ranga Reddi (Balkonda)
14. „ Arige Ramaswamy
15. „ J Chokka Rao
16. „ N. Ramachandra Reddy
17. „ P. N. Appa Rao
18 „ P Sundarayya
19. „ B Yella Reddy
20. „ G Nageswara Rao
21. „ Lakshminarayana Reddy (Pattikonda)
22 „ P. Narasinga Rao
23 „ B Ratnasabhapathi
24 „ Vavilala Gopalakrishnayya

and 8 members from the Legislative Council, that this Assembly recommends to the Council that Council do join the said Joint Select Committee and communicate to the Assembly the names of members to be appointed by the Council to the said Joint Select Committee"

The motion was adopted

Mr. Speaker I nominate

Sri K Venkata Rao May I submit that the Chairman has to be elected by the Committee?

Mr Speaker Yes There is an amendment of Sri Vavilala Gopalakrishnayya Is he moving it ?

Sri Vavilala Gopalakrishnayya Yes I beg to move

"Add the following at the end of the motion of the Minister for Revenue referring the Bill to a Joint Select Committee —

"with a direction of making the ceiling limit to Rs 3,600 per annum' "

Mr Speaker Motion moved

శ్రీ కె. వెంకటరావు గోపాలకృష్ణయ్యగారి సవరణను గురించి ఇప్పుడు మాట్లాడేబదులు, రేపు సెలెక్టుకమిటీలో ఎట్లాగు వారు చెప్పవచ్చు కమిటీలో discuss చేయవచ్చు కాబట్టి దీనిని ఇప్పుడువారు withdraw చేసుకుంటే మంచిదని నాఅభిప్రాయము

మిస్టర్ స్పీకర్ ఏమంటారు గోపాలకృష్ణయ్యగారు! Withdraw చేసుకుంటారా!

Sri Vavilala Gopalakrishnayya I beg leave of the House to withdraw the amendment

The amendment, was by leave of the House, withdrawn

మిస్టర్ స్పీకర్ అయిదువేల నాలుగువందలు అనేది మార్చి రు 3,600 అని పెట్టినట్లైతే, దానికి మరల గవర్నరు పర్మిషను కావాలని ఆఫీసువాళ్ళు అంటున్నారు ఎక్స్‌పెన్సెస్ కూడ ఎక్కువ అవుతుందన్న కారణముతో, మనము మార్చటానికి వీలుకాదని అంటున్నారు. I do not agree with it, he can move it Otherwise, the whole discussion is useless Therefore, I hold that the amount can be reduced even to Rs 1200 There is no objection

The House then adjourned till Half Past Eight of the Clock on Friday, the 22nd August 1958